PRAJASAKTI Regd.No. 15795/68

సిటీ◆

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 44 సంచిక : 13 | విజయవాడ, మంగళవారం 13 ఆగస్టు 2024 | 8 + 8 పేజీలు వెల : 5.50

Vol No | Vijayawada, Tuesday 13 August 2024 | Rs

కెజి బేసిన్‌లో రాష్ట్రానికి 50 శాతం వాటా ఇవ్వాలి

- గ్యాస్, చమురులో హక్కు కోసం రాష్ట్ర వ్యాప్త ఉద్యమం
- కృష్ణా, గోదావరి బేసిన్ గ్యాస్ చమురు సాధన సమితి

2

2024 పారిస్ ఒలింపిక్స్‌లో ముసురుకున్న వివాదాలు

8

అయోధ్యలో భూ రాబందులు

ఆర్మీ భూములు అదానీ పరం

- రవిశంకర్, బాబా రామ్‌దేవ్‌లకూ..
- గుట్టు చప్పుడు కాకుండా డి నోటిఫై
- మ్యాపింగ్‌కు ఎడిఎ అనుమతి
- ప్రతిపక్షాల ఆగ్రహం

లక్నో : అయోధ్యలో భూములపై రాబందులు వాలాయి. ఆర్మీ శిక్షణ, ఇతర అవసరాల కోసం ఉద్దేశించిన సువిశాలమైన ప్రాంతాన్ని డినోటిఫై చేయడం ద్వారా బిజెపికి అత్యంత ప్రీతిపాత్రుడైన కార్పొరేట్ దిగ్గజం అదానీకి యుపి ప్రభుత్వం కట్టబెట్టింది. అదానీ గ్రూప్‌నకు చెందిన హోమ్‌క్వెస్ట్ ఇన్‌ఫ్రా స్పేస్, ఆర్ట్ ఆఫ్ లివింగ్ అధిపతి రవిశంకర్‌కు చెందిన వ్యక్తి వికాస కేంద్రం (వివికె) పేరుతో రిజిస్టర్ అయిన ట్రస్ట్, వివాదాస్పద యోగా గురు బాబా రాందేవ్‌కు చెందిన భారత్ స్వాభిమాన్ ట్రస్టులకు గుట్టుచప్పుడు కాకుండా భూ పందారం సాగిపోయింది. అయోధ్యలోని మఝా జంతారా ఏరియాలోని14 గ్రామాలకు చెందిన 5,419 హెక్టార్లు (13,391 ఎకరాలు) భూమిని 2020 ఆగస్టు నుంచి 2025 జులై వరకు ప్రభుత్వం తొలుత నోటిఫై చేసింది. వీటిలో 894.7 హెక్టార్లు (2,211 ఎకరాలు) ఆర్మీ శిక్షణ, ఇతర అవసరాలకుద్దేశించిన బఫర్ జోన్‌గా ఉంది. జనవరిలో రాముని ప్రాణ ప్రతిష్ట జరిగిన ప్రాంతాన్ని ఆనుకుని వున్న అత్యంత విలువైన ఈ బఫర్ జోన్ భూములను అదానీ వంటి వారికి అప్పగించేందుకు వీలుగా ప్రభుత్వం డినోటిఫై చేసినట్లు ది ప్రింట్ వెబ్ పోర్టల్ తెలిపింది. ఆ పోర్టల్ పేర్కొన్న కథనం ప్రకారం డినోటిఫై చేసిన రెండు నెలల తరువాత ఆ భూములను వాణిజ్య అవసరాలకు వినియోగించుకునేందుకు వీలుగా మ్యాపింగ్‌కు అనుమతిస్తున్నట్టు అయోధ్య డెవలప్‌మెంట్ అథారిటీ (ఎడిఎ) ఇటీవల ఒక పత్రికా ప్రకటన విడుదలజేసింది. ఫీల్డ్ ఫైరింగ్ అండ్ ఆర్టిల్లరీ యాక్ట్, 1938 ప్రకారం ఆ భూమిని కేవలం వ్యవసాయ అవసరాల కోసమే వినియోగించాల్సి ఉండగా, ఇప్పుడు నిర్మాణాలు, వాణిజ్య కార్యకలాపాలు చేపట్టేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. డీ-నోటిఫై చేసిన రెండు నెలల తర్వాత కానీ ఆ విషయం ప్రజలకు తెలియలేదు. ఆ ప్రాంతాన్ని అభివృద్ధి చేయడానికి మ్యాపింగ్‌ను అనుమతిస్తామని స్థానిక మీడియాలో ప్రకటనలు విడుదల చేసిన తర్వాతే విషయం బహిర్గతమైంది.

హైకోర్టు ఆదేశాలు బేఖాతరు

ఈ భూమిని ప్రైవేటు వ్యక్తులు కొనుగోలు చేసినా, విక్రయించినా దానిని కేవలం వ్యవసాయ అవసరాలకు మాత్రమే ఉపయోగించాలని చట్టం చెబుతోంది. ఆ ప్రాంతంలో నిర్మాణాలు, వాణిజ్య కార్యకలాపాలు నిషిద్ధం. ఎందుకంటే దాని పక్కనే ఉన్న ఆర్మీ భూమిలో సైనిక కార్యకలాపాలు నిర్వహిస్తుంటారు. ఫైరింగ్ ప్రాక్టీస్ చేస్తుంటారు. దీనివల్ల ప్రజలు, జంతువులకు గాయాలు కావచ్చు. ఆస్తులకు నష్టం కలగవచ్చు. అలహాబాద్ హైకోర్టు లక్నో బెంచ్ ఇచ్చిన ఆదేశాలపై గత మిగతా 7లో

రోదిస్తున్న మృతుల బంధువులు

బీహార్‌లో తొక్కిసలాట

- ఏడుగురు మృతి, 16 మందికి గాయాలు

పాట్నా : బీహార్‌లోని జెహనాబాద్ జిల్లా మఖ్దంపూర్ ఏరియాలో బాబా సిద్ధనాథ్ ఆలయం వద్ద సోమవారం జరిగిన తొక్కిసలాటలో అయిదుగురు మహిళలతో సహా ఏడుగురు భక్తులు దుర్మరణం పాలయ్యారు. మరో 16 మంది గాయపడ్డారు. . మఖ్దుంపూర్ బ్లాక్ పరిధిలోని బానావర్ కొండపై ఉన్న ఈ ఆలయానికి శ్రావణ సోమవారం సందర్భంగా అధిక సంఖ్యలో సందర్శకులు వచ్చారు. వారిని నియంత్రించడానికి పోలీసులు లాఠీచార్జి చేయడంతో తొక్కిసలాట చోటుచేసుకుందని స్థానికులు, ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. రద్దీ ఎక్కువగా ఉంటుందని తెలిసినా అధికారులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోలేదని వారు పేర్కొన్నారు. పూలు విక్రయించే వ్యక్తికి, సందర్శకులకు మధ్య జరిగిన గొడవే తొక్కిసలాటకు కారణమని జెహనాబాద్ జిల్లా మేజిస్ట్రేట్ అలంకృత పాండే చెప్పారు. గాయపడిన వారిని గయలోని అనుగ్రహ్ నారాయణ్ మెడికల్ కాలేజీ ఆసుపత్రికి, స్థానిక ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు రూ.4 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు.

ఇక పిపిపి ఆస్పత్రులు

- నియోజకవర్గ కేంద్రాల్లో ఏర్పాటు
- ఒకే గొడుగు కిందకు పిపిపి, ప్రభుత్వ ఆస్పత్రులు
- వైద్యారోగ్యశాఖ సమీక్షలో సిఎం చంద్రబాబు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ఇప్పటి వరకు ప్రభుత్వ ఆస్పత్రులు, లేదా ప్రైవేటు ఆస్పత్రులు చూశాం! ఇకనుండి రాష్ట్రంలో ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యం (పిపిపి)తో నియోజకవర్గ స్థాయిలో ఆస్పత్రులు ఏర్పాటు కానున్నాయి. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వైద్య, ఆరోగ్యశాఖపై సోమవారం నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఈ విషయం చెప్పారు. ఈ ఆస్పత్రులకు అవసరమైన భూమిని ప్రభుత్వమే సమకూరుస్తుందని చెప్పారు. రానున్న రోజుల్లో రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ, పిపిపి ఆస్పత్రులను ఒకే గొడుగు కిందకు తీసుకువస్తామని, ఈ ఆస్పత్రుల పనితీరు దేశంలోనే 'ది బెస్ట్'గా ఉండాలని ఆయన అన్నారు. అస్తవ్యస్త విధానాలతో ప్రభుత్వ ఆస్పత్రుల పనితీరును గత ప్రభుత్వం దారుణంగా దెబ్బ తీసిందన్నారు. వైద్య, ఆరోగ్యశాఖలో 2014-19 మధ్య అమలుచేసిన ఉత్తమ విధానాలను మళ్లీ అమలు చేయాలని, ప్రభుత్వ ఆస్పత్రులపై కోల్పోయిన నమ్మకాన్ని తిరిగి తీసుకు రావాలని చెప్పారు. మెడ్‌టెక్ జోన్ పట్ల గత పాలకులు నిర్లక్ష్యం వహించారని, ఏడాదికి రూ.10 వేల కోట్ల టర్నోవర్ ఇక్కడ నుండి జరుగుతున్నా పట్టించుకోలేదని చెప్పారు. తక్కువ ఖర్చుతో అన్ని రకాల మెడికల్ ఎక్విప్‌మెంట్‌ను మెడ్‌టెక్ జోన్ అందిస్తోందన్నారు. కిడ్నీ సమస్య అధికంగా ఉండే ప్రాంతాల్లో అందుబాటులో ఉన్న నీటి సదుపాయాలు, కిడ్నీ సమస్యకు మూల కారణాలపై అధ్యయనం చేయాలని సూచించారు. రాష్ట్రంలో కిడ్నీ బాధితులు ఎంత మంది ఉన్నారో మండలాల వారీ వివరాలు సేకరించాలని, పేదలకు అందుబాటులో ఉండే విధంగా సిటీ స్కాన్ సర్వీసెస్‌ను ముందుగా అన్ని జిల్లా కేంద్రంలోని ఆస్పత్రుల్లో ఏర్పాటు చేయాలని చెప్పారు. టిబి రోగుల సంఖ్యపై అధ్యయనం చేసి, మందులు అందించాలన్నారు.

శిశువులు మిస్ అయితే...

ఆస్పత్రుల్లో ప్రసవం తర్వాత శిశువుల మిస్సింగ్ కేసులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, మిస్సింగ్ కేసులు వస్తే అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. శిశువులకు అవసరమైన సామగ్రితో ఎన్‌టిఆర్ బేబీ కిట్స్‌ను మళ్లీ తల్లులకు అందించాలన్నారు. టెలీమెడిసిన్‌కు గతంలో వరల్డ్ బ్యాంకు నుంచి రూ.2,300 కోట్లు నిధులు తెచ్చామని, కార్పొరేట్ స్థాయిలో సేవలందించాలని నిర్ణయించామన్నారు. ఇతర రాష్ట్రాల్లో అమలు చేస్తున్న ఉత్తమ విధానాలు అధ్యయనం చేసి రాష్ట్రంలో అమలు చేసే విధంగా ప్రణాళికను సిద్ధం చేయాలని చెప్పారు. సదరం ఫేక్ సర్టిఫికెట్ల జారీపై చర్యలు తీసుకోవాలని, పంచాయతీరాజ్‌శాఖతో కలిసి పూర్తి సమాచారం అందుబాటులో ఉంచాలని ఆదేశించారు.

డోలీ మోతలు కనపడితే చర్యలు : సిఎం

ఏజెన్సీ ప్రాంతంలో ఫీడర్ అంబులెన్స్‌కు సాధారణ అంబులెన్స్‌కు కనెక్టివిటీ పెంచాలని, డోలీ మోతలు మళ్లీ కనపడితే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామన్నారు. ఫీడర్ అంబులెన్స్‌లు వెళ్లగలిగినప్పటికీ నిర్లక్ష్యం వహిస్తే తానే నేరుగా ఆ ప్రాంతాన్ని సందర్శిస్తానని చంద్రబాబు చెప్పారు. 104 అంబులెన్స్‌ల పట్ల ప్రజల్లో సంతృప్తి ఉందా? లేదా? అనేది ముఖ్యమన్నారు. ఆస్పత్రుల్లో చనిపోయిన వారి మృతదేహాలను ఇంటికి చేర్చాలన్న ఉద్దేశంతో గతంలో మహాప్రస్థానం వాహనాలను తీసుకొచ్చామని, వాటిని కూడా మరుగున పెట్టారన్నారు. ఈ సమీక్షా సమావేశంలో రాష్ట్ర వైద్యారోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, ఆ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎమ్‌టి కృష్ణబాబు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

ఐఐటి మద్రాస్‌దే హవా

- వరుసగా ఆరోసారి టాప్ ర్యాంక్
- ఎన్‌బిఎ, ఎఐఆర్‌ఎఫ్ ర్యాంకింగ్స్

న్యూఢిల్లీ : దేశవ్యాప్తంగా అన్ని విభాగాల్లో అత్యుత్తమ విద్యాసంస్థగా ఐఐటి మద్రాస్ తన స్థానాన్ని నిలబెట్టుకుంది. వరుసగా ఆరోఏడాది అగ్రస్థానంలో నిలవడం విశేషం. నేషనల్ బోర్డ్ ఆఫ్ అక్రిడిటేషన్ (ఎన్‌బిఎ), నేషనల్ ఇన్‌స్టిట్యూషనల్ ర్యాంకింగ్ ఫ్రేమ్ వర్క్ (ఎన్‌ఐఆర్‌ఎఫ్) సంయుక్తంగా రూపొందించిన జాబితాను కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రదాన్ సోమవారం విడుదల చేశారు. యూనివర్సిటీలు, కాలేజీలు, రీసెర్చ్ ఇనిస్టిట్యూషన్లు, ఇంజినీరింగ్, మేనేజ్‌మెంట్, ఫార్మసీ, మెడికల్ తదితర 13 విభాగాల ర్యాంకులను ప్రకటించారు. విద్యాసంస్థల్లో అందిస్తున్న విద్యాబోధన, కల్పిస్తున్న సౌకర్యాల ఆధారంగా 2016 నుంచి కేంద్రం ఈ ర్యాంకులను ప్రకటిస్తోంది. ఓవరాల్ కేటగిరీలో ఐఐటి మద్రాస్ తొలి స్థానంలో ఉండగా, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ (ఐఐఎస్‌సి), బెంగళూరు, ఐఐటి బాంబే వరుసగా రెండు, మూడు స్థానాల్లో నిలిచాయి. గత ఏడాది మూడోస్థానంలో ఉన్న ఐఐటి ఢిల్లీ నాలుగో స్థానానికి పడిపోయింది. ఆల్ ఇండియా ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (ఎయిమ్స్), న్యూఢిల్లీ, జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్శిటీ (జెఎన్‌యు)తో పాటు ఎనిమిది ఐఐటిలు తొలి పది స్థానాల్లో నిలిచాయి. ఇంజనీరింగ్ కేటగిరీలో ఐఐటి మద్రాస్ మొత్తం విభాగాల్లో అగ్రస్థానంలో నిలవగా, ఐఐటి ఢిల్లీ, ఐఐటి బాంబే తరువాతి స్థానాల్లో నిలిచాయి. పరిశోధనా విభాగంలో బెంగళూరులోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అత్యుత్తమ సంస్థగా నిలిచింది. యూనివర్శిటీల విభాగంలో ఐఐఎస్‌సి బెంగళూరు మొదటి ర్యాంకు సాధించగా, జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్శిటీ (జెఎన్‌యు), జామియా మిలియా ఇస్లామియా యూనివర్శిటీ వరుసగా రెండు , మూడు స్థానాలను పొందాయి. మేనేజ్‌మెంట్ విభాగంలో ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ (ఐఐఎం) అహ్మదాబాద్ అత్యుత్తమ ర్యాంకును సాధించగా, ఐఐఎం బెంగళూరు, ఐఐఎం కోజికోడ్ తర్వాతి స్థానాల్లో నిలిచాయి. బెస్ట్ లా ఇన్‌స్టిట్యూట్ విభాగంలో బెంగళూరులోని నేషనల్ లా స్కూల్ మొదటి స్థానంలో నిలిచింది. మెడికల్ విభాగంలో ఎయిమ్స్ ఢిల్లీ మొదటి ర్యాంకు పొందగా, పిజిఐఎంఇ చండీగఢ్, సిఎంసి వెల్లూరు రెండు, మూడు స్థానాల్లో నిలిచాయి.

డెంటల్ విభాగంలో చెన్నైలోని సవీత ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ అండ్ టెక్నికల్ సైన్సెస్, మణిపాల్ కాలేజ్ ఆఫ్ డెంటల్ సైన్సెస్ అత్యుత్తమ సంస్థగా నిలిచింది. న్యూఢిల్లీలోని మౌలానా ఆజాద్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ డెంటల్ సైన్సెస్ మూడో ర్యాంక్ సాధించింది. ఉత్తమ రాష్ట్ర ప్రభుత్వ మిగతా 7లో

48 గంటల్లో ధాన్యం సొమ్ము

- ఖరీఫ్ కొనుగోలు నుంచి అమలు
- రూ.1674.47 కోట్ల బకాయిలు చెల్లింపు
- గ్రామ సభల్లో సిసిఆర్ కార్డులు : మంత్రి నాదెండ్ల

డెమో చెక్కును ప్రదర్శిస్తున్న మంత్రి నాదెండ్ల, ప్రజాప్రతినిధులు

ప్రజాశక్తి- ఏలూరు ప్రతినిధి, సిటీ

రాబోయే ఖరీఫ్ సీజన్ నుంచి ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల్లో రైతు ఖాతాల్లో డబ్బులు జమచేస్తామని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రకటించారు. ఈ నెల 16 నుండి నిర్వహించే గ్రామ సభల్లో సిసిఆర్ కార్డులు లేని కౌలు రైతులకు వాటిని అందించేవిధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. సోమవారం ఆయన ఏలూరులోని సర్ సిఆర్‌రెడ్డి కళాశాల ఆడిటోరియంలో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా రైతులకు ధాన్యం కొనుగోలు చెక్కులు పంపిణీ చేశారు. 35,374 మంది ధాన్యం రైతులకు రూ.674.43 కోట్లు చెల్లింపు ప్రక్రియ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 84,724 మంది రైతులకు గత ప్రభుత్వం పెండింగులో పెట్టిన రూ.1674.47 కోట్ల ధాన్యం బకాయి డబ్బులను తమ ప్రభుత్వం తీర్చిందని తెలిపారు. రైతులకు 50 శాతం సబ్సిడీతో టార్పాలిన్లు అందిస్తామన్నారు. పంటల బీమా ప్రీమియంను ప్రభుత్వం ఉచితంగా చెల్లించే ఆలోచన చేస్తోందని తెలిపారు. రైతులు ఆర్థికంగా ఇబ్బంది పడకుండా, ఎటువంటి కష్టాలూ లేకుండా ఉండాలనేది తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు. వ్యాపారవేత్తలే కాదు... రైతులు కూడా ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ చేయాలని సూచించారు. బ్యాంకుల నుండి రుణాలు అందే విధంగా చర్యలు తీసుకుంటామని అన్నారు. కౌలు రైతులను ప్రభుత్వం ఆదుకుంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి, పౌర సరఫరాల సంస్థ ఎమ్‌డి వీరపాండ్యన్, ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్, పలువురు ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

మెరుగైన విధానాన్ని రూపొందించాలని మంత్రికి ఎపి రైతు సంఘం వినతి

రైతుల నుండి ధాన్యం కొనుగోలుకు రాష్ట్ర ప్రభుత్వం మెరుగైన విధానాన్ని రూపొందించాలని, కళ్లాల నుండే ధాన్యం కొనుగోలు చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం కోరింది. ధాన్యం బకాయి చెక్కులు పంపిణీకి విచ్చేసిన మంత్రి నాదెండ్ల మనోహర్‌కు ఆ సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్, జిల్లా నాయకులు ఈ మేరకు వినతిపత్రం అందజేశారు. ధాన్యం అమ్ముకోవడంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ఆయనకు వివరించారు.

జూనియర్ డాక్టర్‌పై హత్యాచారానికి నిరసనగా దేశవ్యాప్తంగా జూడాల సమ్మె

- ఆర్‌జి కార్ మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ రాజీనామా 7

స్కూల్ బస్సు బోల్తా.. విద్యార్థి మృతి 3

- ఇద్దరి పరిస్థితి విషమం

ఎకరాకు రూ.3 లక్షలు పరిహారం

- ఎపి జెన్‌కో గేటు ఎదుట సిపిఎం ధర్నా 3

15 శాతానికిపైగా వృద్ధిరేటు లక్ష్యం

- పారిశ్రామిక విధానంపై సమీక్షలో సిఎం 2

గేట్ మరమ్మతులు ప్రారంభం

- తుంగభద్ర డ్యాం అధికారులతో ఎపి నిపుణుల భేటీ

డ్యాం క్రస్ట్ గేటును సిద్ధం చేస్తున్న సిబ్బంది

ప్రజాశక్తి- హొళగుంద (కర్నూలు జిల్లా)

కొట్టుకుపోయిన తుంగభద్ర డ్యాం 19వ గేటు మరమ్మతు పనులు ప్రారంభమయ్యాయి. విశ్రాంత ఇంజనీర్ కన్నయ్య నాయుడు ఆధ్వర్యంలో ఆ పనులు చేపడుతున్నారు. తెగిపోయిన చైన్‌లింక్‌కు మరమ్మతులు చేస్తున్నారు. డ్యాం గేట్ డిజైన్ ఎంపిక పూర్తి చేశారు. కొత్త క్రస్ట్ గేటు నిర్మాణ బాధ్యతలను హొస్పేటలోని నారాయణ ఇంజనీరింగ్ కంపెనీకి అప్పగించారు. త్వరలోనే గేటును అమర్చే ఏర్పాట్లు చేస్తామని అధికారులు చెబుతున్నారు. ప్రస్తుతం తుంగభద్ర మొత్తం గేట్లను ఎత్తి 99,567 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. గేటును బిగించేందుకు 25 టిఎంసిల నీటిని బయటకు వదలాలని యోచిస్తున్నారు. సాధ్యం కాకపోతే 40 టిఎంసిల నీటిని విడుదల చేసి మళ్లీ ప్రయత్నించనున్నారు. అది కూడా సాధ్యం కాకపోతే చివరికి 60 టిఎంసిల నీరు విడుదల చేసిన తరువాత కొత్త గేటు ఏర్పాటు సులువవుతుందని అధికారులు చెబుతున్నారు. కొత్త క్రస్ట్ గేటు బిగించే లోపు స్టాప్‌లాక్ గేట్‌ను అమర్చేందుకు అవకాశాలను నిపుణులు పరిశీలిస్తున్నారు. తుంగభద్ర డ్యాం అధికారులతో ఎపి జలవనరుల శాఖ నిపుణులు సోమవారం భేటీ అయ్యారు. సిడిసిఇఇ తోట కుమార్ నేతృత్వంలోని బృందం డ్యాం ఇంజనీర్లతో సమావేశమైంది. 19వ గేటు నుంచి నీరు వృథాగా పోకుండా అరికట్టడం, కొత్త గేటు ఏర్పాటుపై చర్చించారు. నీరు వృథాగా పోకుండా చేపట్టాల్సిన ప్రత్యామ్నాయ చర్యల గురించి కూడా చర్చించినట్లు సమాచారం. ఈ బృందంలో ఎస్‌ఇ శివకుమార్‌రెడ్డి, ఇఇ వేణుగోపాల్ రెడ్డి ఉన్నారు.

నేడు కర్ణాటక సిఎం పర్యటన

తుంగభద్ర డ్యాంను కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య మంగళవారం పరిశీలించనున్నారు. ఈ మేరకు సిఎంఒ అధికారులు ఒక ప్రకటన జారీ చేశారు.

ఇప్పటికే జలవనరుల శాఖ ఉన్నతాధి కారులతో ఆయన చర్చించి. తీసుకోవాల్సిన చర్యలపై ఆదేశాలు జారీ చేశారు.

హొస్పేట చేరుకున్న మంత్రి రామానాయుడు

ఎపి ఇరిగేషన్ శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు హొస్పేటకు చేరుకున్నారు. కొట్టుకుపోయిన తుంగభద్ర డ్యాం గేట్‌ను మంగళవారం ఆయన పరిశీలించనున్నారు.

కేజ్రీవాల్ విచారణ అనుమతులకు 15 రోజుల గడువు

- సిబిఐకి ఢిల్లీ కోర్టు ఆదేశం

న్యూఢిల్లీ : ఢిల్లీ మద్యం పాలసీ కేసులో ముఖ్యమంత్రి కేజ్రీవాల్, ఆప్ ఎమ్మెల్యే దుర్గేష్ పాఠక్‌లను విచారణ చేయడానికి అవసరమైన అనుమతులు పొందేందుకు సిబిఐకి కోర్టు 15 రోజుల సమయం ఇచ్చింది. కేజ్రీవాల్, పాఠక్‌లను విచారణ చేయడానికి సంబంధిత అధికారుల నుంచి అనుమతులు ఇంకా రావాల్సి ఉందని సిబిఐ ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టుకు తెలపడంతో, ప్రత్యేక జడ్జి కావేరీ బవేజా ఈ నెల 27 వరకూ గడువు ఇచ్చారు. ఆప్ రాజకీయ వ్యవహారాల కమిటీలో సభ్యుడైన పాఠక్ కేజ్రీవాల్‌కు అత్యంత సన్నిహితుడని సిబిఐ చెబుతోంది. కేజ్రీవాల్ జ్యుడీషియల్ కస్టడీని ఈ నెల 20 వరకూ పొడిగిస్తూ ఈ నెల 8న కోర్టు ఆదేశాలు ఇచ్చింది.

నిర్మలాసీతారామన్‌తో మాట్లాడుతున్నరాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్, ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు

రాష్ట్రానికి నిధులివ్వండి

- నిర్మలా సీతారామన్‌కు మంత్రి పయ్యావుల విజ్ఞప్తి

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ సోమవారం కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ను కలిసి రాష్ట్రానికి రావాల్సిన నిధులను ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితిపై ఆమెకు నివేదించారు. కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిత పథకాలకు మార్జిన్ గ్రాంట్లు, పెండింగ్‌లో ఉన్న నిధులను సత్వరమే విడుదల చేయాలని కోరారు. మంత్రి పయ్యావుల వెంట టిడిపి ఎంపి లావు శ్రీకృష్ణ దేవరాయలు కూడా ఉన్నారు.

విక్రమ్ సారా భాయ్ జీవితం స్ఫూర్తి దాయకం

- డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

భారత అంతరిక్ష రంగ పితామహుడు 'విక్రమ్ సారా భాయ్' జీవితం స్ఫూర్తి దాయకమని డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్ పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఒక శాస్త్రవేత్త గురించి, తన చుట్టూ ఉన్న సమాజం గురించి ఆలోచన చేస్తే ఎంతటి గొప్ప ఫలితాలు వస్తాయో విక్రమ్ సారా భాయ్ జీవితాన్ని పరిశీలిస్తే ఇట్టే అర్థమవుతుందన్నారు. దేశం పరిశోధనా రంగాల్లో గణనీయ విజయాలు సాధించేందుకు శాస్త్రవేత్త విక్రమ్ సారా భాయ్ దూర దృష్టే కారణమన్నారు. ఆయన అందించిన స్ఫూర్తితో శాస్త్ర సాంకేతిక రంగాల ద్వారా సమాజానికి మేలు కలిగించే మరిన్ని పరిశోధనలు ఆవిష్కృతం కావాలన్నారు.

మాధురిపై కేసు నమోదు

ప్రజాశక్తి- పలాస

శ్రీకాకుళం జిల్లా పలాస మండలం లక్ష్మీపురం టోల్‌గేట్ సమీపాన కారును ఢీకొన్న ఘటనలో వైసిపి ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ స్నేహితురాలు దివ్వల మాధురిపై కేసు నమోదైంది. ఈ ప్రమాదంలో గాయాలపాలైన ఒడిశా రాష్ట్రం కటక్‌కు చెందిన సుంకర శైలజ ఇచ్చిన ఫిర్యాదు మేరకు మాధురిపై సెక్షన్ 125 (ఎ) కింద కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ పారినాయుడు తెలిపారు. ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మాధురి కారు నుజ్జునుజ్జు అయింది. తాను ఆత్మహత్యాయత్నంలో భాగంగా కారు నడుపుతూ ప్రమాదానికి గురిచేశానని ఆమె చెప్తున్నారు. నిర్లక్ష్యంతోపాటు ఇతరుల ప్రాణాలకు హాని కలిగించే విధంగా వ్యవహరించే చట్టం ప్రకారం మాధురిపై పోలీసులు కేసు నమోదు చేశారు.

ఎస్ఎస్‌జి సిబ్బందికి నో పోస్టింగ్

- పోలీస్ శాఖలో చర్చ

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

ముఖ్యమంత్రి రక్షణ కోసం ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన స్పెషల్ సెక్యూరిటీ గ్రూప్‌లో పనిచేసిన సిబ్బందికి ఇంతవరకు పోస్టింగ్ ఇవ్వకపోవడం చర్చనీయాంశంగా మారింది. ఈ గ్రూప్‌లో పనిచేసిన వారిని బదిలీ చేసినప్పటికీ వారిని విఆర్ (వేకెన్సీ రిజర్వ్)కే ప్రభుత్వం పరిమితం చేసింది. ముఖ్యమంత్రి, అతని కుటుంబ సభ్యులకు భద్రత కల్పించేందుకు జగన్ ప్రభుత్వ హయంలో ప్రత్యేకంగా ఎస్ఎస్‌జిని ఏర్పాటుచేస్తూ శాసనసభలో చట్టం చేసిన సంగతి తెలిసిందే. అప్పటి నుంచి ఈ గ్రూప్ అధికారులుజగన్మోహన్‌రెడ్డి, అతని కుటుంబానికి రక్షణ కల్పించే విధులు నిర్వహిస్తున్నారు. దీనికోసం ఇంటలిజెన్స్ సెక్యూరిటీ వింగ్‌లో పనిచేస్తున్న వారిలోనే కొంతమంది ఎంపిక చేసి వారికి ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. వారినే ఎస్ఎస్‌జిలోకి తీసుకున్నారు. ఇప్పుడు టిడిపి కూటమి అధికారంలోకి రావడంతో ఈ గ్రూప్‌లో ఉన్న అధికారులను పక్కన పెట్టేయడం పై చర్చ సాగుతోంది. మరోవైపు విఆర్‌లో ఉన్న సమయంలో జీతం కూడా రాదని పోస్టింగ్‌లు రాని పోలీస్ అధికారులు వాపోతున్నారు.

పలు ఆరోపణలపై సస్పెన్షన్‌కు గురైన వారికి సగం జీతం వచ్చే పరిస్థితి ఉన్నప్పటికీ, విఆర్‌లో ఉన్న వారికి ఆ అవకాశం కూడా ఉండదని అంటున్నారు. ముఖ్యమంత్రి, గవర్నర్, ఇతర ప్రముఖుల భద్రత కోసం ఉన్న ఇంటలిజెన్స్ సెక్యూరిటీ వింగ్‌లోనే గతంలో ఎస్ఎస్‌జి కూడా ఒక విభాగంగా ఉండేదని చెబుతున్నారు.

శ్రీశైలం జలాశయం గేట్లు మూసివేత

ప్రజాశక్తి - శ్రీశైలం ప్రాజెక్టు

కృష్ణానది పరివాహక ప్రాంతాల నుంచి శ్రీశైలం జలాశయానికి వరద నీటి ప్రవాహం తగ్గిపోయింది. సోమవారం సాయంత్రం నాలుగు గంటల సమయంలో ఎగువ జూరాల నుంచి పూర్తిగా నీటి ప్రవాహం నిలిచిపోవడంతో జలాశయం గేట్లను మూసివేశారు. ఉదయం నుంచి ఒక గేట్ ద్వారా నీటిని విడుదల చేయగా...సాయంత్రం ఆ గేటును కూడా ప్రాజెక్టు ఎస్.ఇ శ్రీరామచంద్రమూర్తి మూసివేశారు. ప్రస్తుతం శ్రీశైలం జలశయంలో 881.20 అడుగుల నీటిమట్టం, 194.3096 టిఎంసిల నిల్వ ఉంది. సుంకేశుల నుంచి 77,598 క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరుతోంది.

15 శాతానికిపైగా వృద్ధిరేటు లక్ష్యం

- పారిశ్రామిక విధానంపై సమీక్షలో సిఎం చంద్రబాబు
- టాప్-5 రాష్ట్రాలతో పోటీ

పారిశ్రామిక విధానంపై సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న చంద్రబాబు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

15 శాతానికి పైగా వృద్ధిరేటు సాధనే లక్ష్యంగా నూతన పారిశ్రామిక పాలసీ ఉండాలని అధికారులను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారు. పారిశ్రామిక విధానం 2024-29పై సోమవారం వెలగపూడి సచివాలయంలో సిఎం సమీక్షా సమావేశం నిర్వహించారు. పాలసీ ముసాయిదాకు సంబంధించిన వివరాలను మంత్రి టిజి భరత్, అధికారులు చంద్రబాబుకు వివరించారు. ఈ సందర్భంగా సిఎం మాట్లాడుతూ.. పారిశ్రామికాభివృద్ధికి సంబంధించి దేశంలో టాప్-5 రాష్ట్రాలతో పోటీపడే విధంగా ఎపి విధానం ఉండాలన్నారు. పరిశ్రమలకు సంబంధించి గతంలో ఉన్న ఎపి బ్రాండ్ ఇమేజ్‌ను తిరిగి తీసుకురావాలని తెలిపారు. 2014-19 కాలంలో ఎపిలో పరిశ్రమలకు సంబంధించి ప్రభుత్వం కల్పించిన వివిధ సదుపాయాలు, మౌలిక సదుపాయాల కల్పన, ఈజ్‌ఆఫ్ డూయింగ్ బిజినెస్ వంటి అంశాల్లో దేశంలో మొదటి స్థానంలో ఉండేవారిమని, మరలా అలాంటి పరిస్థితులు కల్పించి పారిశ్రామికవేత్తలకు నమ్మకం కలిగించాలని తెలిపారు. దానికి అనుగుణంగా విధానాలు ఉండాలన్నారు. ప్రస్తుతం 53 శాతం రామెటీరియల్ కింద రాష్ట్రం నుండి వెళు తున్నాయని, వాటికి ఏ విధంగా వాల్యూఎడిషన్ ఇవ్వాలో చూడాలన్నారు. పిపిపి, పి4 విధానాలు నూతన పాలసీలో పొందుపరచాలన్నారు. పరిశ్రమల ఏర్పాటుకు అవసరమైన అనుమతులు వేగంగా ఇవ్వగలిగితే పరిశ్రమలు త్వరగా ఏర్పాటవుతాయని సిఎం వివరించారు. దేశంలో ఏ రాష్ట్రానికీ లేని రీతిలో పది ఓడరేవులు, పది విమానాశ్రయాలు, మెరుగైన రోడ్లు, రవాణా సౌకర్యాలు, లాజిస్టిక్ పూర్తిస్థాయిలో అందుబాటులో ఉన్నాయని, అవి పారిశ్రామికవేత్తలకు ఎంతో ఉపయుక్తంగా ఉంటాయని తెలిపారు. తూర్పు తీరం మొత్తం రోడ్లు, రవాణాతో ప్రధానంగా ఉందని, కాస్ట్ ఎఫెక్టివ్‌ను దృష్టిలో పెట్టుకుని పరిశ్రమలు ఏర్పాటయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. దేశానికి ఏ పరిశ్రమ వచ్చినా దాన్ని ఎపికి తీసుకొచ్చేలా ఉండాలని తెలిపారు. గ్రీన్ ఎనర్జీ, గ్రీన్ హైడ్రోజన్, ఎలక్ట్రిక్ వాహనాల తయారీ, ఆక్వా, ఆహారశుద్ధి వంటి రంగాల్లో పెద్దయెత్తున పరిశ్రమల స్థాపన జరిగేలా నూతన పారిశ్రామికాభివృద్ధి విధానం రూపకల్పన ఉండాలన్నారు. ఈ నెల 16న పారిశ్రామికవేత్తలతో సమావేశం జరగనుందని, 23న మరోసారి పాలసీ విధానంపై చర్చించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో పెట్టుబడులశాఖ కార్యదర్శి ఎన్ యువరాజ్, సిఎం అదనపు కార్యదర్శి కార్తికేయ మిశ్ర, పరిశ్రమలశాఖ కమిషనరు సిహెచ్ శ్రీధర్, ఎపిఐఐసి ఎమ్‌డి అభిషిక్త్ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

టిడిఆర్ బాండ్లపై సిఐడి విచారణ

- ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లిన నారాయణ
- తణుకులోనే రూ.600 కోట్ల అక్రమాలు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

టిడిఆర్ బాండ్లలో అక్రమాల వ్యవహారాన్ని రాష్ట్ర ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుంది. ఒకే నియోజవకర్గంలో సుమారు రూ.600 కోట్లకుపైబడి అదనపు బాండ్లు జారీ చేసినట్లు అధికారికంగా గుర్తించారు. ఇటీవల విచారణ జరిపిన అనంతరం వచ్చిన వివరాలను సిఎం చంద్రబాబు దృష్టికి మంత్రి నారాయణ సోమవారం తీసుకెళ్లారు. ఎకరం రూ.55 లక్షలకు పొలాన్ని కొని సుమారు రూ.10 కోట్లకు బాండ్లు తీసుకోవడంపై సిఎం కూడా తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిసింది. దీనిపై సిఐడికి బాధ్యతలు అప్పగించి పూర్తిస్థాయిలో విచారణ జరపాలని నిర్ణయించినట్లు సమాచారం. అలాగే భూముల ధరల విషయంలోనూ రిజిస్ట్రేషన్ల శాఖ ఇచ్చిన గైడ్‌లైన్స్‌ను కూడా పాటించలేదని గుర్తించారు. రెవెన్యూ యంత్రాంగాన్ని తప్పుదారి పట్టించారనే విమర్శలున్నాయి. 2019లో తణుకు నుండి ఎమ్మెల్యేగా ఎన్నికై తరువాత పౌరసరఫరాలశాఖ మంత్రిగా పనిచేసిన కారుమూరి నాగేశ్వరరావు సుమారు రూ.600 కోట్లకుపైగా బాండ్లు తీసుకున్నారని ప్రాథమిక విచారణకు వచ్చారు. దీంతోపాటు రాష్ట్రంలో నెల్లూరు, తిరుపతి, చిత్తూరుతోపాటు మొత్తం నగరాల్లో బాండ్ల కుంభకోణం జరిగినట్లు నిర్ధారించారు. దీనిపై త్వరలోనే ఒక నిర్ణయం తీసుకోనున్నారు.

నూతన విద్యా విధానాన్ని ప్రతిఘటించాలి

- ఎస్‌టిఎఫ్ఐ జాతీయ ఉపాధ్యక్షులు వెంకటేశ్వర్లు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

జాతీయ నూతన విద్యా విధానం-2020ను ప్రతిఘటించాలని యుటిఎఫ్ అధ్యక్షులు, ఎస్‌టిఎఫ్ఐ జాతీయ ఉపాధ్యక్షులు వెంకటేశ్వర్లు కోరారు. ఎస్‌టిఎఫ్ఐ 25వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు సోమవారం జరిగాయి. ఈ సందర్భంగా ఎస్‌టిఎఫ్ఐ పతాకాన్ని ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. విద్యను పూర్తిగా కార్పొరేట్లకు అప్పజెప్పేందుకు ఈ విధానం తీసుకొచ్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇందులో భాగంగానే దేశవ్యాప్తంగా వేలాది ప్రభుత్వ బడులను మూసివేసేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూనుకుంటున్నాయని, ఈ ప్రయత్నాలను ప్రతిఘటించేందుకు ప్రతి ఒక్కరూ సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. దేశవ్యాప్తంగా విద్యారంగంలో వస్తున్న సంస్కరణలపై చర్చించి ఆయా రాష్ట్రాలకు ఎస్‌టిఎఫ్ఐ దిశానిర్దేశం చేస్తుందని తెలిపారు. విద్యాహక్కు చట్టం, నేషనల్ కరికులమ్, సిపిఎస్ రద్దు వంటి అంశాలపై జాతీయ స్థాయిలో సెమినార్లు, సదస్సులతోపాటు అనేక పోరాటాలు నిర్వహించిందన్నారు. ఫెడరేషన్ జాతీయ కార్యదర్శి కెఎస్ఎస్ ప్రసాద్ మాట్లాడుతూ.. దేశ సంపదను కార్పొరేట్లకు కట్టబెట్టడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పోటీపడుతున్నాయని అన్నారు. కార్పొరేట్ల అనుకూల విధానాల కారణంగా రెగ్యులర్ నియామకాలు తగ్గి కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగాలు కల్పిస్తున్నారని తెలిపారు. ఎటువంటి సర్వీసు రక్షణ, పెన్షన్ లేని ఉద్యోగాలకే ప్రాధాన్యమిస్తున్నారని విమర్శించారు. చిరుద్యోగులు, కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల హక్కుల సాధనకు ఉద్యమించాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఈ పిలుపులో భాగంగా రానున్న కాలంలో విద్యాశాఖలో పనిచేస్తున్న సిఆర్‌టిలు, అకడమిక్ ఇన్‌స్ట్రక్టర్ల ఉద్యోగాలను రెగ్యులరైజ్ చేయాలని కోరారు. జనవరిలో సమ్మె సందర్భంగా జరిగిన ఒప్పందాన్ని అమలు పరచాలని, హెచ్‌ఆర్ పాలసీ అమలు చేయడంతోపాటు పెన్షన్, గ్రాట్యూటీ సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. రాబోయే కాలంలో వారి సమస్యల సాధనకై ఉద్యమిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ కార్యదర్శి ఎస్‌పి మనోహర్‌కుమార్, ఎన్‌టిఆర్ జిల్లా అధ్యక్షులు కె శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు కె సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కెజి బేసిన్ 50శాతం వాటా రాష్ట్రానికి ఇవ్వాలి

- గ్యాస్, చమురులో హక్కు కోసం రాష్ట్ర వ్యాప్త ఉద్యమం
- కృష్ణా, గోదావరి బేసిన్ గ్యాస్ చమురు సాధన సమితి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

కృష్ణా, గోదావరి బేసిన్‌లో ఉత్పత్తయ్యే సహజ వాయువు, చమురుపై రాష్ట్రానికి హక్కు కల్పించాలని కృష్ణా, గోదావరి బేసిన్ గ్యాస్, చమురు సాధన సమితి డిమాండ్ చేసింది. రాష్ట్రంలో ఉత్పత్తయ్యే సహజ వనరులు రాష్ట్ర ప్రజల సొత్తు అని చట్టాలు చెబుతున్నా, కేంద్ర ప్రభుత్వం రిలయన్స్ కంపెనీకి కట్టబెట్టి ఎక్కడో వున్న గుజరాత్‌కు తరలించడం తగదని పేర్కొంది. ఇటీవల రాష్ట్రంలో లభ్యమయ్యే సహజ సంపదపై పన్ను విధించే అధికారం ఆయా రాష్ట్ర ప్రభుత్వాలదేనని సుప్రీంకోర్టు తీర్పు కూడా ఇచ్చిన నేపథ్యంలో కెజి బేసిన్‌లో 50 శాతం వాటాను ఇవ్వాలని, ఈ డిమాండ్ సాధన కోసం రాష్ట్ర వ్యాప్తంగా బలమైన ఉద్యమాలను నిర్మించాలని తెలిపింది. విజయవాడలో డాక్టర్ కొల్లా రాజ్ మోహన్ అధ్యక్షతన రౌండ్‌టేబుల్ సమావేశం సోమవారం జరిగింది. ఈ సందర్భంగా మాజీ మంత్రి, ప్రముఖ రైతు నాయకులు వడ్డే శోభనాద్రీశ్వరరావు మాట్లాడు తూ... కృష్ణా, గోదావరి బేసిన్‌లో ఇప్పటి వరకూ చమురు మాత్రమే ఉత్పత్తి జరిగేదని, ఈ ఏడాది జనవరి ఏడో తేదీ నుండి చమురు ఉత్పత్తిని కూడా ప్రారంభించారని అన్నారు. కెజి బేసిన్‌లో దొరికే ప్రతి ఒక్కటి రాష్ట్ర సంపద అని, అందులో 50 శాతం వాటాను రాష్ట్రానికి ఇవ్వాల్సిం దేనని డిమాండ్ చేశారు. అలాగే కెజి బేసిన్ విస్తీర్ణం 50 వేల చదరపు కిలోమీటర్లని, డి6లో 7,635 చదరపు కిలోమీటర్లు వుంటే అందులో కేవలం 390 చదరపు కిలోమీటర్లకే రిలయన్స్‌కు లీజ్‌కు ఇచ్చారని, రిలయన్స్‌ను లీజ్‌లో వున్న ఒప్పందానికే పరిమితం చేయాలని డిమాండ్ చేశారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ మాట్లాడుతూ... కెజి బేసిన్‌పై హక్కు కోసం జరిగే ఉద్యమాలకు విద్యార్థి, యువ నాయకులను, యావత్తు ప్రజానీకాన్ని సిద్ధం చేస్తామని అన్నారు.

కెజి బేసిన్‌లో 50 శాతం వాటా రాష్ట్ర ప్రజల హక్కు అని అన్నారు. రాష్ట్రంలోని సహజ వనరులన్నీ దోపిడీకి గురవుతున్నాయని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి ఉమామహేశ్వరరావు విమర్శించారు. టిడిపి కూటమి ప్రభుత్వం కెజి బేసిన్‌లో వాటా కోసం కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని డిమాండ్ చేశారు. కెజి బేసిన్‌లో ఇప్పటి వరకు రాష్ట్రం కోల్పోయింది, భవిష్యత్‌లో కోల్పోయేది ఎంత అనే అంశాలపై బుక్‌లెట్‌లను ముద్రించి ప్రజలను చైతన్యం చేయాలన్నారు. ఈ సమావేశంలో ఎపి రైతు సంఘం సీనియర్ నాయకులు వై కేశవరావు, రాష్ట్ర అధ్యక్షులు వి కృష్ణయ్య, సిపిఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ రాష్ట్ర నాయకులు పి ప్రసాద్, ఎంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి నాగభూషణం, ఎంసిపిఐయు నాయకులు ఎం వెంకటరెడ్డి, సిపిఐ(ఎంఎల్) నాయకులు ముప్పాళ్ళ భార్గవశ్రీ, సిపిఐ(ఎంఎల్) లిబరేషన్ నాయకులు పివి రమణారెడ్డి, డి హరనాథ్, ప్రొఫెషనల్ పోరం కన్వీనర్ నేతి ఉమామహేశ్వరరావు, ప్రముఖ పాత్రికేయులు డి పాపారావు, మాజీ ఐఐటి ప్రొఫెసర్ కారుమంచి విజయకుమార్, మాజీ ఐఎఎస్ అధికారి బి శ్రీనివాసరావు, లోక్‌సత్తా నాయకులు మనోరమ, సామాజిక విశ్లేషకులు టి లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో కెజి బేసిన్‌లో లభ్యమయ్యే సహజ వాయువులు ముందుగా రాష్ట్ర అవసరాలు తీర్చాలని, ఆ తర్వాతనే సరిహద్దులు దాటాలని, రాష్ట్రంలో గృహ అవసరాలకు రూ.100లకే గ్యాస్‌ను, రూ.10లకు లీటర్ పెట్రోల్‌ను అందించాలని, కేంద్రానికి వచ్చే రాయల్టీలో 50 శాతం రాష్ట్రానికి కేటాయించాలని ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో తీర్మానం చేశారు.

రౌండ్ టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న ఉమామహేశ్వరరావు

సర్దుబాటు ప్రక్రియ బహిష్కరణ

- 117 జిఓ రద్దుకు ఫ్యాప్టో డిమాండ్

డిమాండ్ పత్రాన్ని విడుదల చేస్తున్న ఫ్యాప్టో నాయకులు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఉపాధ్యాయుల పని సర్దుబాటులో పాఠశాల విద్యాశాఖ తీసుకున్న ఏకపక్ష నిర్ణయానికి వ్యతిరేకంగా తాము సర్దుబాటు ప్రక్రియను బహిష్కరిస్తున్నామని ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య (ఫ్యాప్టో) వెల్లడించింది. గత ప్రభుత్వం తీసుకొచ్చిన జిఓ 117ను రద్దు చేయాలని డిమాండ్ చేసింది. సమాఖ్య నాయకులు విజయవాడలోని యుటిఎఫ్ రాష్ట్ర కార్యాలయంలో సోమవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఫ్యాప్టో ఛైర్మన్ సాయిశ్రీనివాస్, సెక్రటరీ జనరల్ ఎస్ చిరంజీవి మాట్లాడుతూ.. ఉపాధ్యాయుల పనిసర్దుబాటుపై తమతో విద్యాశాఖ అధికారులు వెబెక్స్ ద్వారా సమావేశం నిర్వహించారని, ఇందులో తాము కొన్ని అభ్యంతరాలు తెలియజేశామని అన్నారు. వీటిని పరిష్కరించిన తరువాతనే ఉత్తర్వులు అమలు చేయాలని కోరామని చెప్పారు. ఇందుకు భిన్నంగా ఏకపక్షంగా సర్దుబాటు ప్రక్రియ జరపాలని విద్యాశాఖ ఆదేశాలు జారీ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. ఉపాధ్యాయ సంఘాలతో భౌతిక సమావేశం నిర్వహించి అసంబద్ధతలను తొలగించి అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే ఈ ప్రక్రియను బహిష్కరిస్తున్నామని తెలిపారు. పిఆర్‌టియు, ఆర్‌యుపిపి, ఎస్ఎల్‌టిఎ, ఎపి పిఇటి, ఎస్ఎ (పిడి), తదితర సంఘాలు తమతోపాటు మద్దతిస్తున్నాయని వెల్లడించారు. గత ప్రభుత్వం తీసుకొచ్చిన జిఓ 117, 128 ద్వారా కాకుండా 2020లో విడుదల చేసిన జిఓ 53 ప్రకారం పనిసర్దుబాటు చేయాలని డిమాండ్ చేశారు.

ఫ్యాప్టో డిప్యూటీ సెక్రటరీ జనరల్ ఎన్ వెంకటేశ్వర్లు, కార్యవర్గ సభ్యులు జి హృదయరాజు మాట్లాడుతూ.. పాఠశాల విద్యాశాఖ తీసుకొచ్చిన ఈ ఉత్తర్వుల వల్ల ఉపాధ్యాయులంతా గందరగోళంలో పడ్డారని చెప్పారు. జిఓ 117తో 12 వేల ప్రాథమిక పాఠశాలలు సింగిల్ టీచర్‌గా మిగిలాయని తెలిపారు. ఇప్పుడు కూడా అదే జిఓ ఆధారంగా తీసుకొచ్చిన ఉత్తర్వులు ద్వారా మరో 4-5 వేల పాఠశాలలు సింగిల్ టీచర్‌గా మిగులుతాయని ఆందోళన వ్యక్తం చేశారు. పని సర్దుబాటు ప్రక్రియలో సీనియర్‌కు విల్లింగ్ అవకాశాలు కల్పించాలని కోరారు. సీనియార్టీని లెక్కించినప్పుడు ప్యానల్, ర్యాంకును పరిగణనలోకి తీసుకోవాలని తెలిపారు. మండల, డివిజన్ స్థాయి వరకే సర్దుబాటు పరిమితం చేయాలన్నారు. సొంత మేనేజ్‌మెంటు ఖాళీల్లో భర్తీ చేసిన తర్వాతనే ఇతర మేనేజ్‌మెంట్లలో నియమించాలని కోరారు. 70 శాతం అంగవైకల్యం ఉన్నవారికి, వచ్చే ఏప్రిల్ నాటికి రిటైర్డు అయ్యేవారికి మినహాయింపు ఇవ్వాలని కోరారు. ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయ పోస్టులను విద్యార్థుల సంఖ్యతో నిమిత్తం లేకుండా కొనసాగించాలని కోరారు. 6 నుంచి 10వ తరగతులు 10 సెక్షన్లు దాటిన సందర్భంలో 2వ హిందీ, పిఎస్ పోస్టులను కేటాయించాలని తెలిపారు. ప్రాథమికోన్నత పాఠశాలల్లో జిఓ 60 మేరకు ఎస్ఎ పోస్టులు కేటాయించాలని కోరారు. ఈ సమావేశంలో ఫ్యాప్టో నాయకులు కెఎస్ఎస్ ప్రసాద్, ఎం రఘునాథరెడ్డి పాల్గొన్నారు.

అమరావతి నిర్మాణానికి పెద్ద మనసుతో నిధులివ్వండి

- ప్రపంచబ్యాంకు బృందాన్ని కోరిన సిఎం

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

'రాజధాని అమరావతి నగర నిర్మాణంలో ప్రపంచస్థాయి ప్రమాణాలు పాటిస్తున్నాం. నగర నిర్మాణానికి అవసరమైన నిధుల మంజూరును పెద్ద మనసుతో పరిశీలించండి.' అని ప్రపంచబ్యాంకు బృందాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కోరారు. రెండు రోజులుగా అమరావతి ప్రాంతంలో పర్యటిస్తున్న ప్రపంచబ్యాంకు బృందం సోమవారం రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రిని కలిశారు. ఈ సందర్భంగా సిఎం మాట్లాడుతూ అమరావతిని అంతర్జాతీయ నగరంగా నిర్మించాలని భావిస్తున్నట్లు తెలిపారు. దీనికి సంబంధించి ఇప్పటికే ప్లాను కూడా రూపకల్పన చేశామని, సదుపాయాల కల్పన జరిగే ప్రాజెక్టు వేగంగా ముందుకు పోతుందని తెలిపారు. వీలైనంత త్వరగా నిధులు మంజూరు చేసేందుకు ఉన్న అవకాశాలను పరిశీలించాలని కోరారు. రాజధానిలో చేపట్టబోయే అంశాలను వివరించారు. ముఖ్యంగా ప్లానింగు, సదుపాయాలు, రోడ్లు, భవన నిర్మాణంలో ఆధునికత, టెక్నాలజీ వినియోగం తదితర అంశాలను సిఎం వారికి తెలిపారు. దీనికి ప్రపంచ ప్రతినిధులు సానుకూలంగా స్పందించారని అధికారులు తెలిపారు. రుణ మంజూరుకు సంబంధించి నెలరోజుల్లో స్పష్టత వచ్చే అవకాశం ఉందనీ వివరించారు. వరల్డ్ బ్యాంకు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సీనియర్ స్పెషలిస్టు రఘు కేశవన్, లీడ్ ట్రాన్స్‌పోర్టు స్పెషలిస్టు గెరాల్డ్ పాల్ అలీవియర్, సీనియర్ అర్బన్ స్పెషలిస్టు కింగ్ యున్ షెన్, సౌత్ ఆసియా అర్బన్ ప్రాక్టీసు మేనేజర్ అబేదాలి రజాక్, ఎఫ్.ఖలీల్ తదితరులు ప్రపంచబ్యాంకు బృందంలో ఉన్నారు. ఈ సమావేశంలో పట్టణాభివృద్ధిశాఖ మంత్రి పి.నారాయణ, సిఆర్‌డిఎ కమిషనర్ కాటంనేని భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

స్కూల్ బస్సుల ఫిట్‌నెస్‌పై దృష్టి : రాజంపేట ఘటనపై సిఎం ఆరా

స్కూల్ బస్సుల ఫిట్‌నెస్‌పై దృష్టి సారించాలని సంబంధిత అధికారులకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశించారు. అన్నమయ్య జిల్లా ఓబులవారిపల్లె జాతీయ రహదారి క్రాస్ సమీపంలో స్కూల్ బస్సు బోల్తాపడి భవిష్య అనే చిన్నారి మృతి చెందడం పట్ల సిఎం చంద్రబాబు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. తక్షణమే స్కూల్ బస్సుల ఫిట్‌నెస్‌పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని సోమవారం నాడు అధికారులను ఆదేశించారు. ఫిట్‌నెస్ లేకుండా బస్సులను నడుపుతున్న వాహనాల యజమానులపై చర్యలు తీసుకోవాలన్నారు.

తుంగభద్ర గేటుకు తక్షణమే మరమ్మతులు

- సిపిఎం రాష్ట్ర కమిటీ విజ్ఞప్తి

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

తుంగభద్ర ప్రాజెక్టు 19వ గేటుకు వెంటనే మరమ్మతులు చేపట్టాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు కోరారు. ఈ మేరకు సోమవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. నీరు వృథా కాకుండా ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రాజెక్టులో నీరు దిగువకు పోతే హెచ్‌ఎల్‌సి, ఎల్‌ఎల్‌సి సాగునీటి ఆయకట్టుకు నీరు అందకుండా పంటలు దెబ్బతినే ప్రమాదం ఉందని తెలిపారు. ఉమ్మడి అనంతపురం, కర్నూలు జిల్లాల్లో పంటలకు సాగునీటికి ఇబ్బంది లేకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. నిర్వహణలో నిర్లక్ష్యం మూలంగా గతంలో పులిచింతల, గుండ్లకమ్మ గేట్లు, అన్నమయ్య ప్రాజెక్టు కొట్టుకుపోయాయని పేర్కొన్నారు. కొట్టుకుపోయిన తుంగభద్ర గేటుకు తక్షణ అవసరమైన మరమ్మతులు యుద్ధప్రాతిపదికన చేపట్టాలని కోరారు. డ్యామ్‌లో నీళు పూర్తిగా ఖాళీ కాకముందే ప్రత్యామ్నాయ చర్యలతో నీరు దిగువకు వృథాగా పోకుండా అన్ని చర్యలూ తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.

యుద్ధ ప్రాతిపదికన గేటు మరమ్మతులు

- ఎపి రైతు సంఘం రాష్ట్ర కమిటీ డిమాండ్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

తుంగభద్ర ప్రాజెక్టు 19వ గేటుకు యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేపట్టాలని ప్రభుత్వాన్ని, ఇరిగేషన్ అధికారులను ఎపి రైతు సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వి కృష్ణయ్య, కె ప్రభాకరరెడ్డి, ఎపి కౌలురైతు సంఘం అధ్యక్ష, కార్యదర్శులు వై రాధాకృష్ణ, ఎం హరిబాబు కోరారు. ఈ మేరకు శనివారం వారు వేర్వేరు ప్రకటనలు విడుదల చేశారు. రాయలసీమ కరువు జిల్లాలైన అనంతపురం, కర్నూలు జిల్లాల్లో రైతులకు హెచ్‌ఎల్‌సి, ఎల్‌ఎల్‌సి కాలువల ద్వారా రైతాంగానికి సాగునీరు అందించే కర్ణాటక రాష్ట్రంలోని హోస్పేటలో ఉన్న తుంగభద్రత 19వ నెంబరు గేటు కొట్టుకుపోయిందని తెలిపారు. దీంతో ప్రాజెక్టులో ఉన్న నీరు వృథాగా దిగువకు వెళ్లిపోయి ఆయకట్టు సాగుదారు నీరు అందకుండా పంటలు దెబ్బతినే అవకాశం ఉందని తెలిపారు. ఈ ఖరీఫ్ సీజన్లో అసలే లోటు వర్షపాతంతో పంటలు దెబ్బతింటున్న స్థితిలో ఉన్న అనంతపురం, కర్నూలు జిల్లా రైతులకు తుంగభద్రత ప్రాజెక్టు ద్వారా అందే నీళ్లలో కొన్ని పంటలనైనా కాపాడుకోవచ్చనే ఆశ రైతుల్లో ఉందని తెలిపారు. తుంగభద్ర ఆయకట్టు రైతుల పంటలను కాపాడేందుకు ప్రభుత్వం, ఇరిగేషన్ అధికారులు చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

'వక్ఫ్' చట్ట సవరణలపై ముస్లిముల్లో ఆందోళన

- నోరుమెదపని అధికార, ప్రధాన ప్రతిపక్ష పార్టీలు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

కేంద్రంలోని ఎన్‌డిఎ ప్రభుత్వం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన వక్ఫ్‌బోర్డు (సవరణ), ముసల్మాన్ వక్ఫ్(రెపీల్) బిల్లులపై ముస్లిం వర్గాల్లో ఆందోళన నెలకొంది. వక్ఫ్ ఆస్తులపై బోర్డులకు కాకుండా జిల్లా కలెక్టర్లకు అధికారం కల్పించడం ద్వారా వాటిపై ప్రభుత్వ ఆధిపత్యం ఏర్పడుతుందని, వక్ఫ్ ఆస్తులను ఎవరికీ బదలాయించడానికి లేదా అమ్మడానికి వీలు లేదన్న ప్రస్తుత చట్టాన్ని సవరించడం ద్వారా తీవ్రంగా నష్టపోతామని ముస్లింలు ఆందోళనగా ఉన్నారు. వక్ఫ్‌బోర్డుల్లో ముస్లిమేతరులను నియమించాలన్న సవరణను కూడా వీరు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. అయితే పార్లమెంట్‌లో ప్రతిపక్షాలు పూర్తిగా వ్యతిరేకించడంతో ఈ బిల్లు జాయింట్ పార్లమెంటరీ కమిటీ(జెపిసి)కి వెళ్లింది. కేంద్రప్రభుత్వంలో భాగస్వామ్యంగా ఉన్న టిడిపి, జనసేన పార్టీలు ఈ బిల్లుకు మద్దతు తెలిపాయి. లౌకిక పార్టీగా భావిస్తున్న టిడిపి ఈ బిల్లుకు మద్దతు ఇవ్వడంతో ఆ పార్టీలోని ముస్లిం నేతలతో పాటు కొంతమంది సీనియర్ నేతలు సైతం అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. మత హక్కుకు వ్యతిరేకంగా బిజెపి తీసుకొచ్చిన బిల్లుకు మద్దతు ఇవ్వడంతో ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆదివాసీల, మైనార్టీ హక్కుల పరిరక్షణకు కృషి చేసేందుకు టిడిపి ముందుంటుందని 2022లో ఒంగోలులో జరిగిన ఆ పార్టీ మహానాడులో తీర్మానం చేసింది. ఈ తీర్మానానికి వ్యతిరేకంగా బిల్లుకు మద్దతు ఇచ్చిన్నట్లు ఉందని టిడిపిలోని మైనార్టీ నేతలు అంటున్నారు. తమతో కనీసం చర్చించకుండా మద్దతు ఇవ్వడం పట్ల అభ్యంతరం వ్యక్తం చేస్తునారు. ఇటీవల జరిగిన టిడిపి పొలిట్ బ్యూరో సమావేశంలో మైనార్టీ నేతలు ఈ బిల్లుపై లేవనెత్తగా ఎలాంటి ఇబ్బంది సమస్య రాకుండా' చూసుకుంటానని టిడిపి అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వారితో అన్నట్లు సమాచారం. కేంద్రంలోని ఎన్‌డిఎ ప్రభుత్వం తమపై ఆధారపడి ఉందని, ఇలాంటి సమయంలో మద్దతు ఇవ్వాల్సిన అవసరం ఏమిటనే చర్చ టిడిపిలో నడుస్తోంది. ప్రస్తుతం ఈ బిల్లు జెపిసి ముందు ఉందని, తమతో అధినేత సమావేశం ఏర్పాటు చేసి ఈ బిల్లుపై పూర్తిస్థాయిలో చర్చించాలని టిడిపి మైనార్టీ నేతలు కోరుతున్నారు. అనంతరం జెపిసిలో ఈ బిల్లుకు వ్యతిరేకంగా మాట్లాడాలని డిమాండ్ చేస్తున్నారు. రాష్ట్రంలో ప్రతిపక్షంగా ఉన్న వైసిపి బిల్లు ప్రవేశపెట్టిన తీరును వ్యతిరేకించింది. 'బిల్లుపై ముస్లిం వర్గాల్లో అనేక ఆందోళనలు ఉన్నాయి. దీనిని మరింత ముందుకు తీసుకెళ్లే క్రమంలో ముస్లిం సమాజాన్ని పరిగణనలోకి తీసుకోవాలి' అని ఆ పార్టీ లోక్‌సభ నేత మిథున్ రెడ్డి పార్లమెంట్‌లో అన్నారు. గతంలో కేంద్రంలో బిజెపి తీసుకొచ్చిన రైతు వ్యతిరేక చట్టాలతో సహా అనేక చట్టాలకు వైసిపి మద్దతు తెలిపింది. అయితే ఇప్పుడు వక్ఫ్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా నిలబడుతుందా? లేదా? అనేది వేచిచూడాల్సి ఉంది. రాజ్యసభలో వైసిపికి 11 మంది సభ్యులు ఉన్నారు. ఈ బిల్లును ప్రతిపక్షాలతో కలిసి అడ్డుకునే శక్తి ఆ పార్టీకి ఉంది.అధికారంలో ఉన్న సమయంలో బిజెపితో పరోక్షంగా అంటకాగడం వల్ల ఇటీవల జరిగిన ఎన్నికల్లో ముస్లిం వర్గాలు తమకుదూరమయ్యారనే భావన వైసిపిలో ఉంది. ఇప్పుడు కూడా బిజెపితో అంటకాగితే రాజకీయంగా మరింత ఇబ్బంది ఉంటుందని ఆ పార్టీ మైనార్టీ నేతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. జెపిసిలో కూడా ఈ బిల్లుకు వ్యతిరేకంగా వ్యవహరించాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

అమరావతి నిర్మాణానికి

- మంత్రి రామ్‌ప్రసాద్‌రెడ్డి నెల వేతనం విరాళం

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాజధాని అమరావతి నిర్మాణానికి రవాణా, యువజన, క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రామ్‌ప్రసాద్‌రెడ్డి తన ఒకనెల వేతనం రూ.3,01,116లను విరాళంగా అందజేశారు. వెలగపూడిలోని రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును కలిసి విరాళానికి సంబంధించిన చెక్కును సోమవారం ఆయన అందజేశారు.

నేడు షార్‌లో పవన్‌కల్యాణ్ పర్యటన

ప్రజాశక్తి - సూళ్లూరుపేట

తిరుపతి జిల్లా శ్రీహరికోట రాకెట్ ప్రయోగ కేంద్రం షార్‌లో ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ మంగళవారం పర్యటించనున్నారు. రేణిగుంట విమానాశ్రయం నుంచి ప్రత్యేక హెలికాప్టర్‌లో ఉదయం తొమ్మిది గంటలకు ఆయన షార్‌సెంటర్‌కు చేరుకుంటారు. నక్షత్ర గెస్ట్‌హౌస్‌లో బస చేస్తారు. అనంతరం కురుప్ ఆడిటోరియంలో జరిగే స్పేస్‌డే కార్యక్రమంలో పాల్గొంటారు. కార్యక్రమం అనంతరం షార్‌లోని రాకెట్ ప్రయోగ వేదికను సందర్శిస్తారు. అనంతరం తిరిగి హెలికాప్టర్లో రేణిగుంటకు వచ్చి తిరుగు ప్రయాణం అవుతారు. ఇస్రో చైర్మన్ సోమనాథ్ ఆధ్వర్యంలో ఉప ముఖ్యమంత్రి కార్యక్రమ ఏర్పాట్లను ఇస్రో నిర్వహిస్తోంది.

20 మంది విద్యార్థులకు అస్వస్థత

ప్రజాశక్తి - రేణిగుంట (తిరుపతి జిల్లా)

తిరుపతి జిల్లా రేణిగుంట బిసి హాస్టల్‌లోని 20 మంది విద్యార్థులు సోమవారం ఉదయం వాంతులు, విరేచనాలతో అస్వస్థతకు గురయ్యారు. ఆదివారం రేణిగుంటలో జరిగిన ఓ ఫంక్షన్‌లో మిగిలిపోయిన ఆహారాన్ని తీసుకువచ్చి హాస్టల్ భోజనంతో కలిపి 130 మంది విద్యార్థులకు వడ్డించారు. 20 మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. విషయం తెలుసుకున్న వేమన విజ్ఞాన కేంద్రం నాయకులు ఒ.వెంకటరమణ... విద్యార్థులను తొలుత రేణిగుంట ప్రభుత్వాస్పత్రిలో ప్రాథమిక చికిత్స అనంతరం రుయా ఆస్పత్రికి తరలించారు. విద్యార్థులు కోలుకోవడంతో తిరిగి హాస్టల్‌కు చేర్చారు. ఈ విషయమై ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో రేణిగుంట ఫ్లైఓవర్ బ్రిడ్జిపైన విద్యార్థులతో రాస్తారోకో చేశారు. ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా ఉపాధ్యక్షులు వినోద్‌కుమార్ మాట్లాడుతూ... హాస్టల్‌లో కనీస వసతులు లేవని, లైట్లు, ఫ్యాన్లు పనిచేయడం లేదన్నారు. డ్రైయినేజీ వ్యవస్థ అస్తవ్యస్థంగా ఉందని అనేక మార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. వసతులు మెరుగుపరచని పక్షంలో కలెక్టరేట్ వద్ద ధర్నా చేస్తామని హెచ్చరించారు.

ఎకరాకు 3 లక్షలు పరిహారం

ఎపి జెన్‌కో గేటు ఎదుట సిపిఎం ధర్నా

ఎపి జెన్‌కో ఎదుట ధర్నా చేస్తున్న సిపిఎం నాయకులు, రైతులు

ప్రజాశక్తి-నెల్లూరు

నెల్లూరు జిల్లా ముత్తుకూరు మండలం, నేలటూరు గ్రామ పరిధిలోని ఎపి జెన్‌కో యాష్ పాండు కట్టకు గండిపడి పంట పొలాలు, రొయ్యల చెరువులు నాశనమై, నష్టపోయిన రైతులకు ఎకరాకి రూ. మూడు లక్షలు నష్టపరిహారం చెల్లించాలని సిపిఎం డిమాండ్ చేసింది. ముత్తుకూరు మండల కమిటీ ఆధ్వర్యంలో ఏపి జెన్‌కో థర్మల్ విద్యుత్ కేంద్రం గేటు ఎదుట భాదిత రైతాంగంతో కలిసి ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు మాట్లాడుతూ యాష్ పాండ్ కారణంగా నష్టపోయిన రైతు కుటుంబాలను ఆదుకొని దేనికి పనికి రాకుండా పోయిన ఈ భూములను ఎపి జెన్‌కో యాజమాన్యం నష్టపరిహారం చెల్లించి ఆ భూములు తీసుకోవాలని డిమాండ్ చేశారు. యాష్ పాండ్‌కు చుట్టూ ఉన్న గ్రామాల ప్రజలకు రూ. 25 వేలు నష్టపరిహారం అందజేసి ఆదుకోవాలని కోరారు. దేవర దిబ్బ గిరిజన కాలనీ నేలటూరు హరిజనవాడ, నేలటూరు పాలెం గ్రామాలను సురక్షిత ప్రాంతాలకు తరలించాల్సి ఉందన్నారు. గతంలో భూములు పోయి ఉన్న బాధితులకు ఎపి జెన్‌కో లో ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని పైనాపురం దేవర దిబ్బ మిట్టపాలెం నేలటూరి గ్రామాల ప్రజలు డిమాండ్ చేశారు. ఈ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఎపి జెన్‌కో థర్మల్ విద్యుత్తు కేంద్రం తాత్కాలిక సిఇకి వినతిపత్రం అందజేశారు. ఈ సమస్యలను పరిష్కరించేందుకు తనకు అధికారం లేదని, రెగ్యులర్ సిఇగా ఒక అధికారి బాధ్యతలు స్వీకరిస్తారని, వారి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామని సిఇ హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గోగుల శ్రీనివాసులు, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు గడ్డం అంకయ్య, టిపి గూడూరు మండల కార్యదర్శి వేగూరు వెంకయ్య , కాల్తి రెడ్డి రమణమ్మ, పార్టీ ముత్తుకూరు మండల కమిటీ సభ్యులు పట్టపు జయరామయ్య, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి దుంపల ఏడుకొండలు, రైతులు పాల్గొన్నారు.

కర్నూలు కలెక్టరేట్ ఎదుట ధర్నానుద్దేశించి మాట్లాడుతున్న ఎపి రైతు సంఘం జిల్లా కార్యదర్శి జి.రామకృష్ణ

'హంద్రీనీవా రైతులను ఆదుకోవాలి

- కలెక్టరేట్ ఎదుట ఎపి రైతు సంఘం ధర్నా

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

కర్నూలు జిల్లా వెల్దుర్తి మండలం మల్లేపల్లి గ్రామం వద్దనున్న హంద్రీనీవా కాల్వకు గండిపడడంతో భూములు కోతకు గురై పంటలు నష్టపోయామని తమను వెంటనే ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ ఎపి రైతు సంఘం ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముందు సోమవారం రైతులు ధర్నా చేపట్టారు. రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వర్లు అధ్యక్షతన జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎపి రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి రామకృష్ణ మాట్లాడుతూ హంద్రీనీవా కాల్వ గండిపడి తెగిపోవడంతో కోడుమూరు, వెల్దుర్తి, కల్లూరు మండలాల్లో సుమారు 200 మంది రైతుల పంటలన్నీ నష్టపోయి భూములు కోతకు గురయ్యాయన్నారు. 26 ఎకరాల పైగా భూమి నాలుగు అడుగుల లోతుకు పైగా కోతకు గురయిందని తెలిపారు. సాగుకు పనికిరాకుండా పోయిందన్నారు. ఇక్కడి భూములు చాలా సారవంతమైనవని, మొక్కజొన్న, కంది, సన్ ఫ్లవర్, పత్తి లాంటి పంటలు పెద్ద ఎత్తున వేశారని తెలిపారు. ఈ సంవత్సరం రుతుపవనాలు బాగా వచ్చి వర్షాలు కురవడం వల్ల మంచి పంటలు వస్తాయని ఆశించారన్నారు. హంద్రీనీవా కాల్వ తెగిపోవడంతో వారి ఆశలు ఆవిరి అయిపోయాయని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులందరినీ పూర్తిస్థాయిలో ఆదుకోవాలని కోరారు. ఇరిగేషన్ శాఖపై ఒత్తిడి తెచ్చి కోతకు గురైన భూములను సాధారణ సాగుకు పనికి వచ్చే విధంగా చేయించాలని, లేనిపక్షంలో ఎకరాకు రూ.20 లక్షల నష్టపరిహారం, పూర్తి స్థాయి పంట నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నగేష్, ఎపి రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కృష్ణ, రామాపురం రైతులు నగేష్, యుగంధర్ బాధజత రైతులు పాల్గొన్నారు.

ఉమ్మడి విశాఖ 'స్థానిక'ఎమ్మెల్సీ స్థానానికి
బొత్స నామినేషన్

ప్రజాశక్తి - కలెక్టరేట్ (విశాఖపట్నం)

నామినేషన్ పత్రాలను అందజేస్తున్న బొత్స సత్యనారాయణ

ఉమ్మడి విశాఖ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఉప ఎన్నికకు వైసిపి తరపున మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ సోమవారం నామినేషన్ దాఖలు చేశారు. తొలుత ఆయన తన కార్యాలయంలో పార్టీ ముఖ్య నాయకులతో సమావేశమయ్యారు. పార్టీ రాజ్యసభ సభ్యులు వైవి.సుబ్బారెడ్డి, మాజీ మంత్రులు బూడి ముత్యాల నాయుడు, గుడివాడ అమర్‌నాథ్, కురసాల కన్నబాబు, అరకు పార్లమెంట్ సభ్యులు తనూజారాణి, విశాఖపట్నం మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, విజయనగరం జిల్లా పరిషత్ చైర్మన్ చిన్న శ్రీను, పార్లమెంటు సభ్యులు మాజీ బొత్స ఝాన్సీ, తదితర నాయకులతో చర్చించిన అనంతరం అక్కడ నుంచి ర్యాలీగా కలెక్టరేట్‌కు తరలివచ్చారు.

నిబంధనల మేరకు కలెక్టరేట్‌లోని ఆర్ఒ కార్యాలయంలో జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్‌కు మూడు సెట్ల నామినేషన్ పత్రాలు సమర్పించారు. స్వతంత్ర అభ్యర్థిగా షేక్ షఫీ ఉల్లా నామినేషన్ వేశారు. ఈ నెల ఆరు నుంచి నామినేషన్లు దాఖలు చేసే అవకాశం ఉన్నప్పటికీ సోమవారం మాత్రమే ఇద్దరు నామపత్రాలు అందజేశారు. మంగళవారంతో నామినేషన్ల దాఖలు ప్రక్రియ ముగియనుంది.

బలం ఉంది.. గెలుస్తాం

స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఉప ఎన్నికలో వైసిపి అతి సునాయాసంగా గెలుపొందడానికి తగిన సంఖ్యా బలం ఉందని బొత్స అన్నారు. నామినేషన్ అనంతరం మీడియాతో ఆయన మాట్లాడారు. మొత్తం 838 మంది ఓటర్లు ఉండగా, వారిలో 530కిపైగా ఓటర్లు వైసిపికి చెందినవారేనన్నారు. అందుకే ఈ ఎన్నికల్లో పార్టీ నిర్ణయం మేరకు తాను పోటీ చేస్తున్నానని, తన విజయం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. దుష్టులకు దూరంగా ఉంచాలనే ఓటర్లకు క్యాంపు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. తగినంతమంది ఓటర్లు లేనప్పటికీ కూటమి ప్రభుత్వం తరపున అభ్యర్థిని బరిలోకి దింపుతున్నట్లు తాను పత్రికలలో చూశానని తెలిపారు.

టిడిపి వైఫల్యాలను జగన్‌కు ఆపాదించడం తగదు

- మాజీ మంత్రి అంబటి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

టిడిపి కూటమి ప్రభుత్వ వైఫల్యాలను మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌కు అంటగట్టడం తగదని మాజీ మంత్రి అంబటి రాంబాబు అన్నారు. గుంటూరులోని సిద్ధార్థ నగర్‌లో తన కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. తుంగభద్ర డ్యాం క్రస్ట్ గేట్ కొట్టుకుపోయిన సంఘటనలో టిడిపి ప్రభుత్వం తన తప్పిదం, పర్యవేక్షణ లేమీ నుంచి తప్పించుకోవాలని చూడటం తగదన్నారు. పులిచింతల, వెలుగొండ ప్రాజెక్టుల్లో గేట్లు కొట్టుకుపోయినప్పుడు తమపై ఎన్నో ఆరోపణలు చేసిన చంద్రబాబు ఇప్పుడు తన వైఫల్యం నుంచి బయటపడేందుకు జగన్‌పై తన మంత్రులు, ప్రజా ప్రతినిధుల చేత విమర్శలు చేయిస్తున్నారని మండిపడ్డారు. తుంగభద్ర గేటు కొట్టుకుపోతే జగన్‌మోహన్ రెడ్డి వైఫల్యం ఎలా అవుతుంది?అని ప్రశ్నించారు. ఇలాంటి దుర్మార్గపు ఆలోచనల నుంచి బయటకు వచ్చి ప్రజలకు మేలు చేసే నిర్ణయాలు తీసుకోవాలని చంద్రబాబుకు సూచించారు. గుండ్లకమ్మ గేటు కొట్టుకుపోవడానికి చంద్రబాబు నాయుడు 2014 నుంచి 2019 మధ్య అవలంభించిన అలసత్వంమే కారణమన్నారు. జగన్ సిఎం అయ్యేనాటికి 2019 మే 30న కూడా ఖజానా ఖాళీగానే ఉందని, అప్పుడు కూడా ప్రభుత్వానికి అప్పులు మిగిల్చి టిడిపి ప్రభుత్వం వెళ్లిపోయిందని వివరించారు. ప్రజలను మోసం చేయడానికి బీద అరుపులు, బేల మాటలను చంద్రబాబు చెబుతున్నారని గతంలో ఏ సిఎం ఇలా చెప్పలేదన్నారు.

16 నుంచి రెవిన్యూ సదస్సులు

- వకుళమాత సేవలో రెవెన్యూ, విద్యుత్ శాఖ మంత్రులు

ప్రజాశక్తి - తిరుపతి సిటి

రైతుల భూ సమస్యల పరిష్కార దిశగా రెవెన్యూ శాఖ ఈ నెల 16 నుండి సెప్టెంబర్ 30 వరకు సదస్సులను చేపడుతోందని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్ తెలిపారు. 15న ఫార్మల్ లాంచింగ్ చేయనున్నట్లు వెల్లడించారు. తిరుపతి జిల్లా పేరూరులోని వకుళమాతను రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్‌తో కలిసి సోమవారం ఆయన దర్శించుకున్నారు. అనంతరం మంత్రి అనగాని మీడియాతో మాట్లాడుతూ అన్ని రంగాలలో గత ప్రభుత్వంలో వెనుకబడిన రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు తీసుకువెళ్లాలని రాష్ట్ర ప్రజలు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని గెలిపించారని, ఆ దిశగా ఒక ప్రణాళిక బద్ధంగా రాష్ట్రాన్ని అభివద్ధి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. రైతుల భూ సమస్యల పరిష్కార దిశగా, ప్రజల ముంగిటకు గ్రామాలకు రెవెన్యూ సంబంధిత అధికారులు వెళ్లి పరిష్కరించే విధంగా ప్రణాళికతో కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. గత ప్రభుత్వం రియల్ టైమ్ గవర్నెన్స్‌ను పూర్తిగా నిర్వీర్యం చేసిందని, తమ ప్రభుత్వంలో రియల్ టైమ్ గవర్నెన్స్, కాల్ సెంటర్లు అందుబాటులోకి తీసుకు వచ్చే విధంగా కొత్త కార్యాచరణ చేయనున్నామని తెలిపారు.

బాణసంచా గొడౌన్లో ప్రమాద దృశ్యాలు

బాణసంచా గొడౌన్‌లో అగ్నిప్రమాదం

- షార్టుసర్క్యూటే కారణమని అంచనా
- రూ. 20 లక్షలు మేర ఆస్తి నష్టం

ప్రజాశక్తి - పెనుమంట్ర (పశ్చిమగోదావరి)

పశ్చిమగోదావరి జిల్లా పెనుమంట్ర మండలంలోని ఆలమూరు గ్రామ పరిధిలో మార్టేరు నుండి తాడేపల్లిగూడెం వెళ్లే రోడ్డు పక్కనే ఉన్న బాణసంచా గొడౌన్‌లో సోమవారం భారీ అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. ఉదయం 10.30 గంటల ప్రాంతంలో ఒక్కసారిగా గొడౌన్‌లో మంటలు చెలరేగి వరుస పేలుళ్లతో ఆ ప్రాంతాలు దద్దరిల్లాయి. దీంతో సమీప ప్రాంతాల ప్రజలతోపాటు ఆ మార్గంలో రాకపోకలు సాగించేవారు తీవ్ర భయభ్రాంతులకు గురయ్యారు. ఆ పరిసరాల్లో పొగలు దట్టంగా కమ్ముకున్నాయి. అత్తిలి, పాలకొల్లు ఫైరింజన్లు మంటలను అదుపు చేశాయి. నరసాపురం డిఎస్‌పి శ్రీనివాసరావు, పెనుగొండ ఇన్‌ఛార్జి సిఐ జి శ్రీనివాస్, పెనుమంట్ర ఇన్‌ఛార్జి ఎస్ఐ గంగాధర్, పెనుమంట్ర ఎఎస్ఐ వి వెంకటేశ్వరరావు సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. స్థానిక విఆర్ఒ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. రూ.20 లక్షలు ఆస్తి నష్టం వాటిల్లినట్లు ప్రాథమిక అంచనా. మార్టేరుకు చెందిన ఆరుగురు వ్యాపారులు సిండికేట్‌గా ఈ గొడౌన్ నిర్వహిస్తున్నారని ప్రచారం సాగుతోంది. జనావాసాలకు సమీపంలో ఈ గొడౌన్ నిర్వహణకు అనుమతులు ఎలా ఇచ్చారని పలువురు ప్రశ్నిస్తున్నారు.

మిస్టర్ బచ్చన్..బ్లాక్ బస్టర్

- ప్రీ రిలీజ్ వేడుకలో హీరో రవితేజ

ప్రజాశక్తి-కర్నూలు ప్రతినిధి

మిస్టర్ బచ్చన్ సినిమా బ్లాక్ బస్టర్ హిట్ కాబోతోందని హీరో రవితేజ అన్నారు. ఈ సినిమా ప్రీ రిలీజ్ వేడుకను సోమవారం సాయంత్రం కర్నూలులోని ఎస్‌టిబిసి కళాశాల మైదానంలో నిర్వహించారు. ఈ సందర్భంగా హీరో రవితేజ మాట్లాడుతూ ఈ సినిమా కోసం అందరూ కష్టపడి పనిచేశారని తెలిపారు. సినిమా కోసం పని చేసిన అందరికీ ధన్యవాదాలు తెలిపారు. హీరోయిన్ భాగ్యశ్రీ బోర్సే మాట్లాడుతూ.. ప్రేక్షకుల ఆదరణే తనకు ఆశీర్వాదాలన్నారు. ఈ సినిమా ద్వారా తనను పరిచయం చేసిన అందరికీ ధన్యవాదాలు తెలిపారు. అందరూ ఈ సినిమాను తప్పక చూడాలని కోరారు. దర్శకులు హరీష్ శంకర్ మాట్లాడుతూ.. ఆగస్టు 14 సాయంత్రం నుంచే సినిమా ప్రీమియర్ ప్రారంభం అవుతుందని, అందరూ ఆన్‌లైన్‌లో టికెట్లు బుక్ చేసుకోవాలని కోరారు. పీపుల్స్ మీడియా ద్వారా తాను సినిమాలు కొనసాగిస్తానన్నారు. ఈ సినిమా బ్లాక్ బస్టర్ చేయాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానన్నారు. జూన్‌లో వెలువడిన ఎన్నికల ఫలితాల ద్వారా పవన్ కళ్యాణ్ అంటే ఏంటో ప్రజలు చూపించారన్నారు. హీరో రవితేజ తన ఏకైక నమ్మకమన్నారు. తను ఈ స్థాయిలో ఉండటానికి రవితేజనే కారణమన్నారు. నిర్మాత టీజీ విశ్వప్రసాద్ మాట్లాడుతూ... ఈ సినిమా మాస్ ఎంటర్‌టైనర్‌గా విజయం సాధిస్తుందన్నారు.

ఔను.. వాళ్లిద్దరూ కుమ్మక్కయ్యారు!

- అదానీ గ్రూపుతో సెబీ చీఫ్‌కు సంబంధాలు
- పెట్టుబడులపై మాధబి బచ్ అంగీకరించారు : హిండెన్‌బర్గ్
- బహిరంగ విచారణకు డిమాండ్



న్యూఢిల్లీ : స్టాక్ మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబీ చైర్‌పర్సన్ మాధబి పురీ బచ్‌కు అదానీ గ్రూపు సంస్థలతో ఉన్న అక్రమ ఆర్థిక సంబంధం రుజువయ్యిందని అమెరికన్ రీసెర్చ్ సంస్థ హిండెన్‌బర్గ్ తెలిపింది. ఇందుకు మాధబి ప్రకటనే రుజువు చేస్తుందని హిండెన్‌బర్గ్ స్పష్టం చేసింది. 'మా నివేదికపై సెబీ చైర్‌పర్సన్ మాధబి పురీ బుచ్ ఇచ్చిన వివరణతో ప్రస్తుతం కీలక ప్రశ్నలు తలెత్తుతున్నాయి. రిపోర్టులోని పలు ముఖ్యమైన అంశాలను ఆమె అంగీకరించారు' అని హిండెన్ బర్గ్ రీసెర్చ్ తన 'ఎక్స్' ఖాతాలో పోస్ట్ చేసింది. హిండెన్ బర్గ్ ఆరోపణలు నిరాధారం అంటూనే బెర్ముడా, మారిషస్ వంటి అఫ్ షోర్ కంపెనీల్లో, అందునా గౌతం అదానీ సోదరుడు వినోద్ అదానీ ఆధ్వర్యంలోని ఇన్వెస్ట్‌మెంట్ ఫండ్ సంస్థల్లో పెట్టుబడులు పెట్టినట్లు బుచ్ ఫ్యామిలీ అంగీకరించిందని తెలిపింది.

'తన భర్త బాల్య స్నేహితుడు నిర్వహిస్తున్న ఫండ్‌లోనూ పెట్టుబడులు పెట్టామని మాధబి బూచ్ ధృవీకరించారు. ఆ సమయంలో సదరు వ్యక్తి అదానీ గ్రూప్ సంస్థల డైరెక్టర్‌గా పని చేస్తున్నారు. అదానీ గ్రూపు సంస్థల్లో పెట్టుబడుల తీరును సమీక్షించాల్సిన సెబీ చైర్మన్‌కు వాటిల్లో వ్యక్తిగత పెట్టుబడులు, ఇతర స్పాన్సర్ల నిధులు ఉన్నాయి. ఇది విరుద్ధ ప్రయోజనాల అంశం కిందకు వస్తుంది.' అని హిండెన్‌బర్గ్ ఆరోపించింది.

సెబీ చైర్‌పర్సన్‌గా కొనసాగుతూనే మాధబి కన్సల్టింగ్ సంస్థలను నడుపుతున్నారని హిండెన్‌బర్గ్ ఆరోపించింది. సింగపూర్‌లో నివసిస్తున్నప్పుడు ఏర్పాటు చేసిన కంపెనీల్లో అగోరా అడ్వైజరీ లిమిటెడ్ (ఇండియా)లో 99 శాతం వాటా బుచ్ లదేనని తెలిపింది. ఈ కన్సల్టెన్సీ సంస్థల నుంచి ఆదాయం పొందుతూ మరోవైపు అదానీ గ్రూప్ సంస్థలపై దర్యాప్తు చేశారని పేర్కొంది. సెబీ పూర్తికాల సభ్యురాలిగా చేరినప్పటి నుంచి ఆమె తన భర్త పేరిట ఉన్న ఇ-మెయిల్స్ ద్వారా వ్యాపార లావాదేవీల వివరాలు తెలుసుకుంటారని కూడా ఆరోపించింది.

'పూర్తి పారదర్శకత, నిబద్ధతతో పని చేస్తామని ప్రకటన ద్వారా హామీ ఇచ్చిన మాధాబి తమ కన్సల్టింగ్ క్లయింట్ల జాబితాను ప్రకటించారు. ఆఫ్ షోర్ కంపెనీ సింగపూర్ కన్సల్టింగ్ కంపెనీ, ఇండియన్ కన్సల్టింగ్ కంపెనీ జాబితాలో ఉన్నాయి. ఏ ప్రయోజనం కోసం ఆమె వాటిని నిర్వహిస్తున్నారు. ఈ వ్యవహారంపై సెబీ చైర్‌పర్సన్ పూర్తిగా పారదర్శకంగా, బహిరంగ విచారణ జరిపిస్తారా?' అని హిండెన్‌బర్గ్ ప్రశ్నించింది.

తీవ్ర ఒత్తిడిలో అదానీ షేర్లు

హిండెన్‌బర్గ్ రిపోర్ట్ దెబ్బకు అదానీ కంపెనీ షేర్లు మరోమారు తీవ్ర నష్టాలను చవి చూశాయి. మంగళవారం సెషన్‌లో అదానీ గ్రూపు కంపెనీల స్టాక్స్ విలువ 2 బిలియన్ డాలర్లు (దాదాపు రూ.16వేల కోట్లు) ఆవిరయ్యింది. ఇంట్రాడేలో ఏకంగా రూ.53,000 కోట్ల మేర విలువ పతనమయ్యాయి. తుదకు అదానీ ఎంటర్‌ప్రైజెస్ 1.46 శాతం పతనంతో రూ.3,140.90 వద్ద ముగిసింది. అదానీ విల్మర్ 4.10 శాతం, అదానీ టోటల్ గ్యాస్ 3.95 వాతం, అదానీ పోర్ట్స్ అండ్ సెజ్ 2.33 శాతం, ఎసిసి 0.96 శాతం, అదానీ పవర్ 1.21 శాతం, అదానీ గ్రీన్ ఎనర్జీ 0.23 శాతం, అంబూజా సిమెంట్స్ 0.66 శాతం చొప్పున క్షీణించాయి. ఇంట్రాడేలో పలు స్టాక్స్ రెండంకెల స్థాయిలో పతనాన్ని చవి చూశాయి.

తిరుమల ఘాట్ రోడ్లలో ఆంక్షలు

- రాత్రి 9 నుంచి ఉదయం 6 వరకు ద్విచక్ర వాహనాలు బంద్

ప్రజాశక్తి -తిరుపతి సిటీ

తిరుమల మొదటి, రెండవ ఘాట్ రోడ్లలో రాత్రి తొమ్మిది గంటల నుంచి ఉదయం ఆరు గంటల వరకు ద్విచక్ర వాహనాల రాకపోకలను నిలిపివేస్తూ టిటిడి ఫారెస్ట్ అధికారులు నిర్ణయం తీసుకున్నారు. ఈ నెల 12వ తేదీ నుంచే దీనిని అమలు చేస్తున్నామని టిటిడి తెలిపింది. సందర్శకుల భద్రత దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నారు. టిటిడి డిప్యూటీ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ ప్రకారం ఆగస్టు, సెప్టెంబర్ నెలలు వన్యప్రాణుల సంతానోత్పత్తి కాలం ఎక్కువగా ఉంటుంది. దీంతో క్రూర మృగాలు మొదటి ఘాట్ రోడ్డులో తరచూ రోడ్లు దాటుతూనే ఉన్నాయి. సందర్శకులతో పాటు వన్యప్రాణుల ప్రయోజనాల దృష్ట్యా మానవ-జంతు సంఘర్షణను నివారించడానికి, సెప్టెంబర్ 30 వరకు ఉదయం 6 నుండి రాత్రి 9 గంటల వరకు మాత్రమే ద్విచక్రవాహనాలను మొదటి రెండవ ఘాట్ రోడ్‌లలో తిప్పడానికి టిటిడి నిర్ణయించింది. సందర్శకులు ఈ మార్పును గమనించి తమకు సహకరించాలని టిటిడి ఫారెస్ట్ అధికారులు కోరారు.

బోల్తా పడిన బస్సు

స్కూల్ బస్సు బోల్తా.. విద్యార్థి మృతి

- ఇద్దరి పరిస్థితి విషమం

ప్రజాశక్తి-పుల్లంపేట/రైల్వేకోడూరు

అన్నమయ్య జిల్లా ఓబులవారిపల్లి సమీపంలో ప్రయివేటు పాఠశాల బస్సు బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ఓ విద్యార్థి మృతి చెందగా.. మరో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. వారిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు..ఓబులవారిపల్లి మండల పరిధిలోని చిన్న ఓరంపాడు వద్ద ఉన్న శ్రీవాణి విద్యానికేతన్ స్కూలుకు చెందిన బస్సు సోమవారం ఉదయం 20 మంది విద్యార్థులతో ఓబులవారిపల్లె నుంచి బయలుదేరింది. ఓబులవారిపల్లె దాటిన తర్వాత బస్సు అధిక వేగంతో రోడ్డు పక్కన ఉన్న స్తంభాలను బలంగా ఢీకొట్టి రోడ్డు పక్కన బోల్తాపడింది. బస్సు డోర్ వద్ద ఉన్న విద్యార్థిని భవిష్య (8) బస్సు కింద పడిపోవడంతో అక్కడికక్కడే మరణించింది. క్షతగాత్రులను రైల్వే కోడూరు ప్రభుత్వాస్పత్రికి తరలించారు. తీవ్రంగా గాయపడిన ముగ్గురు విద్యార్థుల్లో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది. పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని ఆరా తీశారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు. డిఇఒ శివప్రకాష్‌రెడ్డి, ఆర్‌టిఒ వినోద్‌కుమార్, సిఐ టి.బాబు, తహశీల్దార్ పీర్‌మున్నీ సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. ప్రమాదంపై పాఠశాల గేటు వద్ద ఎఐఎస్ఎఫ్ నాయకులు ఆందోళనకు దిగారు. ఈ ఘటనపై మంత్రి రాంప్రసాద్‌రెడ్డి స్పందించి... ఫిట్‌నెస్ లేని బస్సులపై చర్యలు తీసుకోవాలని అధికారును ఆదేశించారు.

పాఠశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి : ఎస్‌ఎఫ్‌ఐ

స్కూల్ యాజమాన్యం నిర్లక్ష్యంతోనే విద్యార్థి మృతి చెందిందని, యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని ఎస్‌ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నరసింహ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. డబ్బులే ధ్యేయంగా ఫిట్‌నెస్ లేని స్కూలు వాహనాలను నడుపుతూ విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

మహిళా పోలీసు స్టేషన్లగానే దిశ స్టేషన్లు

- సెంట్రల్ జైలు సిబ్బందికి ఆరోగ్య భద్రత కల్పిస్తాం
- ఖైదీలకు క్షమాభిక్షపై త్వరలో నిర్ణయం
- హోం మంత్రి వంగలపూడి అనిత

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం ప్రతినిధి

దిశ చట్టమే లేకుండా దిశా పోలీసు స్టేషన్లు పెట్టడంలో అర్థం లేదని, గతంలో మాదిరిగా మహిళా పోలీస్ స్టేషన్లుగానే వాటిని వ్యవహరించనున్నట్లు హోం మంత్రి వంగలపూడి అనిత స్పష్టం చేశారు. తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం ఇన్నిస్‌పేట సమీపంలో ఉన్న సబ్ జైలు ఆవరణలో ఎపి ప్రిజన్స్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పెట్రోల్ బంకును, బాక్స్ క్రికెట్ స్టేడియంను, సెంట్రల్ జైలు ఎదురుగా ఏర్పాటు చేసిన ప్రిజన్స్ కేఫ్‌ని సోమవారం ఆమె ప్రారంభించారు. సెంట్రల్ జైలు, మహిళా జైలును సందర్శించారు. ఈ సందర్భంగా మీడియాతో ఆమె మాట్లాడుతూ తమ ప్రభుత్వం వచ్చిన తర్వాత గంజాయి కేసులపై ఎక్కువ దృష్టి పెట్టామని తెలిపారు. గంజాయి కేసుల్లో రాష్ట్ర వ్యాప్తంగా 1,700 మందిని అరెస్టు చేయగా, ఒక్క విశాఖలోనే వెయ్యిమంది వరకు ఉన్నారని చెప్పారు. గంజాయి కేసుల్లో అరెస్టయిన వారికోసం సైకియాట్రిస్టులను నియమించి డీ ఎడిక్షన్ సెంటర్స్‌నూ పెట్టాలని భావిస్తున్నామని తెలిపారు. జైలులో చంద్రబాబును పెట్టిన స్నేహబ్లాక్‌ను చూసి భావోద్వేగానికి గురైనట్టు చెప్పారు. తమ నాయకుడిని అరెస్టు చేసినపుడు ఎంతగానో బాధపడ్డామని, ఇప్పుడు అదే జైలుకు సందర్శనకు వచ్చామని తెలిపారు. ఖైదీలకు క్షమాభిక్ష గత ఐదేళ్లలో అసలు పట్టించుకోలేదని, దీనిపై త్వరలోనే నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. ఆమె వెంట ఎమ్మెల్యేలు గోరంట్ల బుచ్చయ్య చౌదరి, ఆదిరెడ్డి వాసు, జైళ్ల ఐజి విశ్వజిత్, డిఐజి ఆఫ్ ప్రిజన్స్ ఎంఆర్ రవికిరణ్, సెంట్రల్ జైలు సూపరింటెండెంట్ రాహుల్ ఉన్నారు.

క్రికెట్ స్టేడియం ప్రారంభోత్సవంలో భాగంగా బ్యాట్‌తో హోం మంత్రి అనిత

జెట్వెర్క్ బోర్డులోకి వినోద్ కుమార్ దాసరి

బెంగళూరు : ప్రముఖ కాంట్రాక్టు మానుఫాక్చరింగ్ సంస్థ జెట్వెర్క్ బోర్డు ఆఫ్ డైరెక్టరుగా వినోద్ కుమార్ దాసరి నయమితులయ్యారు. తయారీ రంగంలో అయనకున్న విశేష అనుభవం తమ నాయకత్వాన్ని మరింత బలోపేతం చేయనుందని ఆ కంపెనీ కో-ఫౌండర్, సిఇఒ అమ్రిత్ ఆచార్య తెలిపారు. ఆటోమోటివ్, ఇంజినీరింగ్‌తో సహా విభిన్న రంగాలలో దాసరి దాదాపు నాలుగు దశాబ్దాల అనుభవం కలిగి ఉన్నారని పేర్కొన్నారు.

కావేరి సీడ్స్ రెవెన్యూ రూ.808 కోట్లు

న్యూఢిల్లీ : ప్రముఖ విత్తన కంపెనీకావేరి సీడ్స్ ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2024-25) జూన్‌తో ముగిసిన తొలి త్రైమాసికం (క్యూ1)లో 5.32 శాతం వృద్ధితో రూ.808.08 కోట్ల రెవెన్యూ నమోదు చేసింది. ఇదే సమయంలో సంస్థ నికర లాభాలు 5.63 శాతం పెరిగి రూ.282.91 కోట్లుగా ప్రకటించింది. గతేడాది ఇదే త్రైమాసికంలో 267.84 కోట్ల లాభాలు ఆర్జించింది.

సంపాదకీయం

ఒలింపిక్స్ పాఠాలు

విశ్వ క్రీడల మహా సంరంభం 33వ ఒలింపిక్స్ పారిస్‌లో ఆదివారం రాత్రి ముగిశాయి. జులై 26న అంగరంగ వైభవంగా ప్రారంభమైన ఒలింపిక్స్ 17 రోజులపాటు జరిగాయి. చారిత్రాత్మక పారిస్ నగరం ఈ ఒలింపిక్స్‌కు ఆతిథ్యం ఇచ్చింది. సీన్ నదిలో ఆరంభం నుంచి ప్రధాన స్టేడియంలో ముగింపు వరకు సంబరాలు అంబరాన్నంటాయి. ఫ్రెంచ్ సంస్కృతి, సంప్రదాయాలు, చారిత్రక వారసత్వం క్రీడలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈసారి రెండొందలకుపైగా దేశాల నుంచి పది వేల మందికిపైగా అథ్లెట్లు 329 క్రీడాంశాల్లో పాల్గొని అద్భుతమైన క్రీడా కౌశలాన్ని ప్రదర్శించి అభిమానులను ఎంతగానో అలరించారు. అమెరికా 40 స్వర్ణాలతో సహా మొత్తం 126 పతకాలను సాధించి అగ్రస్థానంలో నిలవగా, చైనా 40 స్వర్ణాలతో మొత్తం 91 పతకాలు సాధించి రెండవ స్థానం దక్కించుకుంది. మొదటి స్థానం కోసం అమెరికాతో చైనా హోరా హోరీగా పోరాడింది. స్వర్ణాలలో అమెరికాను సమం చేసి గట్టి సవాల్ విసిరింది. మొత్తం 205 దేశాలు పాల్గొంటే ఒక్క పతకమైనా సాధించిన దేశాలు కేవలం 84 మాత్రమే. టోక్యోలో 2021లో జరిగిన ఒలింపిక్స్ కరోనా మహమ్మారి వలన కళ తప్పాయి. మూడేళ్ల తర్వాత పారిస్‌లో నిర్వహించిన ఈవెంట్ మేటిగా నిలిచింది. తక్కువ ఖర్చుతో, పర్యావరణ హితంగా నిర్వహించి, భవిష్యత్తులో ఒలింపిక్స్ నిర్వహించాలనుకునే ఇండియా వంటి దేశాలకు మార్గదర్శిగా నిలిచింది.

రెండంకెల పతకాల లక్ష్యంతో పారిస్‌లో దిగిన ఇండియా పేలవమైన ప్రదర్శన చేసి అభిమానులను నిరాశ పరిచింది. ఒక రజతం, ఐదు కాంస్యాలే సాధించింది. గత క్రీడల్లో ఏడు పతకాలతో 48వ స్థానంలో నిలవగా, ఈసారి ఆరు పతకాలతో 71వ స్థానానికే పరిమితమైంది. సుమారు 26 క్రీడాంశాల్లో 117 మంది క్రీడాకారులు పాల్గొనగా పతకాలు సాధించిన వారు పోను 15 మంది క్వార్టర్ ఫైనల్‌కు (నాల్గవ స్థానం) చేరారు. గతంలో ఏడు పతకాలు వచ్చినప్పుడు క్వార్టర్ ఫైనల్‌కు ఇద్దరే చేరగా ఈ తడవ ఆ సంఖ్య పెరగడం స్వల్ప ఊరట. కానీ ఒలింపిక్స్‌లో నాల్గవ స్థానానికి విలువ లేదు. వచ్చే ఈవెంట్‌కు సన్నద్ధం కావడానికి అదొక ఉత్ప్రేరకంగా పనికొస్తుందంతే. ఫైనల్‌కు ముందు వంద గ్రాములు అధిక బరువు ఉందన్న కారణంతో రెజ్లర్ వినేశ్ ఫొగాట్‌పై అనర్హత వేటు యావత్ దేశాన్నీ ఆవేదనకు గురి చేసింది. కాగా ఫొగాట్ అనర్హత దేశ ప్రజల్లో కలకలం రేపింది. మహిళా రెజ్లర్లపై లైంగిక వేధింపుల ఆరోపణలెదుర్కొన్న రెజ్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు, బిజెపి ఎంపి బ్రిజ్ భూషణ్‌పై చర్యల కోసం జరిగిన ఆందోళనలలో ఫొగాట్ కీలకంగా నిలిచారు. అనర్హత వేటు వెనుక ఆ ప్రభావం ఉందన్న భావన అందరిలోనూ ఉంది. అందుకు తగ్గట్టే కేంద్ర ప్రభుత్వ తీరు ఉంది.

పోయిన చోటే వెతుక్కోవాలన్నది మను బాకర్‌లో చూడాలి. గత ఒలింపిక్స్‌లో విఫలమైన ఆమె, షూటింగ్‌లో వ్యక్తిగత విభాగంలో కాంస్యంతో పాటు, సరబ్ జోత్‌సింగ్‌తో కలసి మిక్స్‌డ్ ఈవెంట్‌లోనూ కాంస్యం కొట్టింది. ఒకే ఒలింపిక్స్‌లో రెండు పతకాలు సాధించిన తొలి భారత మహిళా షూటర్‌గా సరికొత్త రికార్డు నెలకొల్పి తానేంటో నిరూపించుకుంది. మిక్స్‌డ్‌లో ఆమె భాగస్వామిగా సరబ్ జోత్‌సింగ్ కూడా కాంస్యాన్ని అందుకున్నారు. స్వప్నిక్ కుసాలే రైఫిల్ త్రీ పొజిషన్‌లో అనూహ్యంగా మూడవ స్థానంలో నిలవడంతో భారత్ ఖాతాలో మూడవ కాంస్యం చేరింది. భారత పురుషుల హాకీ జట్టు వరుసగా రెండవ ఒలింపిక్స్‌లోనూ కాంస్యం సాధించడం మన అభిమానులకు ఊరట. యువ రెజ్లర్ సెహ్రావత్ కూడా కాంస్యం అందుకున్నారు. అయితే పతకాల పట్టికలో భారత్ స్థానాన్ని పైకి చేర్చగల స్వర్ణం మాత్రం మనకు రాలేదు. క్రీడాకారుల ప్రదర్శనను అంచనా వేయడానికి పతకాలే ప్రామాణికం కాదు. చాలా మంది త్రుటిలో పతకాలు కోల్పోయారు. ఆ స్థాయికి రావడానికి వారు పడ్డ శ్రమ వర్ణనాతీతం. హాకీ జట్టులోని 16 మంది సభ్యులతో పాటు మొత్తం 21 మంది అథ్లెట్లు పారిస్ నుంచి పతకాలతో తిరిగి వస్తున్నారు. ఆ స్ఫూర్తితో '2028-లాస్ ఏంజెల్స్' ఒలింపిక్స్‌కు మన క్రీడాకారులు సంసిద్ధం కావాలి. విజేతలకు శుభాకాంక్షలు. వాగాడంబరం, ప్రచారార్భాటాలతో సరిపెట్టకుండా మోడీ ప్రభుత్వం క్రీడల ప్రోత్సాహానికి గ్రామ స్థాయి నుంచి అన్ని చర్యలూ చేపట్టాలి. పతకాలు తెస్తే ప్రభుత్వ ఘనత, తేలేకపోతే క్రీడాకారుల వైఫల్యం అనే విధానాన్ని విడనాడాలి.

మహనీయుల మాట

ఈ దేశం, సమాజం మగవాళ్ల గుత్త సొత్తుగా భావిస్తున్నారు. అది తప్పు. మగవాళ్లు ఇప్పటి దాకా స్త్రీలకు చెందాల్సినదంతా హరించి వేస్తూనే వచ్చారు.

- ముజఫర్ అహ్మద్,
తొలి తరం కమ్యూనిస్టు.

వ్యాఖ్య

బంగ్లాదేశ్‌లో ప్రజా వెల్లువ, పరిణామాలు

బంగ్లాదేశ్‌లో షేక్ హసీనా నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా వచ్చిన ప్రజా వెల్లువ, ప్రభుత్వ పతనంతో నాటకీయ పరిణామాలకు దారితీసింది. ఆమె దేశం వదలి పారిపోవలసిన పరిస్థితి ఏర్పడింది. ఆగస్టు 5న విద్యార్థులు పిలుపునిచ్చిన 'ఛలో ఢాకా' కార్యక్రమంతో వేలాది మంది ప్రజలు రాజధాని నగరం చేరుకున్నారు. ప్రధానమంత్రి నివాసానికి కదం తొక్కారు. పౌర నిరసనకారులపై తమ సైన్యం కాల్పులు జరపబోదని ప్రధాన సైనికాధికారి హసీనాకు తెలియజేయడంతో అప్పటికే కదలిపోతున్న ఆ పాలనా వ్యవస్థకు ఆఖరి దెబ్బ తగిలింది.

స్వాతంత్ర్య యోధుల వారసులకు ప్రభుత్వ ఉద్యోగాల్లో 30 శాతం కేటాయించాలన్న నిర్ణయానికి వ్యతిరేకంగా ఈ నిరసనలు మొదలయ్యాయి. హసీనా ప్రభుత్వం విద్యార్థులతో చర్చలు జరిపే బదులు బల ప్రయోగంతో అణచివేత ఎత్తుగడలకు పాల్పడింది. సుప్రీంకోర్టు జోక్యం చేసుకొని ఆ కోటాను కేవలం ఐదు శాతానికి తగ్గించింది కానీ అప్పటికే పోలీస్ కాల్పులలో, పాలక పార్టీ గూండాల దాడులలో 200 మంది విద్యార్థులు, పౌరులు ప్రాణాలు కోల్పోయారు. ఉద్యమం కొంచెం సద్దుమణిగినట్టు కనిపించినా కాల్పుల్లో మరణాలకు కారణమైన వారిపై చర్య తీసుకోవాలనే డిమాండుతో మళ్లీ పుంజుకుంది. అరెస్టయిన వారందరినీ విడుదల చేయాలనీ, జరిగిన వాటికి జవాబుదారీతనం ఎవరిదో నిర్ణయించాలనీ డిమాండ్లు ముందుకొచ్చాయి. ఇది త్వరితంగానే ప్రధాని హసీనా రాజీనామా చేయాలనే డిమాండ్‌గా రూపాంతరం చెందింది.

అవినీతి, నిరంకుశ పాలన

హసీనా నాయకత్వంలోని అవామీ లీగ్ 2009 పార్లమెంటు ఎన్నికల్లో మరోసారి అధికారానికి వచ్చిన తర్వాత ఆమె 15 ఏళ్ల పరిపాలన అంతకంతకు నిరంకుశత్వం వైపు నడిచింది. 2004 జనవరి ఎన్నికలతో సహా మూడు పార్లమెంటు ఎన్నికలు ఏకపక్షంగా అవామీ లీగ్‌కు అనుకూలంగా జరిగాయి. ప్రతిపక్ష పార్టీలను అణచివేయడం భారీ ఎత్తున సాగింది. రాజ్య వ్యవస్థలు బాహాటంగా పాలక పార్టీకి కొమ్ము కాశాయి. మొత్తంపైన ఇనుప కవచాల నిరంకుశ ప్రభుత్వం రూపు దాల్చింది. మీడియా, పౌర సమాజం, అన్ని రకాల అసంతృప్త స్వరాలు నిర్బంధాన్ని ఎదుర్కోవాల్సి వచ్చింది.

> **ప్రస్తుత నేపథ్యంలో అమెరికా పాత్ర ఏమిటి అన్నది బంగ్లాదేశ్ లోని వామపక్ష ప్రగతిశీల శక్తులు నిశితంగా చూడవలసి ఉంటుంది. హసీనా అనంతర ఎజెండాను ప్రభావితం చేసేందుకు అమెరికా తల దూర్చే అవకాశం ఎక్కువ. బంగ్లాదేశ్‌ను తన ఇండో పసిఫిక్ వ్యూహానికి అనుగుణంగా మలచుకునేందుకు అమెరికా ప్రయత్నిస్తుంది.**

అరెస్టులు, జైళ్ల పాలవటం సంభవించింది.

ఆమె 15 ఏళ్ల పాలన తొలి దశాబ్దిలో బంగ్లాదేశ్ కొంత అభివృద్ధి సాధించిన మాట నిజమే. వస్త్ర ఎగుమతులు జిడిపి పెరుగుదలకు కారణమయ్యాయి. అయితే ఈ అభివృద్ధి ఫలాలను చాలా కొద్దిమందితో కూడిన వర్గమే చేక్కించుకుంది వారిలో చాలామంది అవామీ లీగ్ చట్రంలో భాగమయ్యారు. హసీనా సన్నిహిత అంతర్గత ముఠా సభ్యులయ్యారు. అపర కుబేరుల అత్యధిక పెరుగుదలలో తదుపరి ఐదేళ్లలో ప్రపంచంలోనే మూడో స్థానంలో బంగ్లాదేశ్ ఉంటుందని 2019లో అంచనా వేసే పరిస్థితి వచ్చింది. ఇందుకు పూర్తి భిన్నంగా ప్రస్తుతం అక్కడ కోటి 80 లక్షల మంది యువజనులు పని లేకుండా ఉన్నారు. ఉద్యోగాలు వచ్చే అవకాశాలు లేని అంధకార పరిస్థితి.

అవినీతి పరాకాష్టకు చేరింది. అవినీతిపరులైన వ్యాపార ముఠాలతో పాలక రాజకీయ పార్టీ నేతల కుమ్మక్కు మధ్య తరగతిని మేధావి వర్గాన్ని దూరం చేసింది, మొదట్లో ఉద్యోగ కోటాలు పాలక పార్టీకి ప్రయోజనం కలిగించడానికే నన్న భావనతో అందుకు వ్యతిరేకంగా విద్యార్థి ఉద్యమంగా మొదలైంది. అయితే ప్రభుత్వం నిర్బంధానికి పాల్పడడంతో అది సర్కారును మొదలంటా కూల్చివేసే విస్తృత ప్రజా ఉద్యమంగా మారింది.

మత చాందస శక్తుల దాడి

అలాంటి ఉద్యమ స్వభావాన్ని బట్టి జమాతే ఇస్లామీ వంటి మత చాందస శక్తుల విద్యార్థి విభాగం వంటివి నిరసనలలో చేరగలిగాయి. హసీనా ఆకస్మిక నిష్క్రమణ, వెను వెంటనే ప్రభుత్వ యంత్రాంగం కుప్పకూలింది. అరాచకం ఏర్పడింది. హత్య, దాడుల కారణంగా అప్పటికే అసహ్యించుకోబడుతున్న పోలీసులు ప్రజల ఆగ్రహానికి ప్రధాన లక్ష్యంగా తయారయ్యారు. పోలీసు స్టేషన్లపై దాడులు, మూసివేయడం సాగింది. ఆ పార్టీ కార్యాలయాల మీద, దానికి సంబంధించిన వారి వ్యాపార సంస్థలు, గృహాల మీద విస్తృతంగా దాడులు జరిగాయి. కొంతమంది చంపివేయబడ్డారు.

ప్రభుత్వ పతనం తర్వాత రెండు రోజులలో అనేక జిల్లాల్లో హిందూ దేవాలయాల మీద మైనారిటీ వర్గాల మీద కూడా దాడులు జరిగాయి. ఈ దాడులను ప్రధానంగా అవామీ లీగ్ నాయకులు, వ్యాపారవేత్తలు ఎదుర్కోవలసి వచ్చింది. అయితే మత చాందస వర్గాలు ఈ సంక్షోభాన్ని ఉపయోగించుకుని మైనార్టీలను లక్ష్యంగా చేసుకుని దాడి చేశాయి. ఏమైనా సంతోషం కలిగించే విషయమేమంటే విద్యార్థి నాయకత్వం పౌర సమాజం కొన్ని రాజకీయ పార్టీలు మైనార్టీల ప్రార్థనా స్థలాలను కాపాడాలని, వారికి రక్షణ కల్పించాలని ముందుకు రావడం. విద్యార్థి సమన్వయ కమిటీ పిలుపుపై ముస్లింలు హిందువులతో సహా దళాలు ఏర్పడి అనేక చోట్ల గుళ్ళకు రక్షణ కల్పిస్తున్నారు.

తాత్కాలిక ప్రభుత్వం

వెనువెంటనే తాత్కాలిక ప్రభుత్వం ఏర్పాటు ఎటూ తప్పనిసరిగా జరగాల్సిందే. ఏదో ఒక విధమైన పాలనా వ్యవస్థ ఉంటేనే శాంతి భద్రతలను పునరుద్ధరించటం సాధ్యం. గ్రామీణ బ్యాంకు వ్యవస్థాపకుడు, నోబెల్ బహుమతి గ్రహీత మహ్మద్ యూనస్ విద్యార్థుల అభ్యర్థన మేరకు తాత్కాలిక ప్రభుత్వానికి ప్రధాన సలహాదారుగా ఉండటానికి అంగీకరించారు. ఈ ప్రభుత్వంలోని ఇతర సలహాదారులనూ ఎక్కువ ఆలస్యం లేకుండా నియమించాల్సి ఉంటుంది. పౌర సమాజ సంస్థలు, వామపక్ష రాజకీయ వ్యక్తులతో సహా విద్యార్థి నాయకత్వం ఒక ప్రజాస్వామిక ప్రక్రియకు మారేందుకు కలిసికట్టుగా పనిచేయాలి. జమాతే ఇస్లామీ ఇతర ఛాందస శక్తులు సమాజంలో బలంగా పాతుకొని ఉన్నాయి కనుక ఇది మరింత అవసరమవుతుంది. మితవాద చాందస శక్తులు అధికారం హస్తగతం చేసుకోకుండా అడ్డుకోవడానికి అన్ని ప్రజాస్వామిక శక్తుల విశాల ఐక్యత మాత్రం అత్యవసరం.

ప్రస్తుత నేపథ్యంలో అమెరికా పాత్ర ఏమిటి అన్నది బంగ్లాదేశ్ లోని వామపక్ష ప్రగతిశీల శక్తులు నిశితంగా చూడవలసి ఉంటుంది. హసీనా అనంతర ఎజెండాను ప్రభావితం చేసేందుకు అమెరికా తల దూర్చే అవకాశం ఎక్కువ. బంగ్లాదేశ్‌ను తన ఇండో పసిఫిక్ వ్యూహానికి అనుగుణంగా మలచుకునేందుకు అమెరికా ప్రయత్నిస్తుంది. భారతదేశంలో షరామామూలుగా ఆర్ఎస్ఎస్ బిజెపి కూటమి, కార్పొరేట్ మీడియా బంగ్లాదేశ్ పరిణామాలపై కుట్ర సిద్ధాంతాలు అల్లడం మొదలుపెట్టింది. వాటిలో బాగా ప్రచారంలో ఉన్నది, గోడి మీడియా మరీ మరీ వినిపిస్తున్నది ఒకటే. ఐ.ఎస్.ఐ, చైనా కల్సికట్టుగా కుట్ర పన్ని హసీనాను కూలదోశాయనే. ఇందుకోసం ఏవో సాక్ష్యాలు అనబడేవి చాలానే ప్రదర్శిస్తున్నారు. భారతదేశ పాలక వర్గాలకు, వాటి మీడియాకు సంబంధించినంత వరకు విస్తృత ప్రజా ఉద్యమం పెంపొంది బంగ్లాదేశ్లో ఒక పచ్చి అవినీతి ప్రభుత్వాన్ని కూలదోయడం ఊహించలేని విషయంగా ఉంది. షేక్ హసీనా భారత దేశానికి సన్నిహితురాలు గనక భౌగోళిక రాజకీయ కుట్రలు జరిగాయని చెప్పటం వారికి పెద్ద పని కాదు. అలాంటి వైఖరి బంగ్లాదేశ్ ప్రజల విజ్ఞతను, స్వతంత్ర సంకల్పాన్ని కించపరచడమే.

బిజెపి తీరు, ప్రభుత్వ బాధ్యత

భారతదేశంలో ఉన్న ప్రభుత్వ స్వభావాన్ని బట్టి బంగ్లాదేశ్‌లో పరిణామాలను హిందుత్వ కళ్లద్దాలతో చూడటం తప్పనిసరి. బిజెపి నాయకుడు, పశ్చిమ బెంగాల్ శాసనసభలో ప్రతిపక్ష నాయకుడు సుబేందు అధికారి బంగ్లాదేశ్ లోని కోటి మంది హిందువులు ఇండియాలో ఆశ్రయం కోసం వస్తారని ప్రకటించారు. వారికి భారత పౌరసత్వం ఇవ్వడం కోసం పౌరసత్వ చట్టాన్ని సవరించాలని రెచ్చగొట్టే ప్రకటన కూడా చేశారు

> **హసీనా నాయకత్వంలోని అవామీ లీగ్ 2009 పార్లమెంటు ఎన్నికల్లో మరోసారి అధికారానికి వచ్చిన తర్వాత ఆమె 15 ఏళ్ల పరిపాలన అంతకంతకు నిరంకుశత్వం వైపు నడిచింది. 2004 జనవరి ఎన్నికలతో సహా మూడు పార్లమెంటు ఎన్నికలు ఏకపక్షంగా అవామీ లీగ్‌కు అనుకూలంగా జరిగాయి. ప్రతిపక్ష పార్టీలను అణచివేయడం భారీ ఎత్తున సాగింది. రాజ్య వ్యవస్థలు బాహాటంగా పాలక పార్టీకి కొమ్ము కాశాయి. మొత్తంపైన ఇనుప కవచాల నిరంకుశ ప్రభుత్వం రూపు దాల్చింది.**

బంగ్లాదేశీయులను చొరబాటుదారులుగా తరచూ అభివర్ణించటం బంగ్లాదేశ్ ప్రజల్లో, రాజకీయ వర్గాల్లో భారతదేశం పట్ల వ్యతిరేక భావనలు పెరగడానికి ఒక కారణం. హోంమంత్రి అమిత్ షా వారిని కీటకాలుగా పేర్కొనడం మర్చిపోలేము. బంగ్లాదేశ్‌లో వచ్చిన ప్రజా వెల్లువను అపఖ్యాతికరమైన రీతిలో, రెచ్చగొట్టే విధంగా ప్రతికూలంగా మీడియా, హిందుత్వ ప్రతినిధులు చిత్రించటం భారత వ్యతిరేక భావనలను మరింత పెంచడానికి, ఎగదోయడానికి కారణం అవుతుంది. ఎలాంటి వ్యాఖ్యకు కానీ చర్యకు కాని దిగకపోవడమే మోడీ ప్రభుత్వ ముందున్న అత్యుత్తమ మార్గం. బంగ్లాదేశ్ అంతర్గత వ్యవహారాలపై తాత్కాలిక ప్రభుత్వంతో భారతదేశం మోడీ ప్రభుత్వం ఓపికతో కలిసి పనిచేయాలి. శాంతి స్థాపన, సాధారణ పరిస్థితి కోసం తీసుకునే అన్ని చర్యలకు మద్దతునివ్వాలి. న్యాయమైన స్వేచ్ఛాయుత ఎన్నికల ద్వారా ఒక ప్రజాస్వామిక వ్యవస్థ పునరుద్ధరణకు అన్ని చర్యలు తీసుకోవాలి.

(ఆగస్టు 7 'పీపుల్స్ డెమోక్రసీ' సంపాదకీయం)

సందర్భం

అవయవ దానంతో ఆయువు పోద్దాం!

మరణించిన తరువాత కూడా జీవించగలిగే దానమే అవయవ దానం. 1954లో విజయవంతమైన మొదటి అవయవ మార్పిడిని పురస్కరించుకుని అవయవ దాన ప్రాధాన్యతను గురించి అవగాహన కల్పించడానికి ప్రపంచ అవయవ దాన దినోత్సవం ప్రారంభించబడింది. అవయవ దానం, అవయవ మార్పిడి ఆవశ్యకతను ప్రజలందరికీ తెలియపరిచే విధంగా ఆగస్టు 13న ప్రపంచంలోని అనేక దేశాలు ప్రపంచ అవయవ దాన దినోత్సవాన్ని జరుపుకుంటున్నాయి. మన దేశం మాత్రం ఆగస్టు 3న అవయవ దాన కార్యక్రమాన్ని జరుపుకుంటుంది. భారతదేశంలో 1994 ఆగస్టు 3న విజయవంతంగా జరిగిన మొట్టమొదటి గుండె మార్పిడి శస్త్ర చికిత్స గుర్తుగా ఆగస్ట్ 3వ తేదీని జాతీయ అవయవ దాన దినోత్సవంగా మన దేశంలో జరుపుకుంటున్నాం. ఈ సంచలనాత్మక శస్త్రచికిత్సలో బ్రెయిన్ డెడ్ వ్యక్తి కుటుంబం దానం చేసిన గుండె మరొక వ్యక్తి జీవితాన్ని కాపాడింది. ఈ తేదీ భారతదేశ అవయవ మార్పిడి ప్రయాణంలో కీలక ఘట్టాన్ని సూచిస్తుంది.

అవయవ దాన ఆవశ్యకతను ప్రజలకు తెలియజేయడం, అవయవ దానం చేయడంపై ప్రజల్లో ఉన్న సందేహాలను తొలగించి అవయవ దానాన్ని మరింత ప్రోత్సహించడం, అవయవ దాతలకు కృతజ్ఞతలు చెప్పడమన్నది ఈ సందర్భం ముఖ్య ఉద్దేశ్యం.

డా॥ ఎం.వి. రమణయ్య

అవయవ దానం అనేది ప్రాణాలను రక్షించే ప్రక్రియ. ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ గణాంకాల ప్రకారం భారత దేశంలో దాదాపుగా మూడు లక్షల మంది అవయవ మార్పిడి కోసం ఎదురు చూస్తున్నారు. అవయవాల అందుబాటు, పెరుగుతున్న డిమాండ్‌కు అనుగుణంగా లేదు. ఫలితంగా ప్రతి రోజు 20 మంది రోగులు అవయవ మార్పిడి కోసం ఎదురు చూస్తూ మరణిస్తున్నారు.

మన దేశంలో 2013లో 4990 మందికి అవయవ మార్పిడి జరగ్గా, 2022లో ఈ సంఖ్య 15,561కి పెరిగింది. ఈ పదేళ్లలో అవయవ దానం రేటు నాలుగు రెట్లు పెరిగింది. అంచనాల ప్రకారం దేశంలో కోటి మందికి గాను 0.65 అవయవ దానాలు మాత్రమే జరుగుతున్నాయి. అత్యధిక జనాభా ఉన్న దేశాల జాబితాలో భారత్ రెండవ స్థానంలో ఉన్నప్పటికీ మన దేశంలో కేవలం 0.1 శాతం మంది మాత్రమే అవయవ దానం చేయడానికి నమోదు చేసుకున్నారు.

అవయవ దాతల సంఖ్య కూడా అవసరాలకు తగినంత లేదు. అవయవ దాతల సంఖ్య మరింతగా పెరగాల్సి ఉంది. అవయవ దానంపై లేనిపోని అపోహలు, మతపరమైన నమ్మకాలు, ఆచారాల వంటి వాటి కారణంగా చాలా మంది అవయవ దానానికి ముందుకు రావడం లేదు.

ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ 2019 లెక్కల ప్రకారం, సంవత్సరానికి 1.5 నుండి రెండు లక్షల మందికి కిడ్నీ మార్పిడి అవసరం అవుతుంది. కానీ దాదాపు 8,000 మంది మాత్రమే అందుకోగలుగుతున్నారు. అంటే నాలుగు శాతం మంది ప్రజలు మాత్రమే దీనిని పొందుతారు. అదే విధంగా ప్రతి సంవత్సరం 80,000 మంది రోగులకు కాలేయ మార్పిడి అవసరమవుతుంది. కేవలం 1,800 మంది మాత్రమే పొందగలుగు తున్నారు. సంవత్సరానికి సుమారు లక్ష మంది రోగులకు కంటి మార్పిడి అవసరమవుతుంది. అయితే సగం కంటే తక్కువ మంది మాత్రమే దీనిని పొందగలుగుతున్నారు. గుండె మార్పిడి చేయాల్సిన 10,000 మందిలో కేవలం 200 మంది మాత్రమే చేయించుకో గలుగుతున్నారు.



> **రోడ్డు ప్రమాదాల్లో ఎంతోమంది తీవ్రంగా గాయపడుతూ ఉంటారు. కొందరు మెదడు బాగా దెబ్బ తిని, పూర్తిగా స్పృహ కోల్పోయి, తిరిగి కోలుకోలేని స్థితిలోకి వెళ్లిపోతుంటారు. ఇలాంటి వారిలో గుండె, కాలేయం, కిడ్నీల వంటి అవయవాలు పని చేస్తుంటాయి కానీ వీటన్నింటినీ నడిపించే కీలక అవయవమైన మెదడు మాత్రం పనిచేయదు. దీనినే బ్రెయిన్ డెడ్ అంటారు. పక్షవాతం వంటి మెదడు సమస్యల బారినపడ్డవారిలోనూ ఇలాంటి స్థితి తలెత్తవచ్చు. ఈ దశలో ఉన్నవారి అవయవాలను సేకరించి, అవసరమైనవారికి అమర్చవచ్చు.**

అవయవ దానం చేస్తున్న వారిలో మహిళల సంఖ్యే ఎక్కువగా ఉంటోంది. ఇచ్చేవారిలో 80 శాతం ఆడవారు ఉంటున్నారు. తీసుకునేవారిలో 80 శాతం మగవాళ్లు కాగా, 15 శాతం మాత్రమే మహిళలు ఉంటున్నారు. ఇంటి పెద్దకు ఏం కాకూడదని భార్య..కొడుకు బతకాలని తల్లి..అన్న బాగుండాలని చెల్లి...ఇలా అయినవాళ్లను కాపాడుకునేందుకు మహిళలు ముందుకు వస్తున్నారు. మరోవైపు మగవారి నుంచి అవయవాలను తీసుకునేందుకు ఆడవాళ్లు ఒప్పుకోవడంలేదు. కుటుంబ భారం మోసేవాళ్లు ఆరోగ్యంగా ఉండాలనే ఆలోచనతో మహిళలు ఉండడమే ఇందుకు కారణం.

మరణించిన ఒక అవయవ దాత కళ్ళు, మూత్రపిండాలు, గుండె, కాలేయం, ఊపిరితిత్తులు, పాంక్రియాస్, పేగులు, చర్మాలను అంటే ఎనిమిది అవయవాలను దానం చేయవచ్చు. జీవించి ఉన్న వ్యక్తి మూత్రపిండం, కాలేయం నుంచి కొద్ది భాగాన్ని మాత్రమే దానం చేయవచ్చు. నేత్ర దానం చేయడం వల్ల ఇద్దరికి చూపు వస్తుంది. అలాగే మరణించిన వ్యక్తి చేసే అవయవ దానం ద్వారా 8 మందికి కొత్త జీవితాలను ప్రసాదించవచ్చు.

ప్రపంచ వ్యాప్తంగా మార్పిడి చేయబడిన అవయవాల స్థానంలో కిడ్నీ మొదటి స్థానంలో ఉండగా తరువాతి స్థానంలో కాలేయం ఆ తరువాత స్థానంలో గుండె ఉన్నాయి. అవయవ దాత శరీరం నుంచి గుండెను తీసిన తర్వాత దాన్ని 4 గంటల్లోగా అవసరమైన వారికి అమర్చాలి. ఊపిరితిత్తులు కూడా అంతే. అదే మూత్రపిండాలను శరీరం నుంచి వేరు చేసిన 30 గంటల్లోగా మార్పిడి చేయొచ్చు. కాలేయం, పాంక్రియాస్ 12 గంటల్లోగా మార్పిడి చేయాలి

అవయవ దానం చేసిన వారి త్యాగాన్ని గౌరవిస్తూ వారి అంత్యక్రియలను ప్రభుత్వ అధికారిక లాంఛనాలతో నిర్వహించ నున్నట్టు తమిళనాడు రాష్ట్ర ముఖ్యమంత్రి స్టాలిన్ ప్రకటించారు. మన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు కూడా అవయవదానానికి సంబంధించి మార్గదర్శకాలను విడుదల చేశారు. ఇది చాలా మంచి ఆలోచన. అవయవ, దేహ దానాన్ని ప్రచారం చేయడంలో దీని పాత్ర చెప్పుకోదగ్గది. ఒక వ్యక్తి చనిపోయినప్పుడు, అతని గుండె పని చేయడం మానేస్తుంది. ఇతర భాగాలు పనికి రాకుండా పోతాయి. బ్రెయిన్ డెడ్ అయిన వ్యక్తి నుంచి మాత్రమే అవయవాలు తొలగించవచ్చు. రోడ్డు ప్రమాదాల్లో ఎంతోమంది తీవ్రంగా గాయపడుతూ ఉంటారు. కొందరు మెదడు బాగా దెబ్బ తిని, పూర్తిగా స్పృహ కోల్పోయి, తిరిగి కోలుకోలేని స్థితిలోకి వెళ్లిపోతుంటారు. ఇలాంటి వారిలో గుండె, కాలేయం, కిడ్నీల వంటి అవయవాలు పని చేస్తుంటాయి కానీ వీటన్నింటినీ నడిపించే కీలక అవయవమైన మెదడు మాత్రం పనిచేయదు. దీనినే బ్రెయిన్ డెడ్ అంటారు. పక్షవాతం వంటి మెదడు సమస్యల బారినపడ్డ వారిలోనూ ఇలాంటి స్థితి తలెత్తవచ్చు. ఈ దశలో ఉన్నవారి అవయవాలను సేకరించి, అవసరమైనవారికి అమర్చవచ్చు.

భారతదేశంలో అవయవ దానం విషయంలో కుటుంబం పాత్ర చాలా ముఖ్యమైనది. అనేక పాశ్చాత్య దేశాలలో వయోజనుల అంగీకారాన్ని ప్రభుత్వం అమలు చేయగలదు. చనిపోయిన తర్వాత కూడా ప్రభుత్వం అమలు చేసే వీలుంటుంది. భారతదేశంలో కుటుంబానికి వదిలివేయబడుతుంది. దాత కార్డు ఉన్న వ్యక్తి బ్రెయిన్ డెడ్ అయిన సందర్భంలో అవయవాలను దానం చేయడానికి కుటుంబ సభ్యులు ఆమోదించాల్సి ఉంటుంది.

మానవ అవయవాల మార్పిడి చట్టం ప్రకారం బ్రెయిన్ డెడ్ అయిన కుటుంబ సభ్యుల అవయవాలను దానం చేసేందుకు తల్లిదండ్రులు, సోదరులు, జీవిత భాగస్వామి లాంటి వారి అనుమతి తప్పనిసరి. దేహ, అవయవ దానాన్ని నిర్ణయించుకున్న దాత తన కుటుంబ సభ్యులను ఒప్పించుకోవడం కూడా దాత బాధ్యతే. లేనిపక్షంలో దేహ, అవయవ దాన నిర్ణయం ఆచరణ ప్రశ్నార్థకమే. చనిపోయిన తర్వాత అవయవ దానం చేస్తే శరీరాన్ని ముక్కలు ముక్కలుగా కోసేస్తారని చాలామందిలో ఉన్న అభిప్రాయం. ఇది వాస్తవం కాదు. అవయవదానం చేసినప్పటికీ, పనికి వచ్చే అవయవాలను తొలగించి, అవసరంలో ఉన్నవారకి అమర్చిన తర్వాత దాత శరీరాన్ని వైద్యులు గౌరవంగా చూస్తారు. తగిన రీతిలో అంత్యక్రియలు నిర్వహించడానికి వీలుగా దానిని సిద్ధంచేసి, దాత బంధువులకు అప్పగిస్తారు.

అవయవ దానానికి వయసుతో నిమిత్తం లేదు. ఏ వయసులో ఉన్నవారైనా అవయవ దానం చేయవచ్చు. ఇప్పటి వరకు ఉన్న రికార్డుల ప్రకారం 93 ఏళ్ల అమెరికన్ పౌరుడు మరణానంతరం అవయవదానం చేశాడు. సజీవ అవయవ దానానికి 18 ఏళ్లు నిండి ఉండాలి. 18 సంవత్సరాల లోపు వారు అవయవ దానం చేయదలిస్తే తప్పక కుటుంబ సభ్యుల అనుమతి అవసరం.

అవయవ దానంతోపాటు శరీర దానం కూడా చాలా ముఖ్యమైనది. శరీర నిర్మాణ శాస్త్రం, శరీర నిర్మాణం, అది ఎలా పని చేస్తుందనే అధ్యయనం గురించి విద్యార్థులకు బోధించడానికి మృత దేహాలను ఉపయోగిస్తారు. ప్రాణాలను రక్షించే శస్త్ర చికిత్సా విధానాలను అభివృద్ధి చేయడంలో పరిశోధనా వైద్యులు కూడా శవాలను ఉపయోగిస్తారు. స్వచ్ఛంద దేహ దానాల ద్వారా, అలాగే క్లెయిమ్ చేయని మృత దేహాలను పోలీసుల నుండి స్వీకరిస్తారు. ఈ దేహ దానాలు వైద్య విద్యార్థులకు ఎంతో అవసరం.

జ్యూరిస్ట్ లీలా సేథ్, సిపియం నాయకుడు, పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి జ్యోతి బసు మొదలుకొని ఇటీవల మరణించిన పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి బుద్ధదేవ్ భట్టాచార్య, లోక్‌సభ స్పీకర్ సోమనాథ్ ఛటర్జీ లాంటి అనేకమంది ప్రముఖులు వైద్య పరిశోధనల కోసం తమ శరీరాన్ని దానం చేశారు.

శరీర దానం చేయదలిచినప్పుడు మృతదేహాన్ని వీలైనంత త్వరగా డిపార్ట్‌మెంట్‌కు పంపాలి. మరణం జరిగిన 6-8 గంటల లోపు శరీరం అనాటమీ డిపార్ట్‌మెంట్‌కు చేరుకోవాలి. ఎందుకంటే చనిపోయిన వెంటనే శరీరంలో కుళ్ళిపోయే ప్రక్రియ ప్రారంభమవుతుంది. ఆలస్యమైతే మృతదేహాన్ని ఫ్రీజర్ బాక్స్‌లో భద్రపరచాలి. దేహ సమర్పణకు కొన్ని పరిమితులు ఉన్నాయి. కోవిడ్-19, ఎయిడ్స్, హెపటైటిస్ బి, హెపటైటిస్ సి, క్షయ వ్యాధి వున్నా, శరీరం బాగా కుళ్ళిపోయినా, మరణించిన వారి తదుపరి బంధువుల నుండి అభ్యంతరం లాంటివి ఉన్నా దేహ సమర్పణకు వీలుపడదు.

రక్తదానంతో ప్రాణాలను కాపాడవచ్చు. బ్రెయిన్ డెడ్ అయినప్పుడు 'అవయవ దానం'తో అభాగ్యులను ఆదుకోవచ్చు. మరణించిన పిదప నేత్ర దానంతో అంధులకు చూపునివ్వవచ్చు. దేహ దానంతో వైద్య విద్యార్థుల జ్ఞాన సముపార్జనకు సహకరించవచ్చు.

(వ్యాసకర్త ప్రజారోగ్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు)

జనవాక్యం

అన్యాయపు శిక్ష

ఏడాదిన్నర కాలంగా మద్యం విధానంపై కేసులో జైల్లో ఉన్న ఢిల్లీ మాజీ ఉప ముఖ్య మంత్రి సిసోడియాకు సుప్రీం బెయిల్ మంజూరు చేసి ఊరట నిచ్చింది. కింది కోర్టులు రక్షణాత్మక వైఖరితో సేఫ్ గేమ్ ఆడుతూ, బెయిల్ ఇవ్వకుండా ఆయన స్వేచ్ఛ హక్కుని కాలరాయడాన్ని తప్పు పట్టింది. ఎందుకంటే న్యాయ సూత్రాల ప్రకారం బెయిల్ అన్నది నిందితుడి సహజ హక్కు. జైలు తప్పనిసరి సమయాల్లోనే అవసరం. తప్పు చేశాడని రుజువు కాకముందే శిక్షించడం అన్యాయం. ఒకవేళ ఆయన నిరపరాధి అయితే, చేయని నేరానికి, శిక్ష అనుభవించాల్సి రావడం ఎంత వేదనా భరితం? దర్యాప్తు సంస్థల నిష్పక్ష పాత ధోరణిపై, అధికార పీఠాలతో వాటి దగ్గరతనంపై అనుమానాలు వున్నప్పుడు న్యాయ ప్రక్రియ మరింత లోప రహితంగా ఉండాలి. నిందితుడి వైపు నుండి ముందు ఆలోచించాలి. అయితే ఇలా విచారణ ఖైదీలకు న్యాయ వ్యవస్థ అనుమతించిన బెయిల్ హక్కు దూరం కావడం అరుదైన విషయం కాదు. జాతీయ నేర గణాంకాల నివేదిక ప్రకారం గత సంవత్సరం జైళ్లల్లో మగ్గుతున్న విచారణ ఖైదీలు నాలుగు లక్షల ముప్పయి వేల మంది. పూచీకత్తులకు ధనం లేక, సహాయం లేక ముద్దాయిలుగా ముద్ర పడక ముందే, ఆ నేరానికి తమకు పడగల శిక్షకన్నా ఎక్కువ శిక్షకు గురయ్యారు. సమాజంలో పలుకుబడి, అధికారం ఉన్న సిసోడియా లాంటి వారికే, అదీ అన్ని వనరులతో పోరాడితేనే, అందాల్సిన న్యాయం ఏడాదిన్నరకి అందితే, ఇక ఏ దిక్కూ లేని వారి సంగతేమిటి?

- డా.డి.వి.జి. శంకరరావు,
మాజీ ఎంపీ, పార్వతీపురం,
విజయనగరం.

డ్రగ్స్ కేసులో గుంటూరు యువకుడి అరెస్టు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

డ్రగ్స్ సరఫరా కేసులో గుంటూరుకు చెందిన రావి మస్తాన్ సాయిని విజయవాడ ఎస్ఒటి పోలీసులు సోమవారం అరెస్టు చేశారు. డ్రగ్స్ కేసుకు సంబంధించి జూన్ 3వ తేదీన విజయవాడ పశ్చిమ ఎస్ఒటి పోలీసుల నమోదు చేసిన కేసులో ఇప్పటికే నలుగురిని అరెస్టు చేసి కోర్టుకు తరలించారు. ఈ కేసుల నిందితుడుగా ఉన్న సాయిని గుంటూరులో అరెస్టు చేశారు. ఢిల్లీ నుంచి డ్రగ్స్ తీసుకువస్తూ రైల్వే స్టేషన్‌లో పట్టుబడిన నలుగురు నిందితులు యనమల గోపి చంద్, షేక్ ఖాజా మొహిద్దీన్, యద్ద క్రాంతి కిరణ్, షేక్ నాగూర్ షరీఫ్‌లు ఇప్పటికే అరెస్టు చేశారు. వారు ఇచ్చిన సమాచారంతో గుంటూరులో రావి సాయిమస్తాన్ రావును అరెస్టు చేసి విచారణ చేపట్టారు. నిందితుడ్ని కోర్టులో హాజరు పరిస్తునట్లు ఎస్ఒటి అధికారి ఎస్ శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఈ కేసులో సాయి మస్తాన్ రావు కేసులో నిందితుడిగా ఉన్నారని తెలిపారు. డ్రగ్స్ సరఫరా కేసులో మస్తాన్‌రావు ఫోన్‌లో 800 మంది మహిళల వివరాలు, అసభ్యకరమైన వీడియోలు ఉన్నట్లు అధికారులు కనుగొన్నారు. బెడ్‌రూమ్‌లలో కెమెరాలు ఫిక్స్ చేసి యువతులను బ్లాక్ మెయిల్ చేశారనే ఆరోపణలు ఉన్నాయి. హీరో రాజ్‌తరుణ్ ప్రియురాలు లావణ్యకూ డ్రగ్స్ సరఫరా చేసి, బ్లాక్ మెయిల్ చేసిన వ్యవహారంతో గుంటూరుకు చెందిన మస్తాన్‌రావు గట్టు రట్టయింది.

ఉక్కు ఊపిరి తీయాలనుకోవడం దుర్మార్గం

- పరిరక్షణ పోరాట కమిటీ నాయకులు

ప్రజాశక్తి - ఉక్కునగరం (విశాఖపట్నం)

రాష్ట్రాభివృద్ధిలో కీలకపాత్ర వహించడమే కాకుండా లక్షలాది మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తోన్న వైజాగ్ స్టీల్‌ప్లాంట్ ఊపిరి తీసేందుకు కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కుట్రలు పన్నడం దుర్మార్గమని విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ చైర్మన్లు మంత్రి రాజశేఖర్, డి.ఆదినారాయణ అన్నారు. స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా కూర్మన్నపాలెం కూడలిలో జరుగుతున్న రిలే నిరాహార దీక్షలు సోమవారానికి 1278వ రోజుకు చేరుకున్నాయి. దీక్షల్లో ఐఎన్‌టియుసి కార్యకర్తలు, ఉక్కు కార్మికులు కూర్చున్నారు. వారినుద్దేశించి నాయకులు మాట్లాడుతూ...విశాఖ ఉక్కును కాపాడలేని పాలకులు చరిత్ర హీనులుగా మిగిలిపోతారని విమర్శించారు. యాజమాన్యం తీరుతో కార్మికులు అనేక ఆర్థిక ప్రయోజనాలు కోల్పోయారని, సకాలంలో వేతనాలు అందడం లేదని అన్నారు. లాభాల్లో ఉన్న కర్మాగారాన్ని ఎన్‌డిఎ ప్రభుత్వం నష్టాలకు నెట్టేయడం శోచనీయమన్నారు. దీక్షల్లో కె.రమణ, దిండు మోహన్, జివి.సుబ్బయ్య, కర్రి గోవిందరాజు, పెంట అప్పారావు, పులి చంద్రశేఖరరావు, డి.శ్రీనివాస్, నేలతేటి రాజు, ఎస్‌సి నాయుడు పాల్గొన్నారు.

వేలం వాయిదా ప్రకటన

ది గాంధి కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు లిమిటెడ్, నెం.H948, మ్యూజియం రోడ్డు, గవర్నర్‌పేట, విజయవాడ
ఫోన్: 0866-2433379, 2411555, 9247818008

బ్యాంకునకు బాలెపల్లి దుర్గ, భర్త: గోవింద రావు వారి లోను నెం. 042213003818 పాయకాపురం పాత రాజీవ్ నగర్, మున్సిపాలిటి స్కూల్ దగ్గర, డోర్ నెం. 77-228-20, నందు గత స్థిరాస్తులకు బకాయి వసూలుకై ది.16-07-2024 న ప్రచురించిన వేలము ప్రకటనను అనుసరించి ది. 18-8-2024 న నిర్వహించ వలసిన వేలము ది.19-8-2024 నకు వాయిదా వేయబడినది.

సం/- ఆథరైజ్డ్ ఆఫీసర్

కృష్ణానదికి మళ్లీ హారతులు

- పవిత్ర సంగమం వద్ద పున: ప్రారంభం
- దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి

సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, చిత్రంలో మంత్రి కొలుసు పార్థసారధి తదితరులు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

కృష్ణ, గోదావరి నదులు కలిసే పవిత్రసంగమం (ఇబ్రహీంపట్నంలోని ఫెర్రీ) వద్ద కృష్ణ నదికి హారతులు ఇచ్చే కార్యక్రమాన్ని మళ్లీ ప్రారంభించనున్నట్లు రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తెలిపారు. ఈ ఆంశం పై ఏర్పాటు చేసిన మంత్రివర్గ ఉపసంఘం సచివాలయంలో సోమవారం ఆనం అధ్యక్షతన సమావేశమైంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని నిలిపి వేసిందన్నారు. హారతి ఇచ్చే కార్యక్రమాన్ని ఒక పవిత్ర ఆధ్యాత్మిక కార్యక్రమంగా నిర్వహిస్తామని చెప్పారు. ఫెర్రీ వద్ద కనీస మౌలిక సదుపాయాలైన రహదార్లు, విద్యుత్తు, బస్సు, రవాణా, పారిశుధ్య నిర్వహణ వంటి సదుపాయాలను పూర్తి స్థాయిలో పునరుద్ధరించేందుకు సంబంధిత శాఖల అధికారులు యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలన్నారు. ఇందుకోసం ఎన్‌టిఆర్ జిల్లా యంత్రాంగం, జలవనరులు, సిఆర్‌డిఎ, దేవాదాయశాఖ, దుర్గామల్లేశ్వరస్వామి దేవస్థానం, పోలీస్, ట్రాన్స్‌కో, మునిసిపల్ శాఖల అధికారులు సమన్వయం చేసుకోవాలని చెప్పారు. రాజమహేంద్రవరంలో గోదావరి హారతి ప్రస్తుతం కొనసాగుతోందని, దానిని మరింత పటిష్టంగా నిర్వహించేందుకు కూడా త్వరలో చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. ఐ అండ్ పిఆర్ మంత్రి కొలుసు పార్థసారధి మాట్లాడుతూ పవిత్ర సంగమం వద్ద టిటిడి లేదా దేవాదాయశాఖ ఆధ్వర్యంలో ఒక దేవాలయాన్ని ఏర్పాటు చేయడంతోపాటు ఆ ప్రాంతాన్ని రాష్ట్రానికే ఒక ప్రముఖ పర్యాటక, ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చి దిద్దాల్సిన అవసరం ఉందన్నారు. పర్యాటకశాఖ ఆధ్వర్యంలో కృష్ణానది పరివాహక ప్రాంతంలోని ప్రముఖ పుణ్య క్షేత్రాలకు ప్రత్యేక ప్యాకేజీ టూర్లు ఏర్పాట్లు చేయాల్సిన అవసరం ఉందని మంత్రి తెలిపారు. దేవాదాయశాఖ కమిషనరు ఎస్.సత్యనారాయణ మాట్లాడుతూ 2016 నుంచి పవిత్ర సంగమం వద్ద హారతి నిర్వహించేవారని, కోవిడ్ అనంతరం నిర్వహించలేదని తెలిపారు. దుర్గామల్లేశ్వరస్వామి దేవస్థానం వద్ద ప్రతిరోజూ నిత్య జలహారతిని దేవస్థానం నిర్వహిస్తోందని తెలిపారు. ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ జి.సృజన మాట్లాడుతూ ఇప్పటికే పవిత్ర సంగమం ఇబ్రహీంపట్నం ఫెర్రీ వద్ద జంగిల్ క్లియరెన్స్ పనులను చేపట్టినట్లు చెప్పారు. దుర్గామల్లేశ్వరస్వామి దేవస్థానం ఇఓ కెఎస్ రామారావు మాట్లాడుతూ హారతి నిర్వహణకు 6 ఫంట్లు, 13 మంది అర్చకులు, వారికి సహాయకులుగా మరో 20 మంది సిబ్బంది అవసరం ఉందన్నారు. ఈ సమావేశంలో పోలీస్, సిఆర్‌డిఎ, ఎపి ట్రాన్స్‌కో, ఐ అండ్ పిఆర్, అగ్నిమాపక, మునిసిపల్, పర్యాటకశాఖ అధికారులు పాల్గొన్నారు.

ఫారెస్ట్ బీట్ అధికారి దాష్టీకం

- అడవిలో ఆవులు మేపొద్దంటూ సిబ్బందితో కలసి దాడి
- అధికారిపై చర్యలు తీసుకోవాలని గిరిజన సంఘం డిమాండ్

ప్రజాశక్తి - కొత్తపల్లి

నంద్యాల జిల్లా కొత్తపల్లి మండలం ముసలిమడుగు గ్రామ సమీపంలో ఉన్న నల్లమల్ల అడవిలో ఆవులు మేపుకుంటున్న పెంపకందారుడిపై ఫారెస్ట్ బీట్ అధికారి దాష్టీకాన్ని ప్రదర్శించిన ఘటన సోమవారం చోటు చేసుకుంది. అడవిలో ఆవులు మేపొద్దంటూ సిబ్బందితో కలసి ఆవుల యజమానిపై విచక్షణా రహితంగా దాడి చేసి గాయపరిచాడు. బాధితుడి వివరాల మేరకు...కొత్తపల్లి మండలం ముసలిమడుగు గ్రామానికి చెందిన జంగిలి చంద్రయ్య ఆవులు మేపుకుంటూ జీవనం సాగించే వాడు. వర్షాకాలం కావడంతో కృష్ణానది పరివాహక ప్రాంతమంత శ్రీశైలం వెనుక జలాలతో నిండిపోయింది. ఆవులు మేపేందుకు పచ్చిక బయళ్లు లేవు. జంగలి చంద్రయ్య తన ఆవులను గ్రామశివారులోని నల్లమల అటవీ ప్రాంతమైన దోవకుంట, గార్లదిన్నె పరిసర ప్రాంతాలలో ఆవులను మేపుకొంటున్నాడు. అటువైపుగా వెలుతున్న ఫారెస్ట్ బీట్ అధికారి పాములేటి తన సిబ్బందితో కలిసి అడవిలో ఆవులను ఏలా మేపుతావురా? అంటూ తీవ్ర దుర్భాషలాడుతూ కాళ్లు, చేతులపై విచక్షణా రహితంగా కొట్టడంతో తీవ్రంగా గాయపడ్డాడు. 'సార్ ఎందుకు కొడుతున్నారు. ఆవులను తోలుకొనిపోతాను. అన్నా వినకుండా కర్రలతో దాడిచేశారు' అని బాధిత జంగలి చంద్రయ్య ఆవేదన వ్యక్తం చేశాడు. అయితే ప్రతి ఏటా కృష్ణానదిలో నీరు వచ్చి చేరినప్పుడు ఆవులను మేపడం కోసం అడవికి వెళ్లేందుకు ఆటవీశాఖ అధికారులు రూ.15 వేలు కట్టించుకొనే వారని బాధితుడు చంద్రయ్య వాపోయారు. డబ్బులు దండుకొని మరి తనపై కనికరం లేకుండా దాడి చేయడంపై ఆవేదన వ్యక్తం చేశాడు. తనపై దాడిచేసిన అటవీశాఖ బీట్ అధికారి పాములేటిపై చర్యలు తీసుకోవాలని, అమాయకులైన ఆవుల యజమానుల వద్ద డబ్బులు వసూళ్లు చేసిందే గాక వారిపై అటవీ శాఖ అధికారులు ఎలా దాడులకు పాల్పడతారని గిరిజన సంఘాలు నాయకులు మండిపడ్డారు. ఉన్నతాధికారులు తక్షణమే చర్యలు తీసుకొని బీట్ అధికారిని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనను నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య దృష్టికి తీసుకెళ్లగా సంబంధిత ఉన్నతాధికారులతో చర్చించి అధికారిపై చర్యలు తీసుకునేలా కృషి చేస్తామన్నారు.

వివిఆర్ పేటలో గజరాజుల తిష్ట

- మొక్కజొన్న, చెరకు, వరి పంటలు ధ్వంసం

ప్రజాశక్తి- వంగర (విజయనగరం జిల్లా)

విజయనగరం జిల్లా వంగర మండలంలోని వివిఆర్ పేట పొలాల్లోకి ఈ నెల 11న ప్రవేశించిన గజరాజుల గుంపు అక్కడే తిష్ట వేసింది. సమీప ప్రాంతంలో సంచరిస్తూ మొక్కజొన్న, చెరకు వరి పంటలను ధ్వంసం చేస్తున్నాయని గ్రామ రైతులు పట్టా శ్రీధర్, పూడి అప్పలనాయుడు, కోట్ల భగవాన్, కోట్ల ఉమా, వేగిరెడ్డి తవిటి నాయుడు, పట్టా చిన్న, రమేష్ సింహాచలం తదితరులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గజరాజులు సంచరించేందుకు ఈ ప్రాంతం అనుకూలంగా ఉండటంతో పాటు, ఈ గుంపులో ఒక ఏనుగు మరొక గున్న ఏనుగు పిల్లకు జన్మనివ్వడంతో గజరాజులు ఈ ప్రాంతంలో మరికొద్ది రోజులు ఉండే అవకాశం ఉందని రైతులు చెబుతున్నారు. దీనివల్ల పంటలకు భారీగా నష్టం జరిగే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గజరాజులు సంచరిస్తున్న ప్రాంతంలో చెరకు, మొక్కజొన్న తోటలు ఉండడంతో, గజరాజులు సోమవారం కొంత సమయం పూర్తిగా కనిపించకపోవడంతో అటవీ శాఖ రేంజ్ అధికారి మణికంఠేశ్, బీట్ అధికారి స్వప్న డ్రోన్ కెమెరాతో గజరాజుల కదిలికలను పరిశీలించినట్లు విఆర్ఒ పట్టాభి తెలిపారు. గజరాజులను చూసేందుకు పెద్ద సంఖ్యలో ప్రజలు తరలి రావడంతో వంగర ఎస్ఐ వైవి జనార్ధన్ ఆ ప్రాంతానికి చేరుకుని పోలీసు సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు.

ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్‌లో ఎయుకు ఏడోస్థానం

- టాప్-50లో నాగార్జున, శ్రీవెంకటేశ్వర
- ఓవరాల్‌లో కెఎల్‌యుకు 22వ స్థానం

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

నేషనల్ ఇన్‌స్టిట్యూషనల్ ర్యాంకింగ్ ఫ్రేమ్ వర్క్ (ఎన్ఐఆర్ఎఫ్)లో విశాఖపట్నంలోని ఆంధ్రా యూనివర్సిటీ(ఎయు)కి 7వ స్థానం దక్కింది. రాష్ట్రప్రభుత్వ ఆధ్వర్యంలో నడుస్తున్న యూనివర్సిటీల విభాగంలో 65.96 పాయింట్లతో ఎయు 7వ స్థానం పొందింది. గుంటూరులో ఉన్న ఆచార్య నాగార్జున యూనివర్సిటీ(ఎఎన్‌యు) 58.28 పాయింట్లతో 20వ స్థానం, తిరుపతిలోని శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ 51.04 పాయింట్లతో 39వ స్థానాలు పొందాయి. ఓవరాల్ కేటగిరీలో గుంటూరులో ఉన్న కెఎల్ యూనివర్సిటీ 57.98 పాయింట్లతో రాష్ట్రం నుంచి 22వ స్థానం సాధించింది. ఇదే విభాగంలో ఆంధ్రా యూనివర్సిటీ 57.67 పాయింట్లతో 25వ స్థానం, 50.06 పాయింట్లతో ఎఎన్‌యు 59వ స్థానం, గుంటూరులోని విజ్ఞాన్స్ ఫౌండేషన్ యూనివర్సిటీ 48.45 పాయింట్లతో 72వ స్థానం, శ్రీవెంకటేశ్వర యూనివర్సిటీ 46.65 పాయింట్లతో 87వ స్థానం పొందాయి. ఇంజనీరింగ్ విభాగంలో కెఎల్‌యు 58.24 పాయింట్లతో 35వ స్థానం పొందింది. తిరుపతిలోని ఐఐటి 50.58 పాయింట్లతో 61వ స్థానం, 45.60 పాయింట్లతో ఎయు ఇంజనీరింగ్ కళాశాల 90వ స్థానం, విజ్ఞాన్స్ ఫౌండేషన్ 45.43 పాయింట్లతో 91వ స్థానంలో నిలిచాయి.

ఫార్మసీలో

ఫార్మసీ కళాశాలల విభాగంలో ఎయు కళాశాల 56.11 పాయింట్లతో 34వ స్థానం, విశాఖపట్నంలోని గాంధీ కళాశాల 51.03 పాయింట్లతో 48వ స్థానంలో నిలిచాయి. శ్రీ పద్మావతి మహిళ యూనివర్సిటీ కళాశాల 46.63 పాయింట్లతో 60వ స్థానంలో, 46.10 పాయింట్లతో నాగార్జున యూనివర్సిటీ కళాశాల 63వ స్థానం, 42.77 పాయింట్లతో శ్రీ వెంకటేశ్వర ఫార్మాసి కళాశాల 79వ స్థానం, 40.72 పాయింట్లతో భీమవరంలోని శ్రీ విష్ణు కళాశాల 92వ స్థానంలో నిలిచాయి.

మేనేజ్‌మెంట్ కళాశాలల విభాగంలో విశాఖ లోని ఐఐఎం 26వ స్థానంలో, కెఎల్‌యు 79వ స్థానంలో, క్రియ యూనివర్సిటీ 99వ స్థానాలు పొందాయి.

లా కళాశాలల్లో...

లా కళాశాలల విభాగంలో విశాఖలోని బిఆర్ అంబేద్కర్ కళాశాల 16వ స్థానం, గాంధీ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ వేనేజ్‌మెంట్ 37వ స్థానంలో, దామోదరం సంజీవయ్య జాతీయ లా యూనివర్సిటీ 39వ స్థానంలో నిలిచాయి.

అగ్రికల్చర్ విభాగంలో గుంటూరులోని ఆచార్య ఎన్‌జి రంగా అగ్రికల్చర్ యూనివర్సిటీ 26వ స్థానంలో, తిరుపతిలోని శ్రీ వెంకటేశ్వర వెటర్నరీ యూనివర్సిటీ 33వ స్థానంలో నిలిచాయి. ఆర్కిటెక్చర్ విభాగంలో విజయవాడలోని స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ అర్కిటెక్చర్ కళాశాల 16వ స్థానం, విశాఖలోని గాంధీ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ వేనేజ్‌మెంట్ 39వ స్థానాల్లో నిలిచాయి. మెడికల్, డెంటల్, రీసెర్చ్, స్కిల్, ఇన్నోవేషన్, డిగ్రీ కళాశాల విభాగాల్లో రాష్ట్రానికి చెందిన యూనివర్సిటీ, కళాశాల ఒక్కటి కూడా లేదు.

విపత్తు ప్రాంతంలో సిబ్బంది గాలింపు చర్యలు

వయనాడ్‌లో కొనసాగుతున్న గాలింపు చర్యలు

- డాక్యుమెంట్లు, సర్టిఫికెట్ల అందజేతకు శిబిరాలు

తిరువనంతపురం : వయనాడ్ కొండచరియలు విరిగిపడిన విపత్తు ప్రాంతంలో సోమవారం కూడా గాలింపు చర్యలు కొనసాగాయి. ఇంకా ఆచూకీ తెలియనివారి కోసం ఈ గాలింపు కొనసాగింది. ఎన్‌డిఆర్ఎఫ్, పోలీసు, ఫైర్, రెస్క్యూ సర్వీసెస్, సివిల్ డిఫెన్స్ ఫోర్స్, ఫారెస్టు డిపార్ట్‌మెంట్, వాలంటీర్లతో కూడిన బృందం ఈ గాలింపు చర్యల్లో పాల్గొంది. ఆదివారం భారీ వర్షం కురిసిన కారణంగా ముండక్కై, చూరల్‌మల ప్రాంతాల్లో ఈ గాలింపు చర్యలను నిలిపివేశారు.

డాక్యుమెంట్లు, సర్టిఫికెట్ల కోసం ప్రత్యేక డ్రైవ్

కొండచరియలు విరిగిపడిన ప్రాంతంలో సర్వం కోల్పోయి, ప్రాణాలతో బయటపడిన వారు అధికారిక డాక్యుమెంట్లు తిరిగి పొందేందుకు ప్రత్యేక డ్రైవ్‌ను సోమవారం ప్రారంభించారు. స్థానిక స్వపరిపాలన శాఖ, జిల్లా పరిపాలన, రాష్ట్ర ఐటి మిషన్ సంయుక్తంగా నిర్వహిస్తున్న ఈ సర్టిఫికెట్, డాక్యుమెంట్ రిట్రీవల్ డ్రైవ్ ప్రత్యేక శిబిరాలను మెప్పాడిలోని ఎంపిక చేసిన పాఠశాలల్లో నిర్వహించారు. కొండచరియలు విరిగిపడిన ప్రమాదంలో సర్వం కోల్పోయిన బాధితులు తాము పోగొట్టుకున్న డాక్యుమెంట్లు, సర్టిఫికెట్లు తిరిగిపొందేందుకు శిబిరాలను ఏర్పాటు చేస్తున్నట్లు వయనాడ్ జిల్లా కలెక్టర్ సోషల్ మీడియాలో తెలిపారు.

నిర్వహణా లోపమే ప్రాజెక్టులకు శాపం

- నిధుల కొరతపేరుతో చేతులెత్తేస్తున్న అధికారులు
- వరుసగా జరుగుతున్న ప్రమాదాలు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలోని రాయలసీమ జిల్లాల్లో సాగునీటికి, తాగునీటికి కీలకమైన ప్రాజెక్టు తుంగభద్ర డ్యామ్ భద్రత ప్రమాదంలో పడటం రైతులను ఆందోళనకు గురిచేస్తోంది. రాష్ట్రంలో కీలకమైన ప్రాజెక్టులు నిర్వహణాలోపంతో దెబ్బతింటున్న తీరు చర్చనీయాంశం అయ్యింది. ప్రాజెక్టుల నిర్వహణకు సంబంధించిన నిధులు ఇవ్వడంలో ప్రభుత్వాల నిర్లక్ష్యం ప్రాజెక్టుల భద్రతపై ప్రతికూల ప్రభావం చూపుతోంది. గత ఐదేళ్ల కాలంలో రాష్ట్రంలోని కీలకమైన పులిచింతల ప్రాజెక్టు, గుండ్లకమ్మ ప్రాజెక్టు, అన్నమయ్య ప్రాజెక్టులు దెబ్బతినగా ఇటీవల కాలంలో ఏలూరు జిల్లాలోని 22 గ్రామాలకు సాగు, తాగునీటిని అందించే తెలంగాణాలోని పెద్దవాగు ప్రాజెక్టు కొట్టుకుపోయింది. ప్రస్తుతం రాయలసీమ జిల్లాలు అయిన అనంతపురం, కర్నూలు, కడప, నంద్యాల జిల్లాలకు సాగుతాగునీటిని అందించే తుంగభద్ర డ్యామ్ గేట్ కొట్టుకు పోవడం ఆందోళన కలిగిస్తోంది.

కొత్త ప్రాజెక్టులపై వున్న దృష్టి పాత ప్రాజెక్టుల నిర్వహణపై లేకపోవడంతో గేట్లకు, హైడ్రాలిక్‌లకు, రోప్‌లకు కనీసంగా గ్రీస్‌కూడా పూసే పరిస్థితి లేకపోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయని ఇంజినీర్లు చెబుతున్నారు. కేవలం నిర్వహణకు సంబంధించిన నిధులు లేక, గేటుకు గ్రీస్ కూడా పూయకపోవడంతో 2020 సెప్టంబర్‌లో పులిచింతల ప్రాజెక్టులోని 16వ గేట్ హైడ్రాలిక్ సిస్టం దెబ్బతిని గేటు కొట్టుకు పోయింది. రాష్ట్రంలో సంచలనం సృష్టించిన ఈ ఘటనతో ప్రాజెక్టుల నిర్వహణకు నిధులు కేటాయించడంతో పాటు పర్యవేక్షణ పెరుగుతుందని ఆశించిన రైతాంగానికి నిరాశే ఎదురైంది. 2021లో అన్నమయ్య ప్రాజెక్టు ధ్వంసమైంది. పోతిరెడ్డిపాడు హెడ్‌రెగ్యులేటర్ 10వ గేట్‌కు చెందిన రోప్ తెగిపోయింది. గుండ్లకమ్మ రిజర్వాయర్‌ది అదే పరిస్థితి. ప్రకాశం జిల్లాలో 80వేల ఎకరాలకు సాగునీరు, తాగునీరు అందించే లక్ష్యంతో 3.87 టిఎంసిల సామర్థ్యంతో గుండ్లకమ్మ నదిపై చేపట్టిన కందుల ఓబులరెడ్డి గుండ్లకమ్మ రిజర్వాయర్ గేట్ల నిర్వహణ కోసం అధికారులు ప్రతిపాదనలు పంపినా ప్రభుత్వం అందుకు తగ్గ నిధులను ఇవ్వకపోవడంతో మూడవ గేట్ ధ్వంసం అయ్యింది.దీంతో ప్రాజెక్టులోని నీరంతా సముద్రం పాలై ఖరీఫ్‌కు సాగుకు నీరివ్వలేని పరిస్థితి నెలకొంది. ఽఅన్నమయ్య జిల్లాలోని పింఛా ప్రాజెక్టుది కూడా ఇదే దుస్థితి. 2019లో ప్రకాశం బ్యారేజి నిర్వహణా లోపంతో గేట్‌కు నాటుపడవ అడ్డం పడి నీరంతా దిగువకు పోయింది. ప్రకాశం బ్యారేజీ కూడా రిజర్వాయర్ అయ్యుంటే పరిస్థితి ఏంటనేది నాడు చర్చనీయాంశం అయ్యింది. తెలంగాణా ప్రభుత్వానికి పెద్దవాగు ప్రాజెక్టు నిర్వహణకు, కర్నాటకలోని తుంగభద్ర బోర్డుకు నిర్వహణా నిదులు చెల్లించడంలో ప్రభుత్వాలు నిర్లక్ష్యం కారణంగానే ఈ ప్రాజెక్టుల్లో ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని ఇంజనీర్లు చెబుతున్నారు. అలాగే రాష్ట్రంలోని బహుళార్థక ప్రాజెక్టు అయిన శ్రీశైలం ప్రాజెక్టు నిర్వహణ పట్ల కూడా ప్రభుత్వాలు పూర్తిగా నిర్లక్ష్యంగా వున్నాయి. కృష్ణానదికి 2009లో వచ్చిన వరదలతో శ్రీశైలంప్రాజెక్టు ముందువున్న ప్లంజ్‌పూల్ పూర్తిగా దెబ్బతింది. ప్లంజ్‌పూల్‌కు మరమ్మతులు చేయాలని కేంద్రానికి చెందిన డ్యామ్ సేఫ్టీ అధికారులు 2019 నుండి పలు పర్యాయాలు నివేదికలను ఇచ్చినా రెండు తెలుగురాష్ట్రాల ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదు.

అమరావతి బ్రాండింగ్‌తో ఐపిఎల్ టీమ్

- రాష్ట్రాన్ని స్పోర్ట్స్ హబ్‌గా మారుస్తాం
- మంత్రి మండిపల్లి రామ్‌ప్రసాద్‌రెడ్డి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రానున్న ఐదేళ్లలో అమరావతి బ్రాండింగ్‌తో ఐపిఎల్ క్రికెట్ టీమ్‌ను ప్రమోట్ చేస్తామని రాష్ట్ర యువజన, క్రీడలు, రవాణాశాఖ మంత్రి మండిపల్లి రామ్‌ప్రసాద్‌రెడ్డి తెలిపారు. గత ఐదేళ్ల కాలంలో రాష్ట్రంలో క్రీడా వ్యవస్థను మొత్తం ధ్వంసం చేశారని, నూతన పాలసీని తెచ్చి రాష్ట్రాన్ని స్పోర్ట్స్ హబ్‌గా మారుస్తామని అన్నారు. విజయవాడలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో శాప్ ఎమ్‌డి గిరీశాతో కలిసి రాష్ట్రంలోని క్రీడల పరిస్థితిపై సోమవారం ఆయన సమీక్షించారు. అనంతరం మంత్రి రామ్‌ప్రసాద్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. గత ప్రభుత్వం క్రీడాకారులను ప్రోత్సహించలేదన్నారు. తమ ప్రభుత్వం గ్రామ స్థాయి నుండి ప్రతిభగల క్రీడాకారులను గుర్తించి వెలుగులోకి తీసుకొచ్చేందుకు చర్యలు తీసుకుంటుందని తెలిపారు. క్రీడా మైదానాలు, స్టేడియాల నిర్మాణాలకు కూడా ప్రాధాన్యత ఇస్తామన్నారు. రాష్ట్రంలో క్రీడా సర్టిఫికెట్ల కుంభకోణంపై విచారణ జరుపుతామని అన్నారు. గత ప్రభుత్వం చేపట్టిన ఆడుదాం ఆంధ్రా కార్యక్రమం అబాసుపాలైందని విమర్శించారు. క్రీడాశాఖలోనూ రూ.120 కోట్ల కుంభకోణానికి పాల్పడిందని అన్నారు. అలాగే రాష్ట్రంలోని అన్ని విద్యాసంస్థల్లోనూ ప్రతిరోజూ గంటపాటు క్రీడలకు కేటాయించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. గతంలో ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు.. పుల్లెల గోపిచంద్‌ను ప్రోత్సహిస్తే, ఇపుడు అంతర్జాతీయ స్థాయిలో గోపిచంద్ క్రీడాకారులను తయారు చేస్తున్నారని అన్నారు. అనుమతి లేని క్రీడా అకాడమీలను రద్దు చేస్తామన్నారు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (భారత ప్రభుత్వ రంగ సంస్థ)
డి.నెం. 33-21-23, మంజూ టవర్స్, ఐకాన్ పబ్లిక్ స్కూల్ ప్రక్కన, సీతారాంపురం, ఏలూరు రోడ్డు, విజయవాడ - 520002.

NOTICE UNDER SECTION 13 (2) OF ACT 54 OF 2002 FOR ENFORCEMENT OF SECURITY INTEREST

డిమాండ్ నోటీసు

టు : ఋణగ్రహీత : సహ-ఋణగ్రహీత : 1) శ్రీ ఆలమూరి శంకరరావు, తండ్రి : ఆలమూరి దుర్గారావు, మహేశ్వరి టవర్స్, గ్రౌండ్ ఫ్లోర్, ఫ్లాట్ నెం. జి-2 (102) కేదారేశ్వరి పేట, ప్రతీక్ నగర్, సి.కె. రెడ్డి రోడ్డు, లోటస్ ల్యాండ్ మార్క్, విజయవాడ - 520003. 2) శ్రీమతి ఆలమూరి అనసూయ, భర్త: లేటు ఆలమూరి దుర్గారావు మరియ శ్రీ లేటు ఆలమూరి దుర్గారావు గారికి ఇతర చట్టపరమైన వారసులు, మహేశ్వరి టవర్స్, గ్రౌండ్ ఫ్లోర్, ఫ్లాట్ నెం. జి-2 (102) కేదారేశ్వరి పేట, ప్రతీక్ నగర్, సి.కె. రెడ్డి రోడ్డు, లోటస్ ల్యాండ్ మార్క్, విజయవాడ - 520003.

ఫెసిలిటీ రకం	ఎన్.పి.ఎ. తేది : 29-07-2024 ప్రకారం బకాయి మొత్తం (రూ॥ల్లో)	బకాయి మొత్తము (రూ.)
Term Loan - TLU15 A/c No. 346406650009488	Rs. 87,96,656.56/-	Rs. 87,96,656.56/-
Total Dues	Rs. 87,96,656.56/-	

ప్రాధమిక హామీ : తనఖా పెట్టబడిన ఆస్తుల వివరాలు క్రింద ఇవ్వబడ్డాయి.

షెడ్యూల్ : ఐటమ్ నెం. 1 : కృష్ణా జిల్లా, విజయవాడ జిల్లా రిజిస్ట్రార్ ఆఫీస్, విజయవాడ మున్సిపల్ కార్పోరేషన్ ఏరియా, కేదారేశ్వరి పేట, ప్రతీక్ నగర్, సి.కె. రెడ్డి రోడ్డు, లోటస్ ల్యాండ్ మార్క్, విజయవాడ గ్రామం, పోర్షన్ పాత సర్వే నెం. 102, 102/2, 104-1సి, ఎన్‌టిఎస్ నెం. 8 నుండి 10, 6/1,6/2 సర్వే నెం. 101/1, 102/1, 104/3, సర్వే నెం. 106/3, 105, 113/2, 111/2, 112, 113/1, 114/1, 109, ఎన్‌టిఎస్ నెం. 15, ఎన్‌టిఎస్ నెం. 17/సి, రెవిన్యూ వార్డు నెం. 8, బ్లాక్ నెం. 3, తరువాత అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ ఎన్.టి.ఎస్ నెం. 1302, బ్లాక్ నెం. 15, వార్డు నెం. 8, బ్లాక్ నెం. 32, ఎన్‌టిఎస్ నెం. 1812, బ్లాక్ నెం. 9, ఎన్‌టిఎస్ నెం. 1 నుండి6 మరియు 7పి, బ్లాక్ నెం. 10, ఎన్‌టిఎస్ నెం. 60, 61, 62 మరియు 64, బ్లాక్ నెం. 11, ఎన్‌టిఎస్ నెం. 1152, 1159, బ్లాక్ నెం. 15, ఎన్‌టిఎస్ నెం. 1 నుండి 5, 6/పి, 7/పి, 8 నుండి 19, 20/పి, 21/పి మరియు 24, వార్డు నెం. 14, బ్లాక్ నెం. 16, ఎన్.టి.ఎస్ నెం. 5,1,2,3/పి, 5/పి, 6/పి మరియు 7/పి, బ్లాక్ నెం. 16, వార్డు నెం. -4, ఎన్‌టిఎస్ నెం. 115 నుండి 119, బ్లాక్ నెం. 11, ఎన్‌టిఎస్ నెం. 2,4 మరియు 6, బ్లాక్ నెం. 9, వార్డు నెం. 14, ఎల్.పి. నెం. 11/2004, రివైజ్డ్ ఎల్‌పి నెం. 4/2006, సెక్టార్ నెం. 3, రోడ్డు నెం. 3, ప్లాట్ నెం. 16 పార్ట్, సమీప డోర్ నెం. 20-1-34 వద్ద 1195 చ॥గ॥ల విస్తీర్ణంలోని ఆస్తి. హద్దులు : తూర్పు : 40 అ॥ వెడల్పు రోడ్డు, దక్షిణం : ప్లాట్ నెం. 16 కొంత వరకు, పడమర : మెస్సర్స్ ఆంధ్రా సిమెంట్స్ కాంపౌండ్ గోడ, ఉత్తరం : ప్లాట్ నెం. 17. పైన తెలిపిన 4 సరిహద్దుల మధ్య 1195.00 చ॥గ॥లు లేదా 999 చ॥మీ॥ల విస్తీర్ణంలోని స్థలము అందలి అవిభక్త జాయింట్ షేర్ 119.5 చ॥గ॥ లు లేదా 99.91 చ॥మీ॥ల విస్తీర్ణంలోని స్థలం.

ఐటమ్ నెం. 2 : ఫ్లాట్ కి చెందిన సమానమైన తనఖా వివరాలు : 1వ ఐటమ్‌లోని ఆస్తి నందు నిర్మించిన అపార్ట్‌మెంట్ పేరు 'మహేశ్వరి టవర్స్' నందు గ్రౌండ్ ఫ్లోర్‌లోని ఫ్లాట్ నెం. జి-2 (102), పాత అసిస్‌మెంట్ నెం. 17083/56, కొత్త అసిస్‌మెంట్ నెం. 1250091, సమీప డోర్ నెం. 20-1-34. హద్దులు : తూర్పు : మెట్లు, లిఫ్ట్, కామన్ కారిడార్ & శూన్యాకాశము (ఫ్లాట్ నెం. జి-1), దక్షిణం : శూన్యాకాశము, పడమర : శూన్యాకాశము, ఉత్తరం : శూన్యాకాశము. పై సరిహద్దుల మధ్య 2400 చ॥అ॥ విస్తీర్ణంలోని ప్లింత్ ఏరియా, 200 చ॥అ॥ల కామన్ ఏరియా, సెల్లార్‌లో 400 చ॥అ॥ల పార్కింగ్ ఏరియా (2 కార్లు) మరియ వాటికి చెందిన అన్ని సౌలభ్య హక్కులు మరియు అన్ని ఈజ్‌మెంట్ హక్కులతో సహా.

అమ్మా / అయ్యా,

[illegible]

తేది : 02-08-2024 సం/- అధరైజ్డ్ ఆఫీసర్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

కెనరా బ్యాంక్ Canara Bank (భారత ప్రభుత్వరంగ సంస్థ) A Government of India Undertaking | सिंडिकेट Syndicate సిండికేట్

ఉంగుటూరు బ్రాంచ్ (1530)
డి.నెం.1-301, గాంధీ విగ్రహం దగ్గర, ఉంగుటూరు, ఆంధ్రప్రదేశ్-521312

స్థిరాస్తులు అమ్మకానికి వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు, 2002 లోని 8(6) నిబంధనలతో చదవబడు సెక్యూరిటైజేషన్ & రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం ప్రకటన.

సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన కెనరా బ్యాంక్, ఉంగుటూరు బ్రాంచ్ వారికి ఋణగ్రహీత(లు): శ్రీ పోతినేని మురళీ కృష్ణ మరియు శ్రీమతి పోతినేని భవాని గార్లు తేది 31.07.2024 నాటికి చెల్లించవలసిన బకాయి రూ.7,81,211.00 (అక్షరాల ఏడు లక్షల ఎనభై ఒక్క వేల రెండు వందల పదకొండు రూపాయలు) మొత్తమును రాబట్టుకొనుటకు కెనరా బ్యాంక్, ఉంగుటూరు బ్రాంచ్ అధీకృత అధికారిచే భౌతిక/నిర్మాణాత్మక స్వాధీనం చేసుకున్న, సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖాపెట్టిన దిగువ వివరించిన స్థిరాస్తిని తేది 25.09.2024 న "ఎక్కడ ఎలా ఉన్నది" "అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అది" అనే ప్రాతిపదికన విక్రయించబడునని ప్రజానీకానికి మరియు ముఖ్యంగా పైన తెలిపిన ఋణగ్రహీత(లు) & హామీదారులకు ఈ నోటీసు ద్వారా తెలియజేయడమైనది.

ఇ-వేలం తేది: 25.09.2024, ఉ॥ 10:30 గం.ల నుండి మ॥ 01.00 గం.ల వరకు
రిజర్వు ధరలో 10% ధరావత్తును ఆర్.టి.జి.ఎస్/నెఫ్ట్/ఫండ్ ట్రాన్స్‌ఫర్ ద్వారా కెనరా బ్యాంక్, ఉంగుటూరు బ్రాంచ్ ఖాతా నెం. 209272431, ఐ.ఎఫ్.ఎస్.సి కోడ్: CNRB0001530 కు తేది: 24.09.2024, సా॥ 5.00 గం లోపుగా చెల్లించవలెను.

ఒకవేళ ఎన్‌కంబ్రెన్స్‌లు ఏమైనా ఉన్నచో వాటితో కలిపి స్థిరాస్తి వివరములు:

కృష్ణా జిల్లా, గన్నవరం సబ్-రిజిస్ట్రీ, ఉంగుటూరు మండలం, గారపాడు గ్రామం, డోర్ నెం. 2-6, ఆర్.ఎస్. నెం. 78/4, ప్లాట్ నెం.3 నందు మొత్తం ఎ. 0.20 సెంట్లు లేదా 968 చ॥గ॥ విస్తీర్ణం స్థలం మరియు అందులోని ఆర్‌సిసి చుట్టిల్లు, ఆర్‌సిసి రూఫ్డ్ బిల్డింగ్. హద్దులు: తూర్పు: పోరంబోకు బోదె, దక్షిణం: పాతూరి వీరభద్రరావు ఇల్లు, పడమర: దూళ్ల కృష్ణ, దూళ్ల రామారావు ఇళ్లు మరియు బజారు, ఉత్తరం: పంచాయితీ రోడ్డు.

రిజర్వు ధర: రూ. 48,05,000/- ధరావత్తు సొమ్ము: రూ. 4,80,500/-

అమ్మకానికి సంబంధించిన సవివరమైన నియమ నిబంధనల కొరకు కెనరా బ్యాంక్ వెబ్‌సైట్ www.canarabank.com లో ఏర్పాటు చేసిన "ఇ-వేలం" లింక్‌ను రిఫర్ చేయండి లేదా కెనరా బ్యాంక్, ఉంగుటూరు బ్రాంచ్, మేనేజర్ అధికారి గారిని ఆఫీసు పనివేళలలో సంప్రదించగలరు. ఫోన్ నెం:8331015688/9963621681.

ఇ-వేలం విధానం కొరకు సంప్రదించండి: మెస్సర్స్ పిఎస్‌బి అలయన్స్ (Ebkray), వెబ్‌పోర్టల్ https://ebkray.in హెల్ప్‌డెస్క్: 8291220220, ఇ-మెయిల్: support.ebkray@psballiance.com

తేది: 12.08.2024, ప్రదేశం: ఉంగుటూరు సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

కెనరా బ్యాంక్ Canara Bank (భారత ప్రభుత్వరంగ సంస్థ) A Government of India Undertaking | సిండికేట్ Syndicate

గుడివాడ బ్రాంచ్ (0895)
ఎన్‌టిఆర్ స్టేడియం కాంప్లెక్స్, గుడివాడ-521301
కృష్ణా జిల్లా. ఫోన్: 08674-244356, 8331015683

స్థిరాస్తులు అమ్మకానికి వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు, 2002 లోని 8(6) నిబంధనలతో చదవబడు సెక్యూరిటైజేషన్ & రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం ప్రకటన.

సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన కెనరా బ్యాంక్, గుడివాడ బ్రాంచ్ వారికి ఋణగ్రహీత: శ్రీ వెంకట శివ సుబ్రహ్మణ్యేశ్వర రావు పాలేటి మరియు హామీదారు: శ్రీమతి అరుణ కుమారి పాలేటి, భర్త: వెంకట శివ సుబ్రహ్మణ్యేశ్వరరావు పాలేటి వారు తేది 11.08.2024 నాటికి చెల్లించవలిసిన బకాయి రూ. 45,32,862.00/- (అక్షరాల నలభై ఐదు లక్షల ముప్పై రెండు వేల ఎనిమిది వందల అరవై రెండు రూపాయలు) + వడ్డీ మరియు ఖర్చులను కలిపి మొత్తమును రాబట్టుకొనుటకు కెనరా బ్యాంక్, గుడివాడ బ్రాంచ్ అధీకృత అధికారిచే నిర్మాణాత్మక/భౌతక స్వాధీనం చేసుకున్న, సెక్యూర్డ్ క్రెడిటార్‌కు ఛార్జ్/తనఖాపెట్టిన దిగువ వివరించిన స్థిరాస్తిని తేది 25.09.2024 న "ఎక్కడ ఎలా ఉన్నది" "అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అది" అనే ప్రాతిపదికన విక్రయించబడునని ప్రజానీకానికి మరియు ముఖ్యంగా పైన తెలిపిన ఋణగ్రహీతలు & హామీదారులకు తెలియజేయడమైనది.

ఇ-వేలం తేది & సమయం: 25.09.2024, ఉ॥ 10.30 గం.లకు
రిజర్వు ధరలో 10% ధరావత్తు సొమ్మును ఆర్.టి.జి.ఎస్ / నెఫ్ట్ / ఫండ్ ట్రాన్స్‌ఫర్ ద్వారా కెనరా బ్యాంక్, గుడివాడ బ్రాంచ్ అకౌంట్ నెం: 209272434, IFSC Code: CNRB0000895 వారికి తేది: 24.09.2024 , సా॥ 5.00 గం.ల లోపుగా చెల్లించవలెను.

ఒకవేళ ఎన్‌కంబ్రెన్స్‌లు ఏమైనా ఉన్నచో వాటితో కలిపి స్థిరాస్తి వివరములు:

ఆస్తి నెం-1: కృష్ణా జిల్లా, గుడివాడ సబ్-రిజిస్ట్రీ, గుడివాడ మున్సిపాలిటీ ఏరియా, పెదఎరుకపాడు, 18వ వార్డు, 347.7 చ॥గ॥ విస్తీర్ణంగల స్థలం రెండు ఐటమ్‌లుగా మరియు అందులో గల బిల్డింగ్. ఐటమ్ నెం-1: గుడివాడ మున్సిపాలిటీ ఏరియా, పెదఎరుకపాడు, 18వ వార్డు, ఆర్.ఎస్. నెం. 22 నందు మొత్తం 51.1 చ॥గ॥ భూమి. హద్దులు: ఉత్తరం: యర్రంశెట్టి ధనలక్ష్మి స్థలం, దక్షిణం: స్వంత స్థలం, తూర్పు: మున్సిపల్ బజారు, పడమర: మున్సిపల్ బజారు.
ఐటమ్ నెం-2: గుడివాడ మున్సిపాలిటీ ఏరియా, పెదఎరుకపాడు, 18వ వార్డు, ఆర్.ఎస్. నెం. 22 నందు మొత్తం 296.6/9 చ॥గ॥ భూమి. హద్దులు: ఉత్తరం: స్థలం, దక్షిణం: మున్సిపల్ బజారు, తూర్పు: మున్సిపల్ బజారు, పడమర: మున్సిపల్ బజారు. టైటిల్ హోల్డర్: శ్రీ పాలేటి వెంకట శివ సుబ్రహ్మణ్యేశ్వర రావు.

రిజర్వు ధర: రూ. 65,72,000/- ధరావత్తు సొమ్ము: రూ. 6,57,200/-

ఆస్తి నెం-2: కృష్ణా జిల్లా, గుడివాడ సబ్-రిజిస్ట్రీ, గుడివాడ మున్సిపాలిటీ ఏరియా, మండపాడు గ్రామం, 17వ వార్డు, సమీప డి.నెం. 17/248, ఆర్.ఎస్. నెం. 23/1 నందు మొత్తం ఎ. 1-18 సెంట్లులో 250 చ॥గ॥ విస్తీర్ణంగల ఖాళీ స్థలం. హద్దులు: ఉత్తరం: అడుసుమిల్లి సూర్యనారాయణ మరియు పరస సత్యనారాయణ మొ. వారు బజారు కొరకు విడిచిపెట్టినది, దక్షిణం: తీట్ల సుబ్బారావు స్థలం, తూర్పు: 33 అ॥ వెడల్పు బజారు, పడమర: లింగం వెంకట సత్యవతి స్థలం. టైటిల్ హోల్డర్: శ్రీ పాలేటి వెంకట శివ సుబ్రహ్మణ్యేశ్వర రావు.

రిజర్వు ధర: రూ. 22,38,000/- ధరావత్తు సొమ్ము: రూ. 2,23,800/-

ఆస్తి నెం-3: ఐటమ్ నెం-1: కృష్ణా జిల్లా, గుడివాడ సబ్-రిజిస్ట్రీ, గుడివాడ మున్సిపాలిటీ ఏరియా, 10వ వార్డు, రాజేంద్రనగర్, 2వ లైన్, అసెస్‌మెంట్ నెం. 1609, మొత్తం 989.5/9 చ॥గ॥ విస్తీర్ణంగల ఇంటి స్థలం. హద్దులు: ఉత్తరం: ప్లాట్ నెం. ఎ6 జాస్తి సుబ్బారావు స్థలం, దక్షిణం: ప్లాట్ నెం. ఎ18 లింగం సరోజిని స్థలం, తూర్పు: ప్లాట్ నెం. ఎ15 సూరపనేని బాలరామకృష్ణయ్య స్థలం, పడమర: మున్సిపల్ బజారు. ఐటమ్ నెం. II: ఐటమ్ నెం.1 నందు నిర్మించిన ''ప్రశాంతి అపార్ట్‌మెంట్స్'', 1వ అంతస్తు నందు 1200 చ॥అ॥ నిర్మాణపు ప్లింత్ ఏరియా (డాక్యుమెంట్ ప్రకారం) మరియు 795 చ॥అ॥ ప్లింత్ ఏరియా (వాస్తవికంగా) గల ఫ్లాట్ నెం. 15. హద్దులు: ఉత్తరం: శూన్యాకాశం, దక్షిణం: అక్కినేని వెంకటరత్నం ఫ్లాట్ నెం. 14, తూర్పు: శూన్యాకాశం, పడమర: మెట్లు. టైటిల్ హోల్డర్: శ్రీమతి పాలేటి అరుణ కుమారి.

రిజర్వు ధర: రూ. 24,10,000/- ధరావత్తు సొమ్ము: రూ. 2,41,000/-

ఆస్తి నెం.4: కృష్ణా జిల్లా, గుడివాడ సబ్-రిజిస్ట్రీ, గుడివాడ రూరల్, రమణపూడి గ్రామపంచాయతీ ఏరియా, ఆర్.ఎస్. నెం. 194/2, మొత్తం ఎ. 0.10 సెంట్లు లేదా 484 చ॥గ॥ లేదా 404.61 చ॥మీ॥ ఖాళీ స్థలం మరియు అందులోని ఆర్‌సిసి గోడౌన్. హద్దులు: ఉత్తరం: కాట్రగడ్డ వెంకటరామయ్య భూమి, దక్షిణం: మైనేని మధుసూదనరావు భూమి, తూర్పు: లంక కాలువ, పడమర: పామర్రు నుండి గుడివాడ రోడ్డు. టైటిల్ హోల్డర్: M/s నిహారిక ఐస్ & కోల్డ్ స్టోరేజ్, రమణపూడి మేనేజింగ్ పార్టనర్ శ్రీమతి పాలేటి అరుణ కుమారి.

రిజర్వు ధర: రూ. 37,85,000/- ధరావత్తు సొమ్ము: రూ. 3,78,500/-

అమ్మకానికి సంబంధించిన సవివరమైన నియమ నిబంధనల కొరకు కెనరా బ్యాంక్ వెబ్‌సైట్ www.canarabank.com లో ఏర్పాటు చేసిన "ఇ-వేలం" లింక్‌ను రిఫర్ చేయండి లేదా కెనరా బ్యాంక్, గుడివాడ బ్రాంచ్, మేనేజర్ గారిని ఆఫీసు పనివేళలలో సంప్రదించగలరు. ఫోన్: 08674-244356, 8331015683.

ఇ-వేలం విధానం కొరకు సర్వీసు ప్రొవైడర్‌ను సంప్రదించండి: మెస్సర్స్ పిఎస్‌బి అలయన్స్ (Ebkray), వెబ్‌పోర్టల్ https://ebkray.in హెల్ప్‌డెస్క్: 8291220220, ఇ-మెయిల్: support.ebkray@psballiance.com.

తేది: 12.08.2024, ప్రదేశం: గుడివాడ సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

పని ప్రదేశంలో ప్రసూతి ప్రయోజనాలేవి ?

- ప్రతిబంధకంగా ఉన్న నిబంధనలు
- కానరాని పర్యవేక్షణ
- సామాజిక భద్రతకూ తిలోదకాలు
- పిల్లల సంరక్షణే ముఖ్యమంటున్న ఉద్యోగినులు

న్యూఢిల్లీ : గర్భిణులు, శిశువుల తల్లులకు అందించాల్సిన ప్రసూతి ప్రయోజనాల విషయంలో దేశంలోని చట్టాలు ఎంతో ప్రగతిశీలకంగా ఉన్నాయి. అయితే మహిళల్లో అత్యధికులు అనధికారిక రంగంలోనే పని చేస్తున్నారు. పైగా చిన్న చిన్న సంస్థలు ఆ ప్రయోజనాలను కల్పించాల్సిన అవసరం లేదంటూ చట్టం మినహాయింపు ఇస్తోంది. దీని ఫలితంగా దేశంలోని మహిళా కార్మికుల్లో 93.5 శాతం మందికి ప్రసూతి ప్రయోజనాలు అందడం లేదని ప్రభుత్వ సమాచారాన్ని విశ్లేషించిన 'న్యూస్‌లాండ్రీ' పోర్టల్ తెలిపింది.

దేశంలో మహిళా కార్మికులు, ఉద్యోగుల సంఖ్యను పెంచడానికి అవసరమైన చర్యలు చేపట్టేందుకు ఈ సంవత్సరం కేంద్ర బడ్జెట్‌లో మూడు లక్షల కోట్ల రూపాయలు కేటాయించారు. ఇందులో భాగంగా శిశుసంరక్షణ కేంద్రాలు, మహిళా ఉద్యోగుల కోసం హాస్టళ్లు ఏర్పాటు చేస్తారు. ఇద్దరి కంటే ఎక్కువ మంది పిల్లలు ఉన్న ప్రభుత్వోద్యోగులకు ప్రసూతి సెలవులపై ఆంక్షలు విధిస్తూ రూపొందించిన విధానాన్ని పునఃపరిశీలించాలని గత నెల ఢిల్లీ హైకోర్టు ప్రభుత్వానికి సూచించింది. మన దేశంలో పిల్లల కోసం 'సరోగసి' పద్ధతిని ఆచరించే ప్రభుత్వ మహిళా ఉద్యోగులు కూడా ప్రసూతి సెలవులకు అర్హులే. వీరికి 180 రోజుల ప్రసూతి సెలవు లభిస్తుంది.

చట్టం ఏం చెబుతోంది?

ప్రసూతి ప్రయోజనాల చట్టానికి 2017లో సవరణలు చేశారు. ఇద్దరు పిల్లల వరకూ 26 వారాల పాటు వేతనంతో కూడిన ప్రసూతి సెలవు ఇస్తారు. దత్తత తీసుకునే వారు, సరోగసి పద్ధతిని అనుసరించే వారికి 12 వారాల సెలవు లభిస్తుంది. యాజమాన్యం వారిని ఆ కాలంలో విధుల నుండి తొలగించకూడదు. గర్భిణి స్త్రీలు, చంటి పిల్లలు ఉన్న తల్లులు ఇంటి నుండే పని చేసేందుకు కంపెనీలు అనుమతించాల్సి ఉంటుంది. యాభై మంది కంటే ఎక్కువ ఉద్యోగులు ఉన్న కంపెనీలు తమ ప్రాంగణంలో విధిగా క్రచ్‌ని ఏర్పాటు చేయాలి. దానికయ్యే ఖర్చును యాజమాన్యమే భరించాలి. అంతర్జాతీయ ప్రమాణాలతో పోలిస్తే మన దేశంలో గర్భిణులకు, చంటి పిల్లల తల్లులకు అందుతున్న ప్రయోజనాలు ఎక్కువేనని చెప్పాలి. అయితే ఈ ప్రయోజనాలు దేశంలోని అత్యధిక మహిళలకు అందడం లేదని 2022-23 సంవత్సరపు పీరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే తెలిపింది.

నిబంధనలే అడ్డంకులు

నిబంధనల అమలు విషయంలో కఠినంగా వ్యవహరించినప్పుడు, ఆ యంత్రాంగాన్ని సరిగా పర్యవేక్షించినప్పుడు మాత్రమే మహిళలకు ప్రసూతి ప్రయోజనాలు లభిస్తాయి. ఉదాహరణకు బహుళజాతి కంపెనీల్లో కేవలం కొన్ని మాత్రమే తమ ప్రాంగణాల్లో క్రచ్‌లు ఏర్పాటు చేశాయి. పది లేదా అంతకంటే ఎక్కువ మంది ఉద్యోగులు ఉన్న సంస్థల్లో మాత్రమే ప్రసూతి ప్రయోజనాలు చేకూరుతాయి. అయితే ఆ సంఖ్య కంటే తక్కువ ఉన్న సంస్థల్లోనే 85 శాతం మంది మహిళలు పని చేస్తున్నారు. డెలివరీ తేదీకి ముందు 12 నెలల కాలంలో 80 రోజుల కంటే ఎక్కువ రోజులు పని చేసిన మహిళలకే ప్రసూతి ప్రయోజనాలు లభిస్తాయి. ఇది గర్భిణులకు ప్రతిబంధకంగా ఉన్న ప్రధాన నిబంధన.

ఉద్యోగాలను ఎందుకు వీడుతున్నారు?

పిల్లల బాధ్యత కలిగిన వారు ఉద్యోగాలు మానేయడం మరో ప్రధాన అంశం. మూడు నుండి ఐదు సంవత్సరాల వయసున్న పిల్లలను కలిగిన మహిళలు ఎక్కువగా ఉద్యోగాలను వీడి వారి సంరక్షణ చూసుకుంటున్నారు. సంవత్సరం కంటే తక్కువ వయసున్న పిల్లలు ఉన్న వారిలో 65.5 శాతం మంది ఉద్యోగాలు వదిలేస్తున్నారు. పిల్లలు పెరిగే కొద్దీ తిరిగి ఉద్యోగాల్లో చేరుతున్నారు. ప్రసూతి సెలవు నుండి తిరిగి వచ్చిన నాలుగు నెలలకే 48 శాతం మంది మహిళలు పని వదిలేస్తున్నారు. తల్లులు ఉద్యోగాలకు రాజీనామా చేయడానికి అనేక కారణాలు ఉన్నాయి. ఉద్యోగాల నుండి తొలగించడం, జీతం లేకుండా లే-ఆఫ్‌లు, కాంట్రాక్ట్ ముగియడం, కంపెనీ పని చేయకపోవడం, పని ప్రదేశంలో ఉద్యోగం లేకపోవడం, పదవీ విరమణ, పిల్లల సంరక్షణ, కుటుంబ బాధ్యతలు, ఆరోగ్య కారణాలు, ఆర్థిక అవసరం లేకపోవడం వంటి కారణాలతో తల్లులు ఉద్యోగాలను వీడుతున్నారు. ప్రతి ముగ్గురు మహిళల్లో ఒకరు ఇంటి పనికే పరిమితమవుతున్నారు. లేదా స్వయం ఉపాధి చూసుకుంటున్నారు. దీనివల్ల పని గంటల్లో వెసులుబాటు ఉంటుంది. ఇంటి నుండే పని చేయడానికి అవకాశం లభిస్తుంది. అదే విధంగా ప్రతి ఐదుగురు మహిళల్లో ఒకరు దినసరి కార్మికులుగా పని చేస్తున్నారు. ఇష్టమున్నప్పుడు పనికి వెళ్లవచ్చు. లేకుంటే ఇంటిలోనే పిల్లల సంరక్షణ చూసుకోవచ్చు.

లభించని సామాజిక భద్రత

మహిళా ఉద్యోగుల్లో చాలా తక్కువ మందికే గ్రాట్యుటీ, పీఎఫ్, పెన్షన్లు, ప్రసూతి ప్రయోజనాలు వంటి సామాజిక భద్రతా ప్రయోజనాలు లభిస్తున్నాయి. మహిళా ఉద్యోగినుల్లో 39.9 శాతం మందికి మాత్రమే సామాజిక భద్రతా ప్రయోజనాలు అందుతున్నాయి. అలాగే నెలవారీ జీతాలు తీసుకుంటున్న మహిళల్లో 32.1 శాతం మందికే ప్రసూతి ప్రయోజనాలు పొందే అర్హత ఉంది. సంవత్సరం కంటే తక్కువ వయసున్న పిల్లలు ఉన్నప్పటికీ ప్రసూతి ప్రయోజనాలు లభిస్తున్నాయన్న కారణంతో ఎక్కువ మంది మహిళలు ఉద్యోగాలు చేసేందుకు ఇష్టపడుతున్నారు. ఇక రోజువారీ వేతనాలు పొందే మహిళల్లో 0.1 శాతం మందికే ప్రసూతి ప్రయోజనాలు లభిస్తున్నాయి. మొత్తంగా చూస్తే మహిళా ఉద్యోగుల్లో 6.5 శాతం మంది ప్రసూతి ప్రయోజనాలకు అర్హులు. జీతాలు పొందే మహిళల్లో 32.3 శాతం మందికి ఈ అర్హత ఉంది. గ్రామీణ ప్రాంతాల్లో ఈ సంఖ్య మరింత తక్కువగా ఉండడం గమనార్హం. జీతాలు తీసుకునే మహిళల్లో సగం మందికి పైగా సామాజిక భద్రతా ప్రయోజనాలు పొందడం లేదు.

వేపులపర్తి విద్యుత్ సబ్‌స్టేషన్ ముట్టడి

ప్రజాశక్తి-బ్రహ్మసముద్రం

వ్యవసాయానికి విద్యుత్తు సరఫరాలో అంతరాయాన్ని అరికట్టి నాణ్యమైన విద్యుత్తును అందించాలని కోరుతూ అనంతపురం జిల్లా బ్రహ్మసముద్రం మండలం వేపులపర్తి సబ్ స్టేషన్ ముందు రైతులు బైఠాయించారు. రైతులు మాట్లాడుతూ 15 రోజులుగా విద్యుత్ కోతలతో పంటలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలో విద్యుత్ ఎప్పుడు వస్తుందో.. ఎప్పుడు పోతుందో తెలియని పరిస్థితి నెలకొందన్నారు. కనీసం రోజుకు మూడు గంటలు కూడా విద్యుత్తు ఉండడం లేదని వాపోయారు.

ముగడలో దారుణం

- బంగారం కోసం వృద్ధురాలి హత్య

ప్రజాశక్తి- బాడంగి (విజయనగరం జిల్లా)

విజయనగరం జిల్లా బాడంగి మండలంలోని ముగడ కాలనీలో దారుణం చోటు చేసుకుంది. ఆదివారం అర్ధరాత్రి తన ఇంట్లో నిద్రిస్తున్న వృద్ధురాలు గద్దె కృష్ణవేణి (66)ని దొంగలు దారుణంగా చంపి, ఆమె ఒంటిపై ఉన్న బంగారు ఆభరణాలను అపహరించుకుపోయారు. ఈ ఘటనతో గ్రామస్తులు ఉలిక్కిపడ్డారు. ఎస్ఐ జయంతి సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. వృద్ధురాలిని చంపేసి ఆమె వద్ద ఉన్న బంగారు పుస్తెలతాడు, నాలుగు బంగారు గాజులు, మూడు చేతి ఉంగరాలు, ఒక జత చెవి దిద్దులు.. సుమారుగా 15 తులాలు బంగారాన్ని చోరీ చేశారని ఎస్ఐ తెలిపారు. 20 ఏళ్ల క్రితం దత్తిరాజేరు మండలం దత్తి నుంచి భర్త నారాయణప్పలనాయుడు ఉపాధ్యాయ వృత్తి నిమిత్తం బాడంగి మండలం వచ్చి ముగడ కాలనీలో శాశ్వత నివాసం ఏర్పాటు చేసుకున్నారు. వీరి కుమారులు పెళ్లిళ్లయి విశాఖ, పాలకొండలో ఉంటున్నారు. 2018లో భర్త చనిపోవడంతో ఆయనపై ఉన్న మమకారంతో ఆ ఇంట్లోనే కృష్ణవేణి ఒక్కరే ఉంటున్నారు. ఈ నేపథ్యంలో ఆదివారం రాత్రి ఇంట్లో ప్రవేశించిన దొంగలు ఆమెను చంపేసి, వంట గదిలో గ్యాస్ లీక్‌చేసి వెళ్లిపోయారు. గుడ్డతో గొంతు బిగించి చంపేసినట్లు తెలుస్తోంది. తెల్లవారుజామున పక్క ఇంట్లో ఉన్న తెంటు లక్ష్మి చూసి పాలకొండలో ఆమె కుమారుడు నాగేంద్ర కుమార్‌కు ఫోన్ చేసి గ్యాస్ లీక్ అవుతోంది, అమ్మకు ఫోన్ చేసి బయటకు వచ్చేయమని చెప్పు.. అంటూ సమాచారం ఇచ్చింది. ఆయన తన తల్లికి ఫోన్ చేయగా, ఆమె లిఫ్ట్ చేయకపోవడంతో ఎంపిటిసి సభ్యుడు దేవరాపల్లి శ్రీనుకు ఫోన్ చేసి వెళ్లాలని కోరారు. ఆయన వచ్చి చూసేసరికి అప్పటికే కృష్ణవేణి మృతి చెంది ఉన్నారు. ఎస్ఐ కేసు నమోదు చేశారు. క్లూస్‌టీమ్ వచ్చి పరిశీలించింది.

సిమ్లా సమీపంలో జాతీయ రహదారిపై విరిగిన పడిన కొండచరియలు

హిమాచల్ ప్రదేశ్ అతలాకుతలం

- భారీ వర్షాలకు వంద మందికి పైగా మృతి
- 338 రోడ్లు మూసివేత

సిమ్లా : కొన్ని రోజుల నుంచి కురుస్తున్న భారీ వర్షాలతో హిమాచల్ ప్రదేశ్ అతలాకుతలం అవుతోంది. భారీ వర్షాలు, కొండచరియలు విరిగిపడటం తదితర కారణాల వల్ల జూన్ 27 నుంచి ఈ నెల 9 వరకూ వంద మందికి పైగా మరణించారని, రూ.842 కోట్ల ఆస్తినష్టం సంభవించిందని అధికారులు తెలిపారు. భారీ వర్షాలకు కొండచరియలు విరిగిపడటం, ఆకస్మిక వరదలు సంభవించడం వంటి కారణాలతో రోడ్లు పెద్దఎత్తున ధ్వంసమయ్యాయి. ఆదివారం నుంచి రాష్ట్రంలో 338 రోడ్లు మూసివేశారు. ఇందులో నాలుగు జాతీయ రహదారులు కూడా ఉన్నాయి. రాష్ట్రంలో అనేక ప్రాంతాలు జలదిగ్బంధంలో చిక్కుకున్నాయని సోమవారం అధికారులు తెలిపారు. జులై 31న ఆకస్మిక వరదల కారణంగా కులు, మండి, సిమ్లా జిల్లాల్లో గల్లంతైన 30 మంది జాడ సోమవారానికి కూడా కనుగొనలేకపోయారు. భారీ వర్షాల కారణంగా అనేక ప్రాంతాల్లో విద్యుత్, మంచినీటి సరఫరాకు అంతరాయం కలుగుతోంది. ఆదివారం సాయంత్రం నుంచి సోమవారం ఉదయం వరకూ నగల్‌దాం వద్ద 115 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. కాసౌలిలో 87, ఉనాలో 56, నైనా దేవీ ఆలయం వద్ద 82.2, ఓలింద వద్ద 75.4 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. ఈ నెల 17 వరకూ రాష్ట్రంలో వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది.

న్యాయం చేయండి

- పరిహారం కాజేసిన వారిపై చర్యలు తీసుకోవాలి
- వంజంవారిగుంపు గిరిజనుల డిమాండ్

ప్రజాశక్తి - కుక్కునూరు రూరల్

తమ భూములను కౌలుకు తీసుకుని పోలవరం భూ పరిహార సొమ్మును కాజేసిన వ్యక్తిపై చర్యలు తీసుకుని తమకు న్యాయం చేయాలని వంజంవారిగుంపు గ్రామానికి చెందిన గిరిజనులు కోరుతున్నారు. ఈ మేరకు తహశీల్దార్ కార్యాలయం వద్ద తమ గోడును వెలిబుచ్చారు. 2017లో జరిగిన భూసేకరణలో గిరిజనుల భూములను కౌలుకు తీసుకుని నకిలీ పట్టాలు, రిజిస్ట్రేషన్లు కాగితాలు సృష్టించి ఐతా సురేష్ అనే గిరిజనేతరుడు పరిహారం కాజేశాడని తెల్లం సూరిబాబు, తెల్లం సాయి, తెల్లం విజయలక్ష్మి తెలిపారు. కుక్కునూరు రెవెన్యూ పరిధిలోని వంజంవారిగుంపులో 229 సర్వే నెంబర్‌లో మెచ్చా చినగంగులు పేరు మీద ఉన్న 1.31 ఎకరాలకు రూ.19 లక్షలు, తెల్లం శ్రీరామమూర్తి, గుజ్జయ్య పేర్ల మీద ఉన్న 4.34 ఎకరాలకు రూ.46 లక్షలు కాజేశాడని, 305 సర్వే నెంబర్‌లో రూ.42 లక్షలు అడ్డగోలుగా పొందాడని చెప్పారు. తమకు సాయం చేసిన సురేష్ సోదరుడు ఐతా రాంబాబు మూడు ఎకరాల జామాయిల్ తోటను నరికించి అమ్మేసుకున్నాడని, పైగా గిరిజనులను బెదిరించిన సదరు వ్యక్తిపై మేము ఈ నెల ఐదో తేదీన కలెక్టర్‌కు ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఫిర్యాదు చేశామని చెప్పారు. దీంతో సోమవారం తహశీల్దార్ పిలిచి తమ నుంచి స్టేట్‌మెంట్ తీసుకుని రెండు రోజుల్లో క్షేత్ర స్థాయి పరిశీలన చేసి సర్వే నిర్వహించి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. మా భూములపై పరిహారం పొందిన సదరు వ్యక్తి నుంచి తమకు రావాల్సిన పరిహారం సొమ్మును మాకు ఇప్పించి, అతని ఆక్రమణలో ఉన్న ప్రభుత్వ భూమి పేద గిరిజన ప్రజలకు పంచాలని వంజంవారిగుంపు బాధిత గిరిజనులు కోరుతున్నారు.

కర్ణాటక బ్యాంక్ లిమిటెడ్
మీ కుటుంబ బ్యాంక్, భారతదేశం అంతటా
Celebrating 100 Years of Trust 1924

రిజిష్టర్డ్ & హెడ్ ఆఫీస్: పి.బి.నెం.599, మహావీర సర్కిల్, కంకనాడి, మంగుళూరు-575 002, దక్షిణ కన్నడ జిల్లా.
ఫోన్ : 0824-2228103
ఫ్యాక్స్ : 0824-2228142
ఇ-మెయిల్ : legal.recovery@ktkbank.com
వెబ్‌సైట్ : www.karnatakabank.com

డిమాండ్ నోటీసు
విజయవాడ బ్రాంచి

ఋణగ్రహీతలు/హామీదారుల యొక్క పేర్లు: 1) శ్రీమతి కూనపరెడ్డి సాయి సంధ్య, భర్త: శ్రీ కె.వి.వి.బాలాజీ, 2) శ్రీ కె.వి.వి.బాలాజీ, తండ్రి: శ్రీ కె.వి.వి.మోహనరావు, నెం.1) & 2) చిరునామా: డోర్ నెం.74-6/6-3-70, పి.నెం.160బి, వెలగపూడి, సత్యనారాయణ స్ట్రీట్, అయ్యప్ప నగర్, విజయవాడ-520007, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్. 3) శ్రీ కె.వి.వి.నాగరాజు, తండ్రి: శ్రీ కె.వి.వి.మోహనరావు, 4) శ్రీమతి యమ్.పావని, భర్త: శ్రీ కె.వి.వి.నాగరాజు, నెం.3) & 4) చిరునామా: డోర్ నెం.74-6/6-2/2, సుగుణ టవర్స్, వీర సావర్కర్ రోడ్డు, పటమట, విజయవాడ-520007, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్.

మీలోని నెం. 1) శ్రీమతి కూనపరెడ్డి సాయి సంధ్య, మీలోని నెం.2) శ్రీ కె.వి.వి.బాలాజీ మరియు మీలోని నెం.3) శ్రీ కె.వి.వి.నాగరాజు ఉమ్మడి ఋణగ్రహీతలుగా మీలోని నెం.4) శ్రీమతి యమ్.పావని హామీదారుగా మా విజయవాడ బ్రాంచ్ వద్ద రూ.35.00 లక్షల కొరకు TL A/c No. 7917001600255301 తేది.10.02.2016 క్రింద ఋణాన్ని వినియోగించుకున్నారు. అవి 09.03.2024 w.e.f. 08.01.2022 న నిరర్థక ఆస్తులుగా వర్గీకరించడమైనది మరియు సంబంధిత పార్టీలకు 31.07.2024 న బ్యాంక్ అధీకృత అధికారిచే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 లోని సెక్షన్ 13(2) & (3) క్రింద వివరమైన డిమాండ్ నోటీసు జారీ చేస్తూ SARFAESI చట్టం క్రింద చర్య తీసుకోబడింది. సదరు డిమాండ్ నోటీసు పైన తెలిపిన చిరునామాకు తిరుగు రసీదులతో స్పీడ్ పోస్ట్ ద్వారా పంపగా అవి బట్వాడా కాకుండా తిరిగి వచ్చినవి, అందువలన SARFAESI చట్టం 2002లోని విధానాలను పరిశీలించడం ద్వారా ఈ నోటీసు రూపంలో డిమాండ్ నోటీసు అంశాలను మేము ప్రచురించినాము. 30.07.2024 నాటికి మిగిలిన బకాయి మొత్తం రూ.41,51,013.56/- (అక్షరాల నలభై ఒక్క లక్షల యాభై ఒక్క వేల పదమూడు రూపాయలు మరియు యాభై ఆరు పైసలు మాత్రమే) క్రింద విధంగా ఉంది.

ఖాతా నెం. & స్వభావం	చెల్లించవలసిన బకాయి రూ.	వడ్డీ రేటు	తేదీ వరకు వడ్డీ గణించబడింది	తేదీ నుండి కలపవలసిన వడ్డీ
TL A/C NO. 7917001600255301	41,51,013.56	9.65%	09.07.2024	10.07.2024
మొత్తం బకాయి	41,51,013.56			

మీరు సదరు మొత్తాన్ని ఈ పత్రికా ప్రకటన తేదీ నుండి 60 రోజులలోగా చెల్లించవల్సిందిగా మిమ్మల్ని కోరడమైనది.

తనఖా పెట్టిన ఆస్తి (సెక్యూర్డ్ ఆస్తి) సంక్షిప్త వివరణ

కృష్ణా జిల్లా, పెనమలూరు మండలం, వైయస్ఆర్ తాడిగడప గ్రామము, మనోజ్ నగర్, సాయిబాబా టెంపుల్ దగ్గర, BMPS అపార్ట్‌మెంట్ రోడ్డు దగ్గర, యల్.పి.నెం.29/2006, ఆర్.యస్.నెం.88/7 నందు 638.88 చ॥గ॥ విస్తీర్ణముగల ఫ్లాట్ నెం.2, 3 & 4 స్థలములో అవిభాజ్యపు మరియు అనిర్దిష్టపు భాగమైన 63.88 చ॥గ॥ మరియు అందులో "మారుతి హైట్స్" పేరుతో నిర్మించిన భవనము రెండవ అంతస్తులో 1253.89 చ॥అ॥ ప్లింత్ ఏరియాలోని రెసిడెన్షియల్ 3 BHK ఫ్లాట్ నెం.302, కామన్ ఏరియాపై 100 చ॥అ॥ హక్కులు మరియు 100 చ॥అ॥ కార్ పార్కింగ్ ఏరియాతో సహా యావదాస్తి.

ఈ ప్రకటన ప్రచురించబడిన తేదీ నుండి 60 రోజులు ముగిసేలోగా మీ ఋణ బాధ్యతను పూర్తిగా చెల్లించడంలో మీరు విఫలమైన సందర్భంలో బ్యాంక్ సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క అధీకృత అధికారిగా పైన తెలిపిన సెక్యూరిటీలు అమలు చేయుటకు నేను ఉద్దేశిస్తున్నాను. తదుపరి, బహిరంగ వేలము లేదా టెండర్లు కోరుట కొరకు నోటీసు ప్రచురణ తేదీ వరకు మాత్రమే తనఖా విడిపించుకొనుటకు సమయం అందుబాటులో ఉంటుందని చట్టంలోని సెక్షన్ 13(8) నిబంధనలు గమనించవల్సిందిగా మిమ్మల్ని కోరుచున్నాము.

ప్రదేశం : మంగుళూరు
తేది : 12.08.2024
సం/- ఛీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి
కర్ణాటక బ్యాంక్ లిమిటెడ్

కేన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్
HAVE A HOME A CAN FIN HOME
CanFinHomes Ltd (Sponsor: CANARA BANK) HOME LOANS ♦ DEPOSITS Translating Dreams into Reality

బ్రాంచి ఆఫీస్ : # 4-1-1, గాయత్రి ప్లాజా, 1వ అంతస్తు, కొరిటిపాడు మెయిన్ రోడ్డు, హరిహర్ మహల్ థియేటర్ ప్రక్కన, గుంటూరు-522007. ఫోన్ : 0863-2333064
ఇ-మెయిల్ : guntur@canfinhomes.com
CIN No.L85110KA1987PLC008699

ఉద్దేశించిన అమ్మకం నోటీసు
Under Rule 8 (6) సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002

టు
1) శ్రీ చెరుకూరి విజయ కుమార్ (ఋణగ్రహీత), డోర్ నెం.4-17-85, 6వ లేన్, వేలంగిని నగర్, గుంటూరు-522002.
2) శ్రీమతి చెరుకూరి జ్యోత్స్న (సహ-ఋణగ్రహీత), డోర్ నెం.4-17-85, 6వ లేన్, వేలంగిని నగర్, గుంటూరు-522002.

నెం.1 & 2 దిగువ ఆస్తుల తనఖా ద్వారా మా బ్యాంకు శాఖ నుండి మీలో నెం.1 కి చెందిన ఆస్తి పై గృహ ఋణం పొందినారు. సదరు ఋణం తేది.30.04.2024 నాటికి ఎన్.పి.ఏ. అనగా నిరర్ధక ఆస్థిగా వర్గీకరించబడినది. అందుచే మీరు తేది.03.05.2024 నాటి డిమాండు నోటీసు ప్రకారం బకాయి మొత్తం చెల్లించవలసినదిగా కోరడమైనది.

స్థిరాస్తి వివరములు

గుంటూరు రిజిస్ట్రేషన్, గుంటూరు సబ్-జిల్లా మరియు రిజిస్ట్రేషన్, గుంటూరు గ్రామం, ప్లాట్ నెం.7 గా గల మున్సిపల్ డోర్ నెం.136-3-66, గుంటూరు సిటీ అసెస్‌మెంట్ నెం. 1021052464, రెడ్డిపాలెం రోడ్డు, ఆదిత్య నగర్, 1వ లేన్, గుంటూరు గ్రామ డి.నెం. 357/ఎ లో ఉన్న ఎ.2.72 సెంట్లు మరియు డి.నెం.258/బి లో ఎ.1-93 సెంట్లలో 168.1/2 చ॥గ॥లు లేదా 140.88 చ॥మీ॥ల స్థలమునకు హద్దులు : తూర్పు : ప్లాట్ నెం.8, దక్షిణం : 21 అ॥ల వెడల్పు రోడ్డు, పడమర : పప్పుల సుబ్బారెడ్డి గారికి మరియు ఇతరులకు చెందిన ఆస్తి, ఉత్తరం : ప్లాట్ నెం.6.

పై హద్దుల మధ్య విస్తీర్ణం 168.1/2 చ॥గ॥లు లేదా 140.88 చ॥మీ॥ల స్థలం ఆర్‌సిసి బిల్డింగ్‌తో డోర్, డోర్ వేస్, విండోస్ ట్రాన్స్‌ఫర్‌లతో సహా.

డిమాండ్ నోటీసు ప్రకారం మీరు బకాయి చెల్లించలేదు. అందుచే దిగువ సంతకందార అయిన అధీకృత అదికారి సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 8 తో చదివే సెక్షన్ 13(4) యొక్క ప్రొవిజన్ ప్రకారం సెక్యూర్డు స్థిరాస్తులను స్వాధీనం చేసికొన్నారు.

ఇందుమూలంగా కోరునది ఏమనగా లోన్ మొత్తం బకాయిలన్నీ అనగా తేది.03.05.2024 నాటికి బకాయిలు రూ.31,18,570/- దీనితో కాంట్రాక్టు రేటు ప్రకారం అయిన వడ్డీ & ఖర్చులు చెల్లించవలసినదిగా కోరియున్నారు. ఈ విషయము గురించి మీకు ఆఖరిసారిగా ఇచ్చిన చిరునామాకు రిజిష్టర్డు పోస్టు ద్వారా నోటీసును పంపియున్నాము. అది అందకుండానే తిరిగి వచ్చినది. అందుచే ఈ పత్రికా ప్రకటన జారీ చేయడమైనది.

ఇది ఆఖరిసారిగా సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్)లోని రూలు 8(6) ప్రకారం జారీ చేసిన నోటీసు. మీరు ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా పూర్తిగా బకాయి చెల్లించవలెను. విఫలమైనచో దిగువ సంతకందారు గారు వేలం తేదీ నిర్ణయించెదరు. వేలం నోటీసును ప్రచురించి సెక్యూర్డు స్థిరాస్తులను సెక్యూరిటైజేషన్ & రీ కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 ప్రకారం అమ్మకం చేసి, సెక్యూర్డు బకాయిలను రాబట్టుకొనెదరు.

తేది : 12.08.2024
ప్రదేశం : గుంటూరు
సం/- అధీకృత అధికారి
కేన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్

TATA
టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్
రిజిష్టర్డు చిరునామా: 11వ అంతస్తు, టవర్ ఏ, పెనిన్సులా బిజినెస్ పార్క్, గణపత్‌రావు కదం మార్గ్, లోయర్ ప్యారెల్, ముంబయి-400013.
బ్రాంచ్ చిరునామా: టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, డోర్ నెం.54-15/4సి/1, 5వ అంతస్తు, అర్‌కె గల్లెరియా, శ్రీనివాస్ బ్యాంక్ కాలనీ, సర్వీస్ రోడ్, స్వీట్ మ్యాజిక్ దగ్గర, ఎస్‌బిఐ బిల్డింగ్, విజయవాడ-520008.

స్థిరాస్తి అమ్మకం కొరకు అమ్మకపు ప్రకటన
(ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 9(1)తో చదవగల రూల్ 8(6) క్రింద)

ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 8(6) మరియు రూల్ 9(1) యొక్క నియమాలతో చదువబడే ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకపు ప్రకటన.

ఇందుమూలంగా సాధారణ ప్రజానీకానికి మరియు ప్రత్యేకించి దిగువ రుణగ్రహీత/ సహ-రుణగ్రహీత, లేదా వారి చట్టబద్ద వారసులు/ ప్రతినిధులు (రుణగ్రహీత)లకు ప్రకటన ఇవ్వడమేమనగా, టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (టిసిహెచ్ఎఫ్ఎల్)కు తాకట్టుపెట్టబడిన దిగువ వివరించిన స్థిరాస్తిని టిసిహెచ్ఎఫ్ఎల్ యొక్క అధీకృత అధికారిచే స్వాధీనం చేసుకోబడినది, అవి దిగువ పేర్కొనబడిన రుణగ్రహీత మరియు సహ-రుణగ్రహీతల నుండి బాకీపడిన బకాయిల రికవరీ కొరకు "ఎక్కడ ఉన్నది & అది అక్కడ అలాగే" మరియు "ఉన్నది ఉన్నట్టుగా మరియు ఏదేని రికోర్స్ లేకుండా ప్రాతిపదికన" 30-08-2024న విక్రయించబడుతుంది. రిజర్వు ధర మరియు ధరావత్తు దిగువ పేర్కొనబడినవి. ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా, అమ్మకంలో ఏవేని వాయిదాలు/నిలిపివేయుటలో ఏవేని గైర్హాజరులో, సదరు సెక్యూర్డ్ అసెట్/ఆస్తిని ఇ-వేలం ద్వారా సదరు 30-08-2024న మ.2.00గం.లకు విక్రయించబడుతుంది. బ్రాంచ్ చిరునామా: టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, డోర్ నెం.54-15/4సి/1, 5వ అంతస్తు, అర్‌కె గల్లెరియా, శ్రీనివాస్ బ్యాంక్ కాలనీ, సర్వీస్ రోడ్, స్వీట్ మ్యాజిక్ దగ్గర, ఎస్‌బిఐ బిల్డింగ్, విజయవాడ-520008 వద్ద విక్రయించబడుతుంది. ఇ-వేలంలో పాల్గొనుట కొరకు ధరావత్తు డిమాండ్ డ్రాఫ్ట్ కలిగియున్న సీల్డు ఎన్వలప్‌ను 29-08-2024న సా.5.00గం.ల వరకు లేదా ముందుగా టిసిహెచ్ఎఫ్ఎల్ యొక్క అధీకృత అధికారికి దాఖలు చేయబడాలి.

సెక్యూర్డ్ అసెట్/స్థిరాస్తి అమ్మకం అనునది "ఎక్కడ ఉన్నది అది అక్కడ షరతుపై" జరుపబడుతుంది, సంక్షిప్త వివరాలు దిగువ పేర్కొనబడినవి.

క్ర. సం.	రుణ ఖాతా నెం మరియు బ్రాంచ్	రుణగ్రహీత(లు)/సహ-రుణగ్రహీత(లు)/ చట్టబద్ద వారసులు/ చట్టబద్ద ప్రతినిధి/ హామీదారుల పేరు	డిమాండ్ నోటీసు ప్రకారం మొత్తం	రిజర్వు ధర	ధరావత్తు	స్వాధీనతా రకం
7.	10514991 & 10687761	శ్రీ.పడాల గోపి, శ్రీమతి పడాల అనురాధ, వర్ధన్ కిరణా	అగ్రిమెంట్ నెం.10687761 క్రింద మీరు చెల్లించాల్సిన బకాయిలు రూ.2,06,518/- మరియు అగ్రిమెంట్ నెం.10514991 క్రింద మీరుచెల్లించాల్సిన బకాయిలు రూ.13,95,487/- - మీరు చెల్లించాల్సిన మొత్తం రూ.16,02,005/- & 31-01-2022	Rs. 8,99,000/- (రూపాయలు ఎనిమిది లక్షల తొంబైతొమ్మిది వేలు మాత్రమే)	Rs. 89,900/- (రూపాయలు ఎనభైతొమ్మిది వేల తొమ్మిది వందలు మాత్రమే)	భౌతికంగా
స్థిరాస్తి యొక్క వివరణ: ఐటం-1: క్రిష్ణ జిల్లా, నున్నా సబ్-రిజిస్ట్రార్, విజయవాడ రూరల్ మండలం, నున్నా గ్రామపంచాయతీ మరియు గ్రామం ఆర్.ఎస్.నెం.758/2, సైట్ విస్తీర్ణం 2200చ.గ.లు. సరిహద్దులు: తూర్పు: బి భాస్కర్ రెడ్డి ఆస్తి & రోడ్డు, దక్షిణం: జెట్టి సాయిబాబా ఆస్తి, పడమర: సిహెచ్ వెంకటేశ్వర రావు ఆస్తి, ఉత్తరం: వై వెంకట్ రెడ్డి & ఇతరుల ఆస్తి, నివాసిత సైట్ యొక్క 2200చ.గ.లు లేదా 1839.48చ.మీ.ల విస్తీర్ణపు ఈ సరిహద్దుల మధ్య, బ్లాక్ నెం.1లోని 25చ.గ.లు లేదా 20.90చ.మీ.ల ఉమ్మడి సైట్ విస్తీర్ణపు పేర్కొనబడని వాటాకుగాను 1200చ.గ.లు లేదా 1003.32చ.మీ.లలో నిర్మించినది. ఐటం-2: క్రిష్ణ జిల్లా,అసిస్ట్ నెం.3327, డోర్ నెం.14-175/4జిగల 3వ అంతస్తు ఫ్లాట్ నెం.టిఎఫ్-జి, బ్లాక్ నెం.1, "మహేశ్వరి టవర్స్" పేరు మరియు శీర్షినలో నిర్మించిన అపార్ట్ మెంట్ పై పేర్కొన్న ఐటం నెం.1 ఆస్తి. సరిహద్దులు: తూర్పు: ఒపెన్ టు స్కై, మెట్లు మరియు ఉమ్మడి కారిడార్, దక్షిణం: ఓపెన్ టు స్కై, పడమర: ఫ్లాట్ నెం.టిఎఫ్-హెచ్, ఉత్తరం: ఉమ్మడి కారిడార్. అందుకు సంబంధించిన ఈస్‌మెంట్స్ యొక్క అన్ని హక్కులతోసహా ఉమ్మడి వసతులు అనగా మెట్లు, లిఫ్ట్, నీరు, డ్రైనేజీలోల్లఉమ్మడి హక్కులతోసహా అన్ని వసతులు, ఫిక్సర్లు, ఫిట్టింగులతో 100చ.అ.ల కార్ పార్కింగ్, 20అ.ల ఉమ్మడి ఏరియా, 680చ.అ.ల ప్లింత్ ఏరియా విస్తీర్ణపు 3వ అంతస్తులోని ఫ్లాట్ నెం.టిఎఫ్-జి పై సరిహద్దుల మధ్య.						
9	10556840	శ్రీ.బండి శ్రీనివాస్, శ్రీమతి బండి సాయి లక్ష్మి	రూ.9,41,379/- (రూపాయలు తొమ్మిది లక్షల నలబైఒకవేల మూడువందల డెబ్బైతొమ్మిది మాత్రమే) & 12.12.2022	Rs. 4,60,000/- (రూపాయలు నాలుగు లక్షల అరవైవేలు మాత్రమే)	Rs. 46,000/- (రూపాయలు నలబై ఆరు వేలు మాత్రమే)	భౌతికంగా
స్థిరాస్తి యొక్క వివరణ: రిజిష్టర్డు సేల్ డీడ్ నెం.1991/2019 ఆధారంగా శ్రీ. బండి శ్రీనివాస్ వారిపేరునగల ఆర్‌సి.నెం.225/4, 225/5, ఏపిసిఆర్‌డిఏ ఎల్‌పి నెం.28/2016, ఫ్లాట్ నెం.27, నందిగామా ఎస్ఆర్ఓ, చందర్లపాడు మండలం, ముప్పల గ్రామపంచాయతీ ఏరియా, ముప్పల గ్రామంలోని 150చ.గ.ల విస్తీర్ణపు మొత్తం భాగం సరిహద్దులు దిగు విధంగా కలవు: సరిహద్దులు: తూర్పు: 40-00 అ.ల వెడల్పు రోడ్డు 30-0 అడుగులు, దక్షిణం: ఫ్లాట్ నెం.26 45-0 అడుగులు, పడమర: ఇతరుల భూమి 30-0 అడుగులు, ఉత్తరం: ఫ్లాట్ నెం.28 సరిహద్దు 45-0 అ.లు. ఈ సరిహద్దుల మధ్య 150-0 చ.గజాల విస్తీర్ణం లేదా 125-419 చ.మీ.ల విస్తీర్ణంలో అన్ని సౌలభ్య హక్కులతో కూడిన ఓపెన్ ల్యాండ్.						
10	10605834	చిగురుపాటి శ్రీనివాస రావు శ్రీమతి చిగురుపాటి శ్రీ భాగ్యలక్ష్మి	Rs. 10,18,623/- ---------------- 12-08-2023	Rs. 6,90,000/- (రూపాయలు ఆరులక్షల తొంబైవేలు మాత్రమే)	Rs. 69,000/- (రూపాయలు అరవైతొమ్మిది వేలు మాత్రమే)	భౌతికంగా
స్థిరాస్తి యొక్క వివరణ: రిజిష్టర్డు సేల్ డీడ్ నెం.3356/2019 ఆధారంగా శ్రీ సి శ్రీనివాసరావు వారిపేరునగల ముప్పాల గ్రామ పంచాయతీ ఏరియా, ముప్పాళ్ల గ్రామం, చందర్లపాడు మండలం, ఆంధ్రప్రదేశ్, నందిగామ ఎస్ఆర్‌లో పరిధిలోని 150 చ.గ.ల విస్తీర్ణపు ఫ్లాట్ నెం.23, ఆర్ఎస్ నెం.225/4, 225/5, ఎల్‌పి నెం.28/2016 మొత్తం భాగం. సరిహద్దులు: తూర్పు: 40-00 అ.ల వెడల్పు రోడ్డు 30-0 అ.లు, పడమర: రావూరి విశ్వనాథం & ఇతరుల భూమి 30-0 అ.లు, ఉత్తరం: ఫ్లాట్ నెం.24 సరిహద్దు 45-0 అడుగులు, దక్షిణం: ఫ్లాట్ నెం.22 సరిహద్దు 45-0 అ.లు.						
11	TCHHL08 03000100 084395	శ్రీ మొదేంటి దుర్గ ప్రసాద్ శ్రీమతి మొందేటి రూపవతి	రూ.29,16,115/- (రూపాయలు ఇరవైతొమ్మిది లక్షల పదహారువేల ఒకవంద పదిహేను మాత్రమే) & 15.11.2022	Rs. 20,00,000/- (రూపాయలు ఇరవై లక్షలు మాత్రమే)	Rs. 2,00,000/- (రూపాయలు రెండు లక్షలు మాత్రమే)	భౌతికంగా
స్థిరాస్తి యొక్క వివరణ: రిజిష్టర్డు సేల్ డీడ్ నెం.2029/2017 ఆధారంగా శ్రీ.మొండేటి దుర్గప్రసాద్ వారిపేరునగల అంబాపురం గ్రామం, అంబాపురంగ్రామ పంచాయితీ ప్రాంతం, విజయవాడ రూరల్ మండలం, నున్న సబ్ రిజిస్ట్రీ, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్ లోని ఆర్ఎస్ నెం.99/4 & 99/5ఏ, ఆర్ఎల్‌పి నెం.361/2010/విజేఏ, ఫ్లాట్ నెం.61 డోర్ నెం.1-9 దగ్గరలోని 206.0 చ.గ.ల విస్తీర్ణంలో 36.0చ.గ.ల ఉమ్మడి విస్తీర్ణంతోపాటుగా 800.0చ.అ.ల నిర్మితమైన ఏరియాతో "లక్ష్మి శ్రీనివాస టవర్స్", 2వ అంతస్తులోని తూర్పువైపు ఫ్లాట్ నెం.ఎస్ఎఫ్-2 మొత్తం భాగం మరియు స్థలానికి సరిహద్దులు: తూర్పు: డి.రాజగోపాల రాజు మొదలైనవారు ఇతరులకు విక్రయించిన ఆస్తి 34.0 అడుగులు, దక్షిణం: పి.వర ప్రసాదమ్మ యొక్క ఫ్లాట్ నెం.60- 54.6 అడుగులు, పడమర: 33.0అ.ల వెడల్పు రోడ్డు 34.0అడుగులు, ఉత్తరం: పి.నరేంద్రబాబు యొక్క ఫ్లాట్ నెం.62-54.6 అడుగులు. ఫ్లాట్ సరిహద్దులు: తూర్పు: ఒపెన్ టు స్కై, దక్షిణం: ఒపెన్ టు స్కై, పడమర: ఉమ్మడి కారిడార్ & మెట్లు, ఉత్తరం: ఓపెన్ టు స్కై.						
12.	10229198	శ్రీ కొలగాని ఏడుకొండలు (ఋణగ్రహీత) శ్రీమతి కొలగాని వీర నాగమ్మ (సహ-ఋణగ్రహీత)	Rs.12,70,441/- & 16.11.2021	Rs. 5,45,000/- (రూపాయలు ఐదులక్షల నలబైఐదువేలు మాత్రమే)	Rs. 54,500/- (రూపాయలు యాభైనాలుగు వేల ఐదువందలు మాత్రమే)	భౌతికంగా
స్థిరాస్తి యొక్క వివరణ: కృష్ణా జిల్లా, జగ్గయ్యపేట సబ్-రిజిస్ట్రార్, సుబ్బాయి గూడెం గ్రామ పంచాయతీ మరియు గ్రామం, ఆర్ఎస్ నెం.35/2ఏ1ఏ, 35/2ఏ1బి, 35/2సి1, ఎల్‌పి నెం.53/2016 ఆధారంగా APCRDA విజయవాడ ద్వారా ఆమోదించిన లేఔట్‌కు సంబంధించి 248.75 చ.గ.ల విస్తీర్ణపు లేఔట్ ప్లాన్ ఫ్లాట్ నెం.207 మొత్తం. సరిహద్దులు: తూర్పు: ఫ్లాట్ నెం.208, దక్షిణం: ఫ్లాట్ నెం.206, పడమర: 40-0అ.ల వెడల్పు రోడ్డు, ఉత్తరం: ఇతర ఆస్తి. పేర్కొన్న సరిహద్దుల పరిధిలో 248.75 చ.గ.లు లేదా 207.97 చ.మీ.ల విస్తీర్ణంలో ఖాళీగా ఉన్న సైట్‌తో పాటు దానికి అనుబంధించబడిన హక్కులు మరియు హక్కులు.						
13.	10124413	శ్రీ ఎస్ కోటేశ్వరరావు శ్రీమతి ఎస్ పుష్పలత	రూ.20,72,293/- (రూపాయలు ఇరవైలక్షల డెబ్బైరెండువేల రెండువందల తొంబైమూడు మాత్రమే) & 12.10.2022	Rs.17,00,000/- (రూపాయలు పద్దిహేడు లక్షలు మాత్రమే)	Rs. 1,70,000/- (రూపాయలు ఒకలక్షా డెబ్బైవేలు మాత్రమే)	భౌతికంగా
స్థిరాస్తి యొక్క వివరణ: రిజిష్టర్డు సేల్ డీడ్ నెం.12939/2017 ఆదారంగా శ్రీ.సంకబత్తుల కోటేశ్వర రావు వారి పేరునగల కృష్ణా జిల్లా, ఎస్ఆర్ఓ జగ్గయ్యపేట పరిధిలోని భీమవరం గ్రామం మరియు గ్రామపంచాయతీ, వత్సవాయి మండలంలోని రిఫరెన్స ఆర్‌సి నెం.సిఎజి5-10/2013 తేది.02.04.2015, టిఎల్‌పి నెం.141/2015/ఆర్ క్రింద ఆమోదిత డి.టి.సి.పి.లేఔట్ నెం.3217/138/2015/ఆర్3 ప్రకారం ఫ్లాట్ నెం.115, ఆర్.ఎస్.నెం.లు 327/1బి, 2, 3, 328/1(పి), 2ఏ1, 2ఏ2, 2బి మరియు 330/2ఏ(పి) & 327/2లోని ఎక 2.00 సెంట్లలోని 516చ.గ.ల విస్తీర్ణపు మొత్తం భాగం. సరిహద్దులు: తూర్పు:33-0 అ.ల వెడల్పు రోడ్డు 99-0 అ.లు, పడమర: ఫ్లాట్ నెం.138,137,136లోని ఆస్తి 99-0అ.లు, ఉత్తరం: ఫ్లాట్ నెం.128లో ఆస్తి 47-0 అ.లు, దక్షిణం: ఫ్లాట్ నెం.124లోని ఆస్తి 47-0 అ.లు.						
14	10421835	శ్రీ వరద కోటేశ్వర రావు శ్రీమతి వరద లోక కళ్యాణి	రూ.9,83,782/- (రూపాయలు తొమ్మిది లక్షల ఎనభైమూడువేల ఏడువందల ఎనభైరెండు మాత్రమే) & 15.11.2022	Rs. 6,85,000/- (రూపాయలు ఆరులక్షల ఎనభైఐదువేలు మాత్రమే)	Rs.68,500/- (రూపాయలు అరవై ఎనిమిది వేలుమాత్రమే)	భౌతికంగా
స్థిరాస్తి యొక్క వివరణ రిజిష్టర్డు సేల్ డీడ్ నెం.5689/2018 ఆధారంగా శ్రీ.వరద కోటేశ్వర రావు వారిపేరునగల రావికంపాడు శివారులోని షేర్ ఎండి పేట్, జగ్గయ్యపేట మండలం, ఎస్ఆర్ఓ జగ్గయ్యపేట, కృష్ణా జిల్లాలోని "సిద్ధార్థ టౌన్‌షిప్', ఎల్‌పి నెం.49/2016/విజేఏ, ఫ్లాట్ నెం.31, సర్వే నెం.56లోని సైట్ యొక్క ఎక 11.50 సెంట్ల విస్తీర్ణపు మొత్తం భాగం మరియు ఈ క్రింది విధంగా సరిహద్దులు: సరిహద్దులు: తూర్పు: 40అ.లవెడల్పు రోడ్డు-36 అ.లు, దక్షిణం: ఫ్లాట్ నెం.30-50 అ.లు, పడమర: ఫ్లాట్ నెం.55-36 అ.లు, ఉత్తరం:ఫ్లాట్ నెం.32లో స్థలం-50 అ.లు. ఈ సరిహద్దుల పరిధిలో 200 చదరపు గజాల ఓపెన్ ఫ్లాట్						
15	9870408	వెంకటేశ్వరరావు మొంద్రు, మొంద్రు సునీత	రూ.13,39,605/- (రూపాయలు పదమూడులక్షల ముప్పైతొమ్మిదివేల ఆరువందల ఐదు మాత్రమే) & 05.02.2024	Rs. 13,07,000/- (రూపాయలు పదమూడు లక్షల ఏడువేలు మాత్రమే)	Rs. 1,30,700/- (రూపాయలు ఒకలక్షా ముప్పైవేల ఏడు వంద మాత్రమే)	భౌతికంగా
స్థిరాస్తి యొక్క వివరణ రిజిస్టర్డ్ సేల్ డీడ్ నెం.896/2017 ఆధారంగా శ్రీమతి మొంద్రు సునీత వారిపేరునగల నాగవరప్పాడు గ్రామం, గుడివాడ మున్సిపల్ ఏరియా మరియు గుడివాడ మండలం, గుడివాడ సబ్-రిజిస్ట్రీ, కృష్ణా జిల్లాలోని ఆర్ఎస్ నెం.193/2లోని 145.2 చ.గ.ల విస్తీర్ణపు సైటు మొత్తం భాగం మరియు ఈ క్రింది విధంగా సరిహద్దులు ఉన్నాయి: సరిహద్దులు: తూర్పు: గంటా నిర్మల కుమారికి చెందిన సైటు- 42.6అ.లు, దక్షిణం: అరికిపాటి యేసుమ్మకు చెందిన ఇల్లు & స్థలం-29.6 అ.లు, పడమర: మున్సిపల్ రోడ్-45.0అ.లు, ఉత్తరం: మలిరెడ్డి విజయ రామి రెడ్డి & నాయుడుకు చెందిన సైటు-30.0అ.లు. సరిహద్దుల లోపల 145.2 చ.గ.లు లేదా 121.40 చ.మీ.ల విస్తీర్ణపు ఖాళీ స్థలం.						

వేలం వద్ద సర్వజనులను వ్యక్తిగతంగా వారిబిడ్(లు) దాఖలుచేయవలసిందిగా కోరబడుచున్నవి. రుణగ్రహీతలు/ సహ-రుణగ్రహీతలకు ఈ నోటీసు ప్రచురణ తేది నుండి 15 రోజుల్లోపు తదుపరి వడ్డీతో పూర్తి బకాయిలను చెల్లించుటకు చివరి అవకాశం ఇవ్వబడుతున్నది, విఫలం చెందితే షెడ్యూలు ప్రకారం స్థిరాస్తి విక్రయించబడును. అధీకృత అధికారికి వడ్డీ& ఖర్చులు (అమ్మకం ఖర్చులతోసహా), పై పేర్కొన్న బకాయి మొత్తాలను చెల్లించినట్లైతే లేదా వేలం తేదికి ముందు అట్టి సెక్యూర్డ్ డెట్ మొత్తాలను వడ్డీ మరియు ఖర్చులను చెల్లించినట్లు అతని సంతృప్తి మేరకు రుజువును ఇచ్చినట్లైతే ఇ-వేలం నిలిపి వేయబడుతుంది. ఈ అమ్మకంతో సంబంధించి విధులను నిర్వహించుటకు వేరే ఏ అధికారి లేదా ఇతర వ్యక్తి లేరు, అయితే, నేరుగా లేదా నేరుగా కాకుండా స్థిరాస్తి అమ్మకంలో ఏవేని ఆసక్తి ఉన్న హాజరవచ్చును.

ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లో నిర్దేశించిన నియమాలు మరియు దిగువ తదుపరి షరతుల ప్రాతిపదికన అమ్మకం ఉంటుంది:

గమనిక: ఆస్తుల ఇ-వేలం అనునది 30-08-2024న మ.2.00గం.లు నుండి మ.3.00గం.ల మధ్య 10 నిమిషాల చొప్పున పరిమిత పొడిగింపుతో పోర్టల్: http://bankauctions.in/ ద్వారా చేపట్టబడును.

నియమ మరియు నిబంధనలు:

1) ఇందు దిగువ షెడ్యూలులో ప్రత్యేకించి సూచించినవి క్రింది సంతకందారు యొక్క సమాచారం మేరకు ఉంది, కాని ఈ ప్రకటనలో ఏవేని లోపాలు, తప్పులకు క్రింది సంతకందారు బాధ్యులు కారు. బిడ్ మొత్తంలో ఏవేని వివాదం ఏర్పడిన సందర్భంలో లేదా బిడ్డరుదారుగా, సెక్యూర్డ్ క్రెడిటర్ నిర్ణయం ప్రాతిపదికన మరొకసారి స్థిరాస్తి వేలం పెట్టబడుతుంది. 2) స్థిరాస్తిని రిజర్వు ధరకు తక్కువకు విక్రయించబడదు. 3) బిడ్ పెంపుదల మొత్తం: రూ.10,000/- (పది వేలు మాత్రమే). 4) ఆస్తి కొనుగోలు కొరకు దాఖలుచేయబడిన బిడ్స్‌అన్నీ "టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్" పేరున బ్రాంచ్ చిరునామా వద్ద చెల్లుబడునట్లుగా డిమాండ్ డ్రాఫ్ట్ రూపంలో పై పేర్కొన్నట్లుగా ధరావత్తు కలిగియుండవలెను. వేలం తరువాత గెలుపొందని బిడ్డరుదారులకు డిమాండ్ డ్రాఫ్టులు తిరిగి ఇచ్చి వేయబడుతాయి. ఎన్ఇఎఫ్టీ/ ఆర్టీజిఎస్/ఐఎంపిఎస్ ద్వారా ధరావత్తు చెల్లింపుకు దయచేసి అధీకృత అధికారిని సంప్రదించండి. 5) అత్యధిక బిడ్డరుదారును గెలుపొందిన బిడ్డరుదారుగా ప్రకటించబడును మరియు బిడ్‌కు చట్టబద్ధంగా అర్హుడైనాడని అతన్ని/ఆమెకు సమకూర్చబడుతుంది మరియు బిడ్ మొత్తం రిజర్వు ధరకు తక్కువగా లేదని సమకూర్చబడుతుంది. ఇది అధీకృత అధికారి నిర్ణయం మేరకు ఆఫర్ ధర స్పష్టతలేనట్లు భావించబడి రద్దు చేయబడుతుంది. 6) కారణాలకు రికార్డుచేయబడిన, అధీకృత అధికారి నిర్ణయం మేరకు అమ్మకం నిలిపి వేయబడవచ్చు/ వాయిదా వేయబడవచ్చును. 7) ముందస్తు అనుమతితో స్థిరాస్తి 20-08-2024న ఉ.11.00 గం.ల నుండి సా.5.00గం.ల మధ్య తనిఖీ చేసుకోవచ్చును. 8) గెలుపొందిన బిడ్డరుగాప్రకటించబడిన వ్యక్తి, ప్రకటించబడిన తరువాత వెంటనే 24 గంటల్లోగా అధీకృత అధికారికి కొనుగోలుచేసిన సొమ్ము/ బిడ్ మొత్తానికి ఇరువై-ఐదుశాతం డిపాజిట్ చేయవలసి ఉంటుంది మరియు అట్టి డిపాజిట్ చేయుటలో విఫలం చెందినట్లైతే, తాజా వేలం/ప్రైవేట్ ట్రీటి ద్వారా అమ్మకం పెట్టుటకు ఆస్తి జప్తు చేబయడుతుంది. 9) పై విధంగా ప్రారంభ డిపాజిట్ చేసిన, కొనుగోలు చేసిన మొత్తాలు యొక్క మిగతా మొత్తాలను ఆస్తి అమ్మకం ఆమోదించబడిన తేదికి ముందు 15వ రోజున లేదా ముందుగా అధీకృత అధికారికి కొనుగోలుదారుచే చెల్లించవలసి ఉంటుంది లేదా 15వ రోజున ఆదివారం లేదా ఇతర సెలవుదినమైనచో, 15వ రోజున తరువాత మొదటి ఆఫీసు దినమున చెల్లించవలసి ఉంటుంది. 10) పైన పేర్కొన్న కాలవ్యవధిలోగా ఏవేని చెల్లింపులు చేయుటలో డిఫాల్టిచెందిన సందర్భంలో, ఆస్తిని తాజావేలం/ప్రైవేట్ ట్రీటి అమ్మకంకు పెట్టబడును. ధరావత్తుతోపాటు డిపాజిట్‌చేసిన మొత్తాలను టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్‌చే జప్తు చేయబడుతుంది మరియు డిఫాల్టి చెందిన కొనుగోలుదారు ఆస్తికి అన్ని క్లెయింలు పోగొట్టుకుందురు. 11) ఆస్తికి సంబంధించి టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్‌కు తెలిసిన ఏవేని రుణభారాల వివరాలు: పై పట్టిక ప్రకారం ఉండును. ఆస్తి పన్ను, ఎలక్ట్రిసిటి బకాయిగల చట్టబద్దమైన బాకీతోసహా ఆస్తిపైగల రుణభారాల గురించి ఆసక్తిగల బిడ్డరుదారు స్వంతగా స్వతంత్రంగా విచారణ చేసుసుకోవాల్సిందిగా సలహా ఇవ్వబడినది. 12) ఇ-వేలంపై ఆన్‌లైన్ శిక్షణకు విధానం కొరకు లేదా ఏవేనిఇతర వివరాలకు నిర్ణీత బిడ్డరుదారులు వీరిని సంప్రదించవచ్చు: సర్వీస్ ప్రొవైడర్, మెసర్స్ 4-క్లోజర్, బ్లాక్ నెం.605ఏ, 6వ అంతస్తు, మైత్రివనం కమర్షియల్ కాంప్లెక్స్, అమీర్‌పేట్, హైదరాబాద్-500038, దీని కో-ఆర్డినేటర్లు శ్రీ.అరిజిత్ కుమార్ దాస్, నెం.8142000725, 8142000066, 8142000062, ఇమెయిల్: arijit@bankauctions.in మరియు ఇమెయిల్: info@bankauctions.in లేదా మనీష్ బన్సాల్, ఇమెయిల్ ఐడి: Manish.Bansal@tatacapital.com, అధీకృత అధికారి, మొబైల్ నెం: 8588983696. వాట్సాప్ నెంబరు- 9999078669 పై దయచేసి మీ ప్రశ్నను పంపండి. 13) అత్యధిక ప్రకటించిన బిడ్ మొత్తంలో అత్యధిక బిడ్డరుదారుచే 1% టిడిఎస్ చెల్లించాలి. అవసరమైన చెల్లింపును యజమాని/ రుణగ్రహీతల పాన్‌లో అత్యధిక బిడ్డరుచే డిపాజిట్ చేయాలి మరియు చలాన్ కాపీని మా కంపెనీకి సమర్పించాలి. 14) పై పేర్కొన్న వివరాలకు దయచేసి సెక్యూర్డ్ క్రెడిటర్ వెబ్‌సైట్: http://surl.li/jcluxe లో ఇవ్వబడిన దిగువ లింకును పరిశీలించవచ్చును. 15) దయచేసి లింక్‌నుకూడాను దర్శించండి: https://www.tatacapital.com/property-disposal.html

దయచేసి గమనించండి: ఈ ఆస్తి యొక్క అమ్మకం/ వేలం కొరకు పేర్కొన్న వేలం పార్ట్‌నర్ కాకుండా ఎవరైనా బ్రోకర్/ ఏజెంట్‌ను టిసిహెచ్ఎఫ్ఎల్ నియమించలేదు. ఈ విషయంలో అన్ని ప్రశ్నలు & విచారణ కొరకు క్రింది సంతకందారు లేదా అధీకృత అధికారిని మాత్రమే ఆసక్తిగల పార్టీలు సంప్రదించాలి.

ప్రదేశం: ఆంధ్రప్రదేశ్
తేది: 13-08-2024
సం/- అధీకృత అధికారి,
టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

బెంగాల్‌లో ట్రైనీ డాక్టర్‌పై అత్యాచారం, హత్యకు నిరసనగా సోమవారం ఆందోళన చేస్తున్న వైద్యులు, వైద్య విద్యార్థులు

జూనియర్ డాక్టర్‌పై హత్యాచారానికి నిరసనగా

దేశవ్యాప్తంగా జూడాల సమ్మె

- ఆర్‌జి కార్ మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ రాజీనామా
- సిబిఐ దర్యాప్తే కావాలంటున్న డాక్టర్లు
- బాధితురాలి ఇంటికి మమత

న్యూఢిల్లీ : కోల్‌కతాలోని ఆర్‌జికార్ మెడికల్ కాలేజీలో జూనియర్ డాక్టర్‌పై అత్యాచారం, హత్య కేసులో నిందితులను కఠినంగా శిక్షించాలని, మృతురాలికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ రెసిడెంట్ డాక్టర్స్ అసోసియేషన్ (ఎఫ్ఒఆర్‌డిఎ) సోమవారం దేశవ్యాప్తంగా సమ్మె చేపట్టింది. పలు ఆస్పత్రుల ఎదుట జూనియర్ డాక్టర్లు ఆందోళన నిర్వహించారు. ఢిల్లీలోని లోక్‌నాయక్ హాస్పిటల్, డాక్టర్ రామ్ మనోహర్ లోహియా ఆస్పత్రి ఇంకా పలు ఆస్పత్రుల ఎదుట డాక్టర్లు ధర్నాలు చేశారు. బాధితురాలికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఎఫ్ఒఆర్‌డిఎ ప్రధాన కార్యదర్శి సర్వేష్ పాండే మీడియాతో మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా మూడు లక్షల మందికి పైగా డాక్టర్లు ఈ ఆందోళనలో పాల్గొన్నారని చెప్పారు.

డిమాండ్లు నెరవేరుస్తామని రాత పూర్వక హామీ ఇవ్వాలని, అప్పటివరకు సమ్మె ఆపేది లేదని చెప్పారు. సిబిఐ దర్యాప్తు చేపట్టాలని, ఫాస్ట్ ట్రాక్ కోర్టును ఏర్పాటు చేయాలని, అన్ని ఆస్పత్రుల్లోనూ కేంద్ర రక్షణ చట్టాన్ని అమలు చేసేందుకు కమిటీని ఏర్పాటు చేయాలని వైద్యులు కోరుతున్నారు. ఎఫ్ఒఆర్‌డిఎ భారత్ అధ్యక్షుడు డాక్టర్ అవిరల్ మాథుర్ మాట్లాడుతూ, అత్యవసర సేవలు కొనసాగుతాయని చెప్పారు. సంబంధిత అధికారులతో తాము మాట్లాడుతున్నామని, తమ డిమాండ్లు నెరవేరుతాయన్న నమ్మకం తమకు వుందని చెప్పారు. రామ్ మనోహర్ లోహియా ఆస్పత్రి వద్ద ఆందోళన జరుపుతున్న డాక్టర్లలో ఒకరు మీడియాతో మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం జరుపుతున్న దర్యాప్తు పక్షపాత ధోరణితో కొనసాగుతోందని, అందువల్ల ఈ కేసులో సిబిఐ ఫాస్ట్ ట్రాక్ దర్యాప్తు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఇది ఇద్దరు ముగ్గురు వ్యక్తులు కలిసి పాల్పడిన ఘాతుకమని అన్నారు. 'డాక్టర్ల డ్యూటీ రూమ్‌లో ఇది జరిగినపుడు ఆ అమ్మాయి రాత్రి పూట ఒంటరిగా ఏం చేస్తోంది.' అంటూ వ్యాఖ్యలు చేసిన అధికారులను తక్షణమే తొలగించాలన్నారు.

మెడికల్ కాలేజి ప్రిన్సిపల్ రాజీనామా

జూనియర్ డాక్టర్‌పై ఈ నెల 9న హత్యాచార ఘటనకు దేశవ్యాప్తంగా ఆగ్రహావేశాలు వ్యక్తమవుతుండటంతో, ఆర్‌జికార్ మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ సందీప్ ఘోష్ సోమవారం తన పదవికి రాజీనామా చేశారు. మృతురాలు తన కుమార్తె వంటిదని, ఒక తండ్రిగా ఆ బాధ తనకు తెలుసునని, అందువల్లే తన పదవికి రాజీనామా చేస్తున్నానని డాక్టర్ సందీఫ్ ఘోష్ విలేకర్లకు చెప్పారు. ఆస్పత్రి మెడికల్ సూపరింటెండెంట్ సంజయ్ వశిష్ఠను ఆదివారం పదవి నుండి తొలగించారు. పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ సోమవారం బాధితురాలి ఇంటికి వెళ్లి ఆమె తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులతో మాట్లాడారు. కుటుంబ సభ్యులు కోరుకుంటే కేంద్ర దర్యాప్తు సంస్థలతో దర్యాప్తు చేయించడానికి తనకెలాంటి ఇబ్బంది లేదని ఆమె తెలిపారు. సంఘటన జరిగిన ఈ నెల 9వ తేదీనాటి రాత్రి విధుల్లో వున్న ముగ్గురు జూనియర్ డాక్టర్లు, ఒక హౌస్ స్టాఫ్‌ను కోల్‌కతా పోలీసులు విచారణకు పిలిచారు.

రాష్ట్రంలో కొవ్వొత్తుల ర్యాలీ

- నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్

ప్రజాశక్తి - యంత్రాంగం

విశాఖలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య విద్యార్థులు

కోల్‌కతాలోని ఆర్‌జి కెఎఆర్ మెడికల్ కాలేజీకి చెందిన పీజీ విద్యార్థినిపై అత్యాచారం, హత్య ఘటనను నిరసిస్తూ విశాఖ ఆంధ్ర మెడికల్ కళాశాల, గుంటూరు, తిరుపతి శ్రీవెంకటేశ్వర మెడికల్ కళాశాల, గుంటూరు మెడికల్ కళాశాల విద్యార్థులు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఆంధ్ర మెడికల్ కాలేజీ నుంచి కెజిహెచ్ ఇన్ గేట్ వరకు ఈ నిరసన ర్యాలీ సాగింది. ఆ దారుణ ఘటనను ప్రతి ఒక్కరూ ఖండించాలని కోరారు. నిందితులను కఠినంగా శిక్షించాలని, కేసును సిబిఐచే విచారణ చేయించాలని డిమాండ్ చేస్తూ విజయవాడలో జూనియర్ వైద్యుల సంఘం ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో నిరసన చేపట్టారు. వైద్యులపై జరుగుతున్న దాడులను అరికట్టాలని నినదించారు. ఆంధ్ర మెడికల్ కాలేజ్ జూనియర్ డాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ టి.పృథ్వీరాజ్, ఉపాధ్యక్షులు డాక్టర్ ఓహ్ రాపేటి, కార్యదర్శి వై.రాజ్ వివేక్ మాట్లాడారు. వైద్యులపై దాడులు, హత్యలు హేయమన్నారు. ఈ దారుణ ఘటనను ఇండియన్ మెడికల్ అసోసియేషన్ తెనాలి శాఖ తీవ్రంగా ఖండించింది. స్థానిక బోస్ రోడ్డులోని ఐఎంఎ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో అధ్యక్షులు డాక్టర్ జె.విజయలక్ష్మి మాట్లాడుతూ... యువ వైద్యురాలు హత్యకు గురి కావడం బాధాకరమన్నారు. ఇటువంటి చర్యలు పునరావృతం కాకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఐఎంఎ కార్యదర్శి డాక్టర్ వి పవని ప్రియాంక మాట్లాడుతూ.. ప్రజల ప్రాణాలను కాపాడే వైద్యులకు రక్షణ లేకపోవడం అత్యంత హేయమైన పరిణామమన్నారు.

కవితకు మధ్యంతర బెయిల్ ఇవ్వలేం : సుప్రీం

- ఇడి, సిబిఐకి నోటీసులు

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

ఢిల్లీ లిక్కర్ కేసులో అరెస్టై తీహార్ జైలులో ఉన్న బిఆర్‌ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు ఇప్పుడే మధ్యంతర బెయిల్ మంజూరు చేయలేమని సర్వోన్నత న్యాయస్థానం పేర్కొంది. కేంద్ర దర్యాప్తు సంస్థలు ఇడి, సిబిఐ వాదనల తరువాత నిర్ణయం తీసుకుంటామని వెల్లడించింది. ఇడి, సిబిఐ కేసుల్లో బెయిల్ కోరుతూ ఈ నెల 8న ఆమె సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్ సోమవారం జస్టిస్ బిఆర్ గవాయ్, జస్టిస్ కెవి విశ్వనాథన్‌తో కూడిన ద్విసభ్య ధర్మాసనం విచారణ జరిపింది. కవిత తరపున సీనియర్ న్యాయవాదులు ముకుల్ రోహిత్గీ, విక్రమ్ చౌదరి హాజరై వాదనలు వినిపించారు. అనంతరం దర్యాప్తు సంస్థలు ఇడి, సిబిఐకి నోటీసులు జారీ చేస్తున్నట్లు ధర్మాసనం పేర్కొంది. తదుపరి విచారణను ఈ నెల 20కు వాయిదా వేసింది.

కృష్ణా ట్రిబ్యునల్‌లో ఎపి కౌంటర్ దాఖలు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

కృష్ణా జలాల వాటాల పంపిణీకి సంబంధించిన కేసులో న్యూఢిల్లీలో కెడబ్ల్యుడిటి-2 ట్రిబ్యునల్‌లో వాదనలు జరిగాయి. ఈ సందర్భంగా తెలంగాణ స్టేట్‌మెంట్ ఆఫ్ కేసుకు ప్రతిగా ఆంధ్రప్రదేశ్ కౌంటర్ దాఖలుచేసింది. కాగా గత జూన్‌లోనే ఎపి స్టేట్‌మెంట్ ఆఫ్ కేసుకు సంబంధించి తెలంగాణ కౌంటర్ దాఖలు విషయం తెలిసిందే. రెండు రాష్ట్రాల కౌంటర్ అఫిడవిట్లు భారీ పుస్తకాల తరహాలో ఉన్నాయి. కౌంటర్ అఫిడవిట్లకు ప్రత్యామ్నాయంగా ఇరు రాష్ట్రాలు రిజాయిండర్ అఫిడవిట్లు దాఖలు చేయడానికి ట్రిబ్యునల్ రెండు వారాల అనుమతి ఇచ్చింది. ఇదిలావుండగా రెండు రాష్ట్రాల నుంచి తమ తమ సమస్యలను వివరిస్తూ ఈ నెల 28, 29 తేదీల నాటికి నివేదికలు సమర్పించాలని ట్రిబ్యునల్ ఆదేశించింది.

శిసోడియా తీర్పు సెంథిల్ బాలాజీకి వర్తిస్తుందా ?

- న్యాయస్థానంలో చర్చ
- సుప్రీం తీర్పు రిజర్వ్

ఇడి న్యూఢిల్లీ : సుదీర్ఘంగా జైల్లో గడపడం, విచారణలో జాప్యం వంటి కారణాలు తమిళనాడు మాజీ మంత్రి వి.సెంథిల్ బాలాజీ కేసులో వర్తించబోవని ఇడి సోమవారం తెలిపింది. ఇవే కారణాలు ఎక్సైజ్ పాలసీ కేసులో ఢిల్లీ డిప్యూటీ ముఖ్యమంత్రి మనీష్ శిసోడియాకు బెయిల్ రావడానికి ఉపకరించాయి. ఉద్యోగాలకు నగదు కుంభకోణంతో ముడిపడిన మనీ లాండరింగ్ కేసులో బాలాజీ బెయిల్ కోరుతున్నారు. వేర్వరు కేసుల్లో బాలాజీ, శిసోడియా ఇరువురూ మనీ లాండరింగ్ అభియోగాలనే ఎదుర్కొంటున్నారు. బాలాజీ బెయిల్ పిటిషన్‌పై తీర్పును జస్టిస్ ఎ.ఎస్.ఓఖా నేతృత్వంలోని బెంచ్ రిజర్వ్ చేసుకుంది.

శిసోడియాకు బెయిల్ విషయంలో ఈ నెల 9న సుప్రీం ఇచ్చిన తీర్పును బెంచ్, ఇడి దృష్టికి తీసుకువచ్చింది. దానికి ఇడి తరపున వాదనలు వినిపిస్తున్న సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా అభ్యంతరం వ్యక్తం చేశారు. బాలాజీ, ప్రభుత్వంతో కుమ్మక్కయ్యారని అన్నారు. పైగా బాలాజీ సోదరుడు ఇంకా పరారీలోనే వున్నారని, సాక్షులు ఎదురు తిరుగుతున్నారని చెప్పారు. ఈ కుంభకోణం బాధితుల తరపున వాదిస్తున్న అడ్వకేట్ గురు కృష్ణకుమార్ మాట్లాడుతూ, అవినీతికి పాల్పడిన బాలాజీని విచారించేందుకు ప్రభుత్వం అనుమతి ఇవ్వకపోవడం వల్లనే విచారణలో జాప్యం జరుగుతోందన్నారు.

త్రిపురలో ఫలితాల తారుమారుకు బిజెపి కుయుక్తులు !

- కౌంటింగ్ కేంద్రాల్లోకి మారణాయుధాలతో గూండాలు
- తక్షణమే ఫలితాల వెల్లడికి సిపిఎం డిమాండ్

అగర్తలా : త్రిపుర పంచాయతీ ఎన్నికల ఫలితాలను తారుమారు చేసేందుకు బిజెపి బిజెపి కుయుక్తులు పన్నుతోంది. గత గురువారం జరిగిన పంచాయతీ ఎన్నికల్లో రికార్డు స్థాయిలో 79.06శాతం ఓట్లు పోలయ్యాయి. రాష్ట్రవ్యాప్తంగా 35 ఓట్ల లెక్కింపు కేంద్రాల్లో ఓట్ల లెక్కింపు సోమవారం ప్రారంభమైంది. ఫలితాలను తారుమారు చేసేందుకు బిజెపి అన్ని రకాల ట్రిక్కులను ప్రయోగిస్తోందని త్రిపుర రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌కు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జితేంద్ర చౌదరి ఒక లేఖ రాశారు. సిపిఎం అభ్యర్థులు పలు సీట్లలో ఆధిక్యతలో వున్నారని సెపాహిజలా జిల్లా పరిధి కతాలియాలో గ్రామ పంచాయితీ కౌంటింగ్ సెంటర్ నుండి తొలుత వార్తలు వెలువడ్డాయని, పాలక బిజెపి దుండగులు అర్ధంతరంగా కౌంటింగ్ హాల్లోకి కత్తులు, కర్రలు, ఇనుప రాడ్‌లు వంటి మారణాయుధాలతో చొరబడి ప్రతిపక్షాలకు చెందిన కౌంటింగ్ ఏజెంట్లపై దాడికి ప్రయత్నించారని ఆ లేఖలో పేర్కొన్నారు. కౌంటింగ్ జరుగుతున్న హాళ్లకు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేశామని చెబుతున్న ప్రభుత్వం, వారు ఎలా లోపలకు చొరబడ్డారో చెప్పాలని సిపిఎం పేర్కొంది. సాయుధులైన పాలక దుండగులు ప్రజా తీర్పును దోచేయడానికి చేసిన ప్రయత్నంగా ఇది కనిపిస్తోందని సిపిఎం విమర్శించింది.

దక్షిణ త్రిపుర జిల్లాలోని బెలోనియాలో కౌంటింగ్ హాళ్లలో ప్రతిపక్ష కౌంటింగ్ ఏజెంట్లపై దాడి చేసి బయటకు తోసివేశారని సిపిఎం పేర్కొంది. పాలనా యంత్రాంగం అధికారులు, భద్రతా అధికారులు అందరూ అక్కడే వున్నా ఎవరూ స్పందించలేదని పేర్కొంది. దాంతో సిపిఎం కౌంటింగ్ ఏజెంట్లు ఆ కౌంటింగ్ హాల్ నుండి ఎలాగో తప్పించుకుని బయటపడి ప్రాణాలు కాపాడుకోవాల్సి వచ్చిందని తెలిపింది. తన తలకు గాయమైందని ఒక కౌంటింగ్ ఏజెంట్ వెల్లడించారు.

చాలా కౌంటింగ్ హాళ్లలో చాలా గ్రామ పంచాయితీ సీట్ల వరకు కౌంటింగ్ పూర్తయిందని కూడా తెలుస్తోంది. ప్రతిపక్షాలు అనేక సీట్లను గెలిచినా సంబంధిత ఆర్‌ఓలు ఏ ఒక్క దాంట్లోనూ ఫలితాలు ప్రకటించలేదు. ఫలితాలు తమకు అనుకూలంగా వచ్చేలా ఈ రాత్రికి ఫలితాలను తారుమారు చేసేందుకు గానూ ప్రతిపక్షాలు గెలిచిన సీట్లలో రీ కౌంట్ జరిగేలా ఆర్‌ఓలపై బిజెపి ఒత్తిడి తీసుకురాగలదన్న భయాందోళనలను సిపిఎం త్రిపుర రాష్ట్ర కార్యదర్శి జితేంద్ర చౌదరి ఆ లేఖలో వ్యక్తం చేశారు.

ఇటువంటి పరిస్థితుల్లో కతాలియా బ్లాక్‌లో ఓట్ల లెక్కింపును తక్షణమే ఆపేలా ఆదేశాలు జారీ చేయాలని, సరైన రీతిలో బ్యాలెట్ బాక్స్‌లను కాపాడేందుకు చర్యలు తీసుకోవాలని సిపిఎం కోరింది. ఇప్పటివరకు ఓట్ల లెక్కింపు పూర్తయిన చోటల్లా ఎలాంటి జాప్యం లేకుండా ఫలితాలను ప్రకటించాలని డిమాండ్ చేసింది. ఎలాంటి ఆటంకం లేకుండా ఓట్ల లెక్కింపు ప్రక్రియ కొనసాగేలా చూసేందుకు అన్ని కౌంటింగ్ హాళ్లలో అదనపు బలగాలతో భద్రతను పటిష్టం చేయాలని సిపిఎం కోరింది.

వ్యాపారంలోనూ వీడని వివక్ష

- ఓ అధ్యయనంలో వెల్లడి

న్యూఢిల్లీ : తరతరాలుగా సామాజిక వివక్షకు గురవుతూ వస్తున్న అణగారిన వర్గాలు మరీముఖ్యంగా దళితులు వ్యాపార వాణిజ్య రంగాల్లోనూ వివక్షను ఎదుర్కొంటున్నారు. అగ్రవర్ణాలకు చెందిన వ్యాపారుల ఆదాయానికి, దళిత వ్యాపారుల ఆదాయానికి మధ్య తేడా 18 శాతం దాకా ఉంటోంది. జనాభాలో వేర్వేరు తరగతులకు చెందిన వ్యాపారులు పొందుతున్న ఆదాయాలపై నిర్వహించిన అధ్యయనంలో ఈ విషయం వెల్లడైంది. దళిత సమాజం ఎదుర్కొంటున్న కనిపించని వివక్ష ఈ ఆదాయాల్లో ప్రస్ఫుటమవుతోందని పరిశోధకులు వివరించారు. సమాజంలోని అన్ని సెక్షన్లతో దళిత వ్యాపారులు మంచి సంబంధాలు కొనసాగిస్తున్నప్పటికీ వారి ఆదాయాలు పెరగడానికి అవి ఉపయోగపడడం లేదు. అయితే ఇవే సంబంధాలు ఒబిసిలు, ఎస్‌టిలు, ముస్లింలు వంటి ఇతర అట్టడుగు వర్గాల వ్యాపారులకు మాత్రం ఆర్థికంగా ఉపయోగపడుతున్నాయి. సమాజంలోని అన్ని వర్గాలతో సత్సంబంధాలు కొనసాగిస్తే ఎవరి వ్యాపారాలైనా వృద్ధి చెందుతాయన్న భావనలో వాస్తవం లేదని తమ అధ్యయనం స్పష్టం చేసిందని దానికి నేతృత్వం వహించిన బెంగళూరు ఐఐఎం అసిస్టెంట్ ప్రొఫెసర్ ప్రతీక్ రాజ్ చెప్పారు. ఇది చాలా ఆశ్చర్యంగా, అనూహ్యంగా, అసాధారణంగా ఉన్నదని ఆయన వ్యాఖ్యానించారు. కాగా ఈ అధ్యయనం 'ప్లాస్ వన్' జర్నల్‌లో ప్రచురితమైంది. దళిత వ్యాపారులు, ఇతర వ్యాపారుల మధ్య ఆదాయ వ్యత్యాసం 15-18 శాతం మధ్య ఉన్నదని, దీనికి ప్రధానంగా కులమే కారణమని ప్రతీక్ రాజ్ తెలిపారు. 2021లో జనగణన చేయకపోవడంతో పాటు కులగణనను కూడా తాజా పరచలేదని, ఈ నేపథ్యంలో దేశంలోని 140 కోట్ల జనాభాలో దళితుల సంఖ్య 25-30 కోట్లు ఉండవచ్చునని తాము అంచనా వేశామని ప్రతీక్ చెప్పారు. దళితులు అవమానాలను ఎదుర్కోవడం, నిరాదరణకు గురికావడం వల్లనే ఆదాయాల్లో వ్యత్యాసాలు కన్పిస్తున్నాయని అధ్యయన బృందం సభ్యుడు ప్రొఫెసర్ హరి బాప్‌బుజి తెలిపారు. ప్రజలతో సత్సంబంధాలు కలిగి ఉండడం అట్టడుగు వర్గాలపై ఒకేలా ప్రభావం చూపడం లేదని అధ్యయనం గుర్తించింది.

ఇజ్రాయిల్ దాడుల్లో గాజా జనాభాలో 1.8శాతం మంది మృతి

- 75శాతం మంది 30ఏళ్లలోపు వారే
- గత 24గంటల్లో మరో 25మంది దుర్మరణం

గాజా : గత 24గంటల్లో గాజావ్యాప్తంగా ఇజ్రాయిల్ సాగించిన నదాడుల్లో 25మంది పాలస్తీనియన్లు మరణించారు. గతేడాది అక్టోబరు 7 నుండి మొదలైన ఈ దాడుల్లో ఇప్పటివరకు 1.8శాతం మంది గాజా ప్రజలు ఊచకోతకు గురైనట్లు పాలస్తీనా సెంట్రల్ బ్యూరో ఆఫ్ స్టాటిస్టిక్స్ డేటా వెల్లడించింది. వీరిలో 75శాతం మంది 30ఏళ్ళ వయస్సు లోపువారే. మరోవైపు ఖాన్ యూనిస్ నగరంలో మళ్ళీ దాడులను ప్రారంభించిన ఇజ్రాయిల్ అక్కడి నుండి ప్రజలను ఖాళీ చేయాలని ఆదేశాలు జారీ చేయడంతో వేలాదిమంది సురక్షిత ప్రాంతాలను వెతుక్కుంటూ బయలుదేరారు. మార్గమధ్యంలో వీరు ఆహారం, నీరు లేకుండానే రోడ్ల పక్కనా, వీధుల్లో ఎక్కడబడితే అక్కడ పడుకుని వుండడం కనిపిస్తోంది. గాజాపై ఇప్పటికి 311 రోజులుగా విరామం లేకుండా దాడులు కొనసాగుతునే వున్నాయి. ఈ దాడుల్లో ఇప్పటివరకు 16,456 మంది పిల్లలు మరణించారని గాజా మీడియా కార్యాలయం తెలిపింది. గత పది మాసాల్లో ఇజ్రాయిల్ ఆర్మీ మొత్తంగా 3,486 సార్లు దాడులు చేయగా, ఈ దాడుల్లో ఇప్పటివరకు 39.897మంది మరణించగా, 92,152మంది గాయపడ్డారు. నిజానికి ఈ మృతుల సంఖ్య దీనికి నాలుగు రెట్లు అధికంగా ఉన్నట్లు బ్రిటన్‌కు చెందిన ప్రముఖ సైన్స్ జనరల్ లాన్‌సెట్ వెల్లడించింది. పాలస్తీనా ఆరోగ్య మంత్రిత్వ శాఖ తెలిపిన వివరాల ప్రకారం గాజా మృతుల్లో 16,456 మంది పిల్లలు కాగా, 11,088మంది మహిళలు, 885 మంది వైద్య సిబ్బంది, 168 మంది జర్నలిస్టులు, 79మంది పౌర రక్షణ దళ సిబ్బంది ఉన్నారు.మరో వైపు చర్చల పేరుతో ఇజ్రాయిల్‌ను మరింత బలోపేతం చేసేందుకు అమెరికా యత్నిస్తోంది. అధ్యక్షుడు జో బైడెన్ ప్రతిపాదించిన కాల్పుల విరమణ ప్రతిపాదనను అమలు చేసే ప్రణాళికను అందజేయాల్సిందిగా అమెరికా, కతార్, ఈజిప్టులను హమాస్ కోరింది. గత వారంలో స్కూలుపై జరిగిన దాడిలో మరణించిన వారిలో 75 మృతదేహాలను గుర్తించారు. మిగిలినవి పూర్తిగా ఛిద్రమై పోవడంతో గుర్తు పట్టే వీల్లేకుండా పోయిందని గాజా పౌర రక్షణ సంస్థ ప్రతినిధి వెల్లడించారు.

ఉత్తర ఇజ్రాయిల్‌లోని అనేక పట్టణాలను లక్ష్యంగా చేసుకుని హిజ్బుల్లా పలు రాకెట్లను ప్రయోగించడంతో మధ్య ప్రాచ్యంలో ఉద్రికత్తలు పెచ్చరిల్లాయి.

17మంది కుర్దిష్ తీవ్రవాదులు మృతి

ఉత్తర ఇరాక్‌లో టర్కీ మిలటరీ వైమానిక దాడులు నిర్వహించింది. ఈ దాడుల్లో కుర్దిస్తాన్ వర్కర్స్ పార్టీ (పికెకె) కి చెందిన 17మంది మరణించారని రక్షణ శాఖ వర్గాలు సోమవారం తెలిపాయి. 1984 నుండి టర్కీపై పోరాటం చేపట్టిన పికెకెను టర్కీ, అమెరికా, యురోపియన్ యూనియన్‌లు తీవ్రవాద సంస్థగా ప్రకటించాయి. పికెకెకి చెందిన విభాగంగానే పరిగణించే కుర్దిష్ వైపిజి మిలీషియాపై కూడా సిరియాలో టర్కీ దాడులు జరిపింది.

ఐఐటి మద్రాస్‌దే హవా

(మొదటి పేజీ తరువాయి)

యూనివర్శిటీగా అన్నా యూనివర్శిటీ, చెన్నై మొదటి స్థానంలో నిలవగా, కోల్‌కతాలోని జాదవ్‌పూర్ యూనివర్శిటీ, పూణెలోని సావిత్రీబాయి పూలె పూణె యూనివర్శిటీ తరువాతి ర్యాంకులు పొందాయి. అత్యుత్తమ ఓపెన్ యూనివర్శిటీగా ఇందిరాగాంధీ నేషనల్ ఓపెన్ యూనివర్శిటీ (ఇగ్నో) గుర్తింపు పొందగా, పూణెలోని సింబయాసిస్ స్కూల్ ఆఫ్ కమ్యూనికేషన్స్ బెస్ట్ స్కిల్స్ యూనివర్శిటీగా గుర్తింపు పొందింది. హైదరాబాద్‌లోని ఉస్మానియా యూనివర్సిటీ ఆరు, విశాఖలోని ఆంధ్రా యూనివర్సిటీ ఏడు స్థానాలను దక్కించుకున్నాయి.

న్యాయ కళాశాలలకు సంబంధించి బెంగళూరులోని నేషనల్ లా స్కూల్ ఆఫ్ ఇండియా యూనివర్సిటీ, ఢిల్లీలోని నేషనల్ లా యూనివర్సిటీ, నల్సార్ యూనివర్సిటీ వరుసగా తొలి మూడు స్థానాలను నిలబెట్టుకున్నాయి.

డిజిటల్ లైసెన్సులు ఎందుకు?

- రాష్ట్ర ప్రభుత్వాన్ని వివరణ కోరిన హైకోర్టు

ప్రజాశక్తి-అమరావతి

డ్రైవింగ్ లైసెన్సులు, వాహన రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్లను డిజిటల్ పద్ధతిలో ఎందుకు ఇస్తున్నారో చెప్పాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. భౌతిక రూపంలో ఎందుకు ఇవ్వడం లేదో కూడా చెప్పాలంది. చీఫ్ జస్టిస్ డిసి ఠాకూర్, జస్టిస్ ఎన్ జయసూర్యతో కూడిన డివిజన్ బెంచ్ ఇటీవల ఆదేశించింది. డిజిటల్ విధానంలో వాహనదారులకు ఇవ్వడాన్ని పంజాబ్‌కు చెందిన స్వచ్ఛంధ సంస్థ రాహత్ ది సేఫ్ కమ్యూనిటీ ఫౌండేషన్ పిల్ వేసింది. ప్రభుత్వం కౌంటర్ దాఖలు చేయాలన్న హైకోర్టు విచారణను ఈ నెల 21కి వాయిదా వేసింది.

పిన్నెల్లి బెయిల్ పిటిషన్లపై విచారణ వాయిదా

రెంటచింతల, కారంపూడి పోలీసులు పెట్టిన కేసుల్లో తనకు బెయిల్ మంజూరు చేయాలని మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి వేసిన పిటిషన్లపై విచారణ ఈ నెల 14కు వాయిదా పడింది. ఈ పిటిషన్లను రోస్టర్ ప్రకారం మారిన జడ్జి విచారణ చేయాలా, లేక గతంలో విచారణ చేసిన జడ్జి విచారించాలో అదే రోజున వెల్లడిస్తామని జస్టిస్ విఆర్ కృపాసాగర్ సోమవారం చెప్పారు. పోలింగ్ రోజున పాల్వాయి గేటు పోలింగ్ కేంద్రంలో ఇవిఎం ధ్వంసం, ఆ తర్వాత అడ్డొచ్చిన టిడిపి ఏజెంట్ శేషగిరిరావుపై దాడి, ఆ తర్వాత రోజు కారంపూడిలో సిఐ నారాయణస్వామిపై దాడి చేశారంటూ పిన్నెల్లిపై హత్యాయత్నం కేసులు నమోదయ్యాయి. ఈ కేసుల్లో బెయిల్ ఇవ్వాలంటూ పిన్నెల్లి వేసిన వ్యాజ్యాలపై ఎవరు విచారించాలనే అంశంపై సమగ్ర పరిశీలన చేసి ఈ నెల 14న ఉత్తర్వులు ఇస్తామన్నారు.

అచ్చెన్నపై తొందరపాటు చర్యలొద్దు

స్కిల్ డెవలప్‌మెంటుకు సంబంధించి సిఐడి 2021లో పెట్టిన కేసులో వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడుపై తొందరపాటు చర్యలు తీసుకోరాదన్న గత ఉత్తర్వులను హైకోర్టు పొడిగించింది. ఈ మేరకు జస్టిస్ విఆర్ కృపాసాగర్ ఆదేశాలు జారీ చేశారు. స్కిల్ కేసులో అచ్చెన్న నిందితుడిగా ఉన్నారు. గతంలోనే ఆయనపై ఎలాంటి తొందరపాటు చర్యలు తీసుకోవద్దని సిఐడిని హైకోర్టు ఆదేశించింది.

అరకు ఎంపి ఎన్నికపై పిటిషన్

అరకు ఎంపిగా వైసిపి అభ్యర్థి గుమ్మా తనూజా రాణి ఎన్నిక చెల్లదంటూ ఆమె చేతిలో ఓడిపోయిన బిజెపి అభ్యర్థి కొత్తపల్లి గీత హైకోర్టులో ఎలక్షన్ పిటిషన్ దాఖలు చేశారు. ఓట్ల లెక్కింపులో రెండో స్థానంలో నిలిచిన తనను ఎంపిగా ప్రకటించేలా ఇసికి ఉత్తర్వులివ్వాలని కోరారు. ఈ వ్యాజ్యాన్ని జస్టిస్ ఊటుకూరు శ్రీనివాస్ విచారణ జరిపారు. కౌంటర్ దాఖలు చేయాలని ప్రతివాదులైన తనూజా రాణితోపాటు ఆ ఎన్నికల్లో పోటీ చేసిన పదిమంది అభ్యర్థులకు, లోక్‌సభ సెక్రటరీ జనరల్, అరకు పార్లమెంట్ రిటర్నింగ్ అధికారులకు నోటీసులిచ్చారు. తనూజా రాణి ఎన్నికల అఫిడవిట్లో వాస్తవాలను దాచిపెట్టారని, ఓట్ల లెక్కింపు సజావుగా జరగలేదని, తనూజా రాణితో ఎంపిగా ప్రమాణం చేయించకుండా లోక్‌సభ సెక్రటరీ జనరల్‌ను ఆదేశించాలని పిటిషనరు వాదన. తదుపరి విచారణ వాయిదా పడింది.

సమస్యల పరిష్కారానికి కృషి

- గ్రీవెన్స్‌లో మంత్రి ఆనం, టిడిపి నేత వర్ల

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ప్రజా సమస్యల పరిష్కారానికి ముఖ్యమంత్రితో పాటు మంత్రులు, నేతలు ప్రతిరోజూ కృషి చేస్తున్నారని దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు వర్ల రామయ్య పేర్కొన్నారు. టిడిపి కార్యాలయంలో సోమవారం గ్రీవెన్స్ కార్యక్రమం జరిగింది. ప్రజల నుంచి వినతులు, ఫిర్యాదులను ఆనం, వర్ల స్వీకరించారు. అనంతరం వారు విలేకరులతో మాట్లాడుతూ.. తమ వద్దకు వచ్చిన సమస్యలను అక్కడికక్కడే పరిష్కారానికి కృషి చేస్తున్నామన్నారు. ఇనామ్‌ల కింద ఉన్న 1.50 లక్షల ఎకరాల ఇనామ్ భూములను అన్యాక్రాంతం చేశారని విమర్శించారు.

అంబేద్కర్ విగ్రహంతో రూ.250 కోట్లు కొట్టేశారు : మంత్రి డోలా

అంబేద్కర్ విగ్రహాన్ని జగన్ హడావుడిగా ఏర్పాటు చేసి రూ.250 కోట్లు కొట్టేశారని సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డోలా బాలవీరాంజనేయ స్వామి విమర్శించారు. అంబేద్కర్‌ను అవమానించేలా జగన్ పేరును పెద్దగా పెట్టి అంబేద్కర్ పేరును చిన్నగా ఏర్పాటు చేశారని పేర్కొన్నారు. వైసిపిలోని అంబేద్కర్ వాదులే జగన్ పేరును తొలగించారని అన్నారు. పులివెందులలో జరిగిన అక్రమాలు, అన్యాయాలను నిగ్గుతేల్చడానికి కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి అన్నారు. పులివెందుల మున్సిపాల్టీలో జగనన్న మెగా లేఅవుట్‌లో రూ.174 కోట్ల కుంభకోణం జరిగిందని ఆరోపించారు.

వారం రోజుల్లో ఆయుధాలు అప్పగించండి

- గడువు విధించిన తాత్కాలిక ప్రభుత్వం

ఢాకా : ఆందోళనకారులు తమ వద్ద ఉన్న ఆయుధాలను వారం రోజుల్లోగా అప్పగించాలని బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వ సలహాదారు (హోం శాఖ) రిటైర్డ్ బ్రిగేడియర్ జనరల్ షెకావత్ హుస్సేన్ కోరినట్లు స్థానిక మీడియా వెల్లడించింది. హసీనా ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఇటీవల అల్లర్లు, ఘర్షణలు, హింసకు దిగిన నేపథ్యంలో శాంతి భద్రతల అధికారుల నుండి లూటీ చేసిన రైఫిళ్ళతో సహా అన్నిటినీ 19వ తేదీలోగా అప్పగించాలని కోరినట్లు మీడియా వార్తలు పేర్కొన్నాయి. సమీపంలోని పోలీసు స్టేషన్లకు ఈ ఆయుధాలను అప్పగించని పక్షంలో అధికారులు దాడులు, సోదాలు నిర్వహిస్తారని, ఎవరిదగ్గరనైనా అనధికార ఆయుధాలు వున్నట్లు తేలిన పక్షంలో వారిని ప్రాసిక్యూట్ చేస్తామని హుస్సేన్ హెచ్చరించినట్లు 'ది డైలీ స్టార్' పత్రిక పేర్కొంది. ఆందోళనల సమయంలో గాయపడిన పారా మిలటరీ బంగ్లాదేశ్ అన్సర్ సభ్యులను ఇక్కడి కంబైన్డ్ మిలటరీ ఆస్పత్రిలో పరామర్శించిన అనంతరం హుస్సేన్ విలేకర్లతో మాట్లాడారు. వివాదాస్పదమైన రిజర్వేషన్ కోటాపై చెలరేగిన నిరసనలకు తలొగ్గి హసీనా గత వారం దేశం విడిచి వెళ్లిపోయారు. ఈ నిరసనల్లో విద్యార్థులతో సహా దాదాపు 500మంది మరణించారని, వేలాదిమంది గాయపడ్డారని హుస్సేన్ తెలిపారు. అన్సర్ సభ్యులపై కాల్పులు జరిపిన యువకులను గుర్తించేందుకు దర్యాప్తు చేపడతామని చెప్పారు. తప్పుడు కథనాలు లేదా తప్పుదారి పట్టించే వార్తలను ప్రచురించే మీడియా సంస్థలను మూసివేస్తామంటూ ఆదివారం చేసిన వ్యాఖ్యలకు సంబంధించి షెకావత్ హుస్సేన్ స్వరాన్ని మార్చారు. కోపంతో ఏదో అన్న మాట తప్ప, అది నా పనికాదని ఆయన వివరణ ఇచ్చారు. ఏ మీడియా సంస్థనైనా మూసివేయడానికి తాను మద్దతివ్వనన్నారు.

పోలీసుల సమ్మె విరమణ

తమ డిమాండ్లలో చాలా వాటిని నెరవేర్చేందుకు తాత్కాలిక ప్రభుత్వం అంగీకరించినందు సమ్మెను విరమిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ మేరకు బంగ్లాదేశ్ పోలీస్ సబార్డినేట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ (బిపిఎస్ఇఎ) ప్రకటించింది. ఈ నెల 6న వారు సమ్మె చేస్తున్నట్లు ప్రకటించారు.

మరో ఇద్దరు డిప్యూటీ గవర్నర్ల రాజీనామా

బంగ్లాదేశ్ బ్యాంక్ గవర్నర్ రాజీనామా చేసిన కొద్ది రోజులకే మరో ఇద్దరు డిప్యూటీ గవర్నర్లు, ఫైనాన్షియల్ ఇంటెలిజెన్స్ యూనిట్ (బిఎఫ్‌యు) అధిపతి రాజీనామా చేశారు. వీరికి తోడు సెంట్రల్ బ్యాంక్ సలహాదారు రాజీనామా చేసినట్లు ఢాకా ట్రిబ్యూన్ వెల్లడించింది.

అయోధ్యలో భూ రాబందులు

(మొదటి పేజీ తరువాయి)

సంవత్సరం నవంబరులో ఎడిఎ ఓ ఆర్డర్ జారీ చేసింది. నోటిఫై చేసిన భూమిలో అభివృద్ధి కోసం మ్యాపింగ్‌ను లేదా నిర్మాణాలను అనుమతించబోనని అందులో తెలిపింది. బఫర్ జోన్‌లో ఆక్రమణలు జరుగుతున్నాయంటూ అయోధ్యకు చెందిన న్యాయవాది ప్రవీణ్ కుమార్ దూబే దాఖలు చేసిన ప్రజా ప్రయోజన వ్యాజ్యాన్ని పురస్కరించుకొని హైకోర్టు ఈ ఆదేశాలు జారీ చేసింది. 'రక్షణ మంత్రిత్వ శాఖకు అప్పగించిన ప్రభుత్వ భూమిలో ఆక్రమణలను అనుమతించకూడదు. చట్టాన్ని ఉల్లంఘించి ఇతర ప్రయోజనాలకు దానిని ఉపయోగించకూడదు' అని కోర్టు తెలిపింది. గతంలో కోర్టు తీర్పుకు కట్టుబడి ఉంటానని చెప్పిన ఎడిఎ, ఇప్పుడు మాట మార్చింది. గతంలో ఇచ్చిన ఆర్డర్ నుండి 2,211 ఎకరాలను తాజా పత్రికా ప్రకటన నుండి తొలగించింది.

ప్రతిపక్షాల ఆగ్రహం

ప్రభుత్వ నిర్ణయంపై ప్రతిపక్షాలు ఆగ్రహం వ్యక్తం చేశాయి. డీ-నోటిఫికేషన్‌పై నిలదీశాయి. ఈ అంశం ఇప్పటికీ కోర్టు పరిధిలో ఉన్నప్పుడు ఎలా డీ-నోటిఫై చేస్తారని న్యాయవాది దూబే ప్రశ్నించారు. బడా పారిశ్రామికవేత్తల ప్రయోజనాల కోసమే ఇదంతా చేస్తున్నారని విమర్శించారు. మతం, జాతీయతావాదం ముసుగులో వారు ఏం చేస్తున్నారో చెప్పాలని కాంగ్రెస్ సీనియర్ నేత పవన్ ఖేరా డిమాండ్ చేశారు. 'సైనిక శిక్షణ కోసం బఫర్ జోన్‌గా నోటిఫై చేసిన భూమిని ముందుగా అదానీ, రవిశంకర్, బాబా రాందేవ్ కొనుగోలు చేశారు. ఆ తర్వాత గవర్నర్ దానిని డీ-నోటిఫై చేశారు' అని చెప్పారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అయోధ్యలోని సైనిక భూమిని స్వాధీనం చేసుకొని, తన స్నేహితులకు కట్టబెట్టిందని ఆమ్ ఆద్మీ పార్టీ నాయకుడు సంజయ్ సింగ్ విమర్శించారు.

మీకోసం

అల్లం పొట్టును పడేయకుండా ఎండబెట్టి నిల్వచేసుకుంటే ప్రతిరోజూ టీలో వేసుకోవచ్చు.

జీవన సౌరభం

జరిగినది మర్చిపోవాలి.. జరుగుతున్నది గమనించాలి.. జరగబోయే దానికి సిద్ధంగా ఉండాలి.

నడకచూడ నవాబులు

రంగురంగుల గొడుగులు
వంగి లేచిన గొడుగులు
వాన చినుకుల నాపు నిలబడి
రంగురంగుల గొడుగులు

పూలవలె వికసించును
పూలు తలపై దాల్చును
ఎండలో తనుమండి నీడై
అండగ మనకుండును!

గొడుగుతో రారాజు తీరున
అడుగులేయును పెద్దలు
ముడిచి గొడుగును ఊత కర్రగ
నడచు చుందురు వృద్ధులు!

పొట్టి, పొడుగుల గొడుగులు
చిట్టిచేతుల గొడుగులు
వానరాకను చూసి లేచెడి
రంగురంగుల బుడగలు

స్త్రీలుపట్టిన గొడుగులు
ఎక్కుపెట్టిన విల్లులు
చేతిసంచిని ముడిచి దాగును
ఎండ, వానలు రెండు కాయును

రంగురంగుల గొడుగులు
హొయలు నడకల గొడుగులు
గొడుగు పట్టిన బాలలు
నడకచూడ నవాబులు!

– కిలపర్తి దాలినాయుడు,
సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడు,
జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,
రామభద్రపురం.

నేను గీసిన బొమ్మ

వై. దీక్షిత్,
ఏడవ తరగతి,
జడ్పిహెచ్ఎస్,
కుల్చారం, మెదక్ జిల్లా.

ఖాళీలు పూరించండి

పిల్లలూ, ఇక్కడ కొన్ని బొమ్మలు, వాటి పక్కనే వాటి పేర్లూ ఉన్నాయి. అయితే, స్పెల్లింగ్‌లో కొన్ని అక్షరాలు లేవు. వాటిని నింపండి.



పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

బాధలోనే భరోసాగా..

దీపా జోసెఫ్.. మొదటి మహిళా బస్సు డ్రైవరుగా కేరళలో ఒకప్పుడు బాగా వినిపించిన పేరు. ఇప్పుడు మళ్లీ ఆమె గురించి వార్తలు వినిపిస్తున్నాయి. జీవితంలో అనుకోని కష్టం వచ్చి కుంగిపోయిన ఆమె కొంతకాలంగా జీవచ్ఛవంలా బతుకుతోంది. అయితే వయనాడ్ విలయంలో తను పడిన బాధలాంటిదే వేలాదిమంది పడుతుంటే చూస్తూ ఊరుకోలేకపోయింది. అంబులెన్స్ డ్రైవర్‌గా విధులు నిర్వహిస్తూ బాధితులకు అండగా నిలబడుతోంది. దీపకి వచ్చిన కష్టం ఏంటి? వయనాడ్ బాధితుల గురించి ఆమె ఏం చెబుతోంది?

2020లో దీప కాలేజీ బస్సు డ్రైవరుగా విధులు నిర్వహించేవారు. లాక్‌డౌన్‌లో కాలేజీ మూతబడి ఆమె ఉద్యోగం పోయింది. అయితే ఆర్థిక పరిస్థితులను అధిగమించేందుకు అంబులెన్స్ డ్రైవరుగా కొనసాగింది. అప్పుడే లాక్‌డౌన్‌లో ప్రాణాలకు తెగించి విధులు నిర్వహించిన ఫ్రంట్‌లైన్ వర్కర్‌గా దీప గురించి మీడియాలో వచ్చింది. కేరళలో మొదటి మహిళా అంబులెన్స్ డ్రైవర్ అని కొనియాడింది. ఆ తరువాత లాక్‌డౌన్ ముగిసినా దీప అంబులెన్స్ డ్రైవర్‌గానే పనిచేసింది.

అంతా సాఫీగా సాగుతున్న దీప జీవితంలో కూతురు మరణం ఓ పెద్ద కుదుపు. యుక్త వయసు వచ్చిన ఆమె కూతురు బ్లడ్‌క్యాన్సర్‌తో మరణించింది. కళ్లముందే బిడ్డ చనిపోయిన దు:ఖాన్ని దీప జీర్ణించుకోలేకపోయింది. తను జీవించడమే వ్యర్థమనుకుంది. జీవచ్ఛవంలా బతికింది. ఈ విషాదంతోనే డ్రైవరు బాధ్యతల నుండి తప్పుకుంది. కాని ఇప్పుడు తన నిర్ణయం మార్చుకుంది.

'నేను నా సర్వస్వాన్ని కోల్పోయాను. ఏ పనీ చేయకుండా నిస్సహాయంగా ఉండిపోయాను. కానీ ఇక్కడి పరిస్థితి చూసి నా గుండె చెరువైపోయింది. ఈ ప్రాంతంలో చాలామంది తమ ప్రియమైన వారు చనిపోయారు అన్న వార్త వినేందుకు కూడా ఇష్టపడలేదు. కానీ కొన్ని రోజులకు వారే మార్చురీల వద్ద క్యూలో నుంచున్నారు. నేను అలాంటి వారిని చాలామందిని చూశాను. మెప్పడి, ముండక్కై, చౌరలామాల్ ప్రాంతాల్లో వెలికితీసిన మృతదేహాలను మార్చురీలకు చేరవేసే పనిలో ప్రస్తుతం నేను నిమగ్నమయ్యాను. ప్రమాదం జరిగి చాలా రోజులు కావడం వల్ల, అవన్నీ కుళ్లిపోయి, నశించే స్థితిలో ఉన్నాయి. చాలామందివి కాలి వ్రేళ్లు, చేతి వ్రేళ్లే ఆనవాళ్లుగా గుర్తుపట్టాల్సిన భయంకర పరిస్థితి ఇక్కడ వుంది' అంటున్న దీప మొదట ప్రమాదస్థలిలో ఒకే ఒక్క రోజు సేవలు అందించాలని వచ్చింది. కానీ అక్కడి పరిస్థితి చూసి ఇప్పటికీ సేవ చేస్తోంది. 'ఇక్కడ మార్చురీ మొత్తం శవాలతో నిండిపోయింది. ఈ ప్రాంతంలో తమ ప్రియమైన వారిని, ఇళ్లను కోల్పోయిన ఎందరో బాధితులు ఉన్నారు. వారి రోదనలతో నా గుండె బరువెక్కుతోంది. ఈ కష్టం ముందు నేను పడుతున్న వేదన తక్కువగా అనిపిస్తోంది. ఇంకా ఇక్కడ తమ ఇళ్లకు ఎప్పుడు తిరిగివెళతామో తెలియని అయోమయ పరిస్థితిలోనే చాలామంది పునరావాసా కేంద్రాల్లో తలదాచుకుంటున్నారు. దీనవదనాలతో ఉన్న వారిని చూస్తుంటే గుండె తరుక్కుపోతోంది. నేను ఇప్పుడు పనిచేసేది చాలా తక్కువ. కానీ ఈ పరిస్థితి చూశాక మళ్లీ అంబులెన్స్ డ్రైవరుగా తీరిక లేకుండా సేవ చేయాలని నిశ్చయించుకున్నాను' అని దీప చెబుతోంది. తాము తీరని వేదనలో ఉన్నా, సాటి వారు కష్టంలో ఉంటే చూడలేక తమ వంతు సాయం చేసే దీప లాంటి వారు మన చుట్టూ ఎంతోమంది..

ఆరోగ్యానికి మంచి 'రూటు'

బీట్‌రూట్ వల్ల ఎన్నో ఉపయోగాలు ఉన్నాయి. రోజూ బీట్‌రూట్ జ్యూస్ తాగితే రక్తహీనత సమస్య ఉండదు. రక్తంలో హిమోగ్లోబిన్ స్థాయి కూడా పెరుగుతుంది. కాలేయం శుభ్రం కావడానికి కూడా బీట్ రూట్ ఎంతో ఉపయోగపడుతుంది.

- బీట్‌రూట్‌లో ఉండే కాల్షియం, మెగ్నీషియం, పొటాషియం, ఐరన్, విటమిన్ ఎ, సిలు ఎదిగే పిల్లలకు తోడ్పడతాయి. పిల్లలు రోజూ ఒక గ్లాస్ బీట్‌రూట్ జ్యూస్ తాగితే జ్ఞాపకశక్తి పెరుగుతుందని ఆహార నిపుణులు చెబుతున్నారు. బీట్‌రూట్ జ్యూస్ వల్ల మెదడుకు రక్త సరఫరా సక్రమంగా జరుగుతుంది. ఏకాగ్రత పెరుగుతుంది.
- గర్భిణీలు రోజూ ఒక గ్లాస్ బీట్ రూట్ జ్యూస్ తాగితే కడుపులో బిడ్డ ఎదుగుదలకు అవసరమయ్యే ఫోలిక్ యాసిడ్ అందుతుంది.
- బీట్‌రూట్ రక్తంలో ఉన్న కొవ్వుని కరిగించి శుద్ధి చేస్తుంది. దాంతో గుండె పనితీరు బాగుంటుంది. రక్తపోటు అదుపులో ఉంటుంది. ఐరన్ సమృద్ధిగా లభించి ఎముకలు దృఢంగా ఉంటాయి. గోళ్లు, వెంట్రుకలు, చర్మం ఆరోగ్యవంతంగా మారతాయి.

బత్తాయి తింటే భలే ఉపయోగాలు

వర్షాకాలంలో సీజనల్ వ్యాధులైన జలుబు, దగ్గు, జ్వరం వచ్చినప్పుడు త్వరగా కోలుకోవాలంటే బత్తాయి తినాల్సిందే.

- విటమిన్–సి, పొటాషియం అధిక మోతాదులో ఉండటం వల్ల వీటి జ్యూస్ తాగిన వెంటనే రక్తంలో కలిసిపోయి శరీరానికి శక్తి లభిస్తుంది. నీరసం తగ్గిపోతుంది. ప్రతి రోజూ ఒక పండు తినడం వల్ల జలుబు, దగ్గు వంటి వ్యాధులు దరిచేరవు.
- ఈ పండుకున్న తీపి వాసన లాలాజల గ్రంథుల్ని ప్రేరేపించి లాలాజలం అధికంగా ఊరేందుకు కారణమవుతుంది. నోరు ఎండిపోవడం వంటి సమస్య తగ్గుతుంది.
- బత్తాయిలోని ఫ్లేవనాయిడ్లు పిత్తరసంతోపాటు ఇతర జీర్ణరసాలు, ఆమ్లాలు విడుదలయ్యేందుకు దోహద పడతాయి. అందువల్ల తీసుకున్న ఆహారం తొందరగా జీర్ణమవుతుంది. మలబద్ధకాన్ని నివారిస్తుంది.
- ఇందులోని ఆమ్లాలు పేగుల్లోని విషపూరిత పదార్థాల్ని పారదోలుతాయి.
- ఈ జ్యూస్ వల్ల చిగుళ్ళ నొప్పులు, గొంతు సంబంధ ఇన్‌ఫెక్షన్లు త్వరగా తగ్గుతాయి.
- క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల శరీరంపై ఉన్న మచ్చలు మాయమవుతాయి.

యధార్థ ఘటనలకు ప్రతిరూపం 'తంగలాన్' : విక్రమ్

కోలార్ గోల్డ్ ఫీల్డ్స్ నేపథ్యంలో యధార్థ ఘటనల ఆధారంగా 'తంగలాన్' సినిమా ఆద్యంతం సాగుతుందని హీరో విక్రమ్ వివరించారు. హీరోగా విక్రమ్, హీరోయిన్లు మాళవిక మోహనన్, పార్వతీ తిరువోతు నటించిన పీరియాడిక్ యాక్షన్ మూవీ 'తంగలాన్'. ఈ చిత్రాన్ని దర్శకుడు పా రంజిత్ రూపొందించారు. నీలమ్ ప్రొడక్షన్స్‌తో కలిసి స్టూడియో గ్రీన్ ఫిలింస్ బ్యానర్‌పై ప్రముఖ నిర్మాత కేఈ జ్ఞానవేల్ రాజా నిర్మించారు. తెలుగులో మైత్రీ మూవీ డిస్ట్రిబ్యూషన్ ఈ సినిమాను రిలీజ్ చేస్తోంది. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఈనెల 15న ప్రపంచవ్యాప్తంగా ఈ సినిమా విడుదల కానుంది. ప్రచార కార్యక్రమంలో భాగంగా విజయవాడలో సోమవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో హీరో విక్రమ్, హీరోయిన్ మాళవిక మోహనన్, హాలీవుడ్ నటుడు డేనియల్, నిర్మాత దశరథన్ మాట్లాడారు. హీరో విక్రమ్ మాట్లాడుతూ 'వెయ్యేళ్ల క్రితం జరిగిన కథతో తీసిన పొన్నియన్ సెల్వన్ సినిమాలో ఆదిత్య కరికాలన్‌గా నటించా. నాకు మీ లవ్ అందించారు. తంగలాన్ వందేళ్ల క్రితం జరిగిన కథ. ఇదొక బ్యూటీఫుల్ అడ్వెంచరస్ మూవీ. డైరెక్టర్ రంజిత్ తన ఆర్ట్ ఫామ్‌లో అందంగా రూపొందించాడు. తంగలాన్ ఒక మంచి సినిమా. మీరంతా ఎప్పుడెప్పుడు ఈ సినిమాను చూస్తారా అని వెయిట్ చేస్తున్నాను. ఈ సినిమాలో అడ్వెంచర్, మెసేజ్, మ్యాజిక్, ఎమోషన్స్ ఉన్నాయి. ఇది నాకు దొరికిన ది బెస్ట్ రోల్ అని అనుకుంటున్నా. మీరు తంగలాన్ కు చూపిస్తున్న రెస్పాన్స్ కు థ్యాంక్స్. ఈ నెల 15న థియేటర్స్ లో కలుద్దాం' అన్నారు. తొలుత తంగలాన్ చిత్ర యూనిట్ విజయవాడలోని బాబాయ్ హోటల్‌లో టిఫిన్ చేసింది. ముందుగా సినిమా ట్రైలర్, టీజర్, రెండు పాటలను ప్రదర్శించారు. విజయ్ తన ప్రసంగంలో 'అపరిచితుడు' సినిమా దేశంలోనే విజయవాడలో అత్యధిక రోజులు ఆడిందని గుర్తుచేశారు.

'కంగువ' ట్రైలర్ వచ్చేసింది

సూర్య నటిస్తున్న 'కంగువ' చిత్రం నుండి తాజాగా ట్రైలర్ విడుదలైంది. ఈ చిత్రాన్ని శివ రూపొందిస్తున్నారు. దిశా పటానీ, బాబీ డియోల్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఒక అందమైన దీవిని పరిచయం చేస్తూ ట్రైలర్ ప్రారంభమైంది. రహస్యాలెన్నో ఆ దీవిలో దాగి ఉన్నాయి. యుద్ధాలు, ఆక్రమణలు చేస్తూ ఎదురొచ్చిన వారిని క్రూరంగా చంపే భయంకరమైన విలన్‌గా బాబీ డియోల్ కనిపించారు. అతనే ఒక సైన్యం లాంటి కంగువ పాత్రలో నాయకుడిగా తన వారిని కాపాడుకునేలా సూర్య పాత్ర ఉంది. భారీ నౌకలపై జరిగే యుద్ధ సన్నివేశాలు వరల్డ్ సినిమాను గుర్తుచేసేలా ఉన్నాయి. ఈ సినిమాను భారీ బడ్జెట్‌తో ప్రముఖ నిర్మాణ సంస్థలు స్టూడియో గ్రీన్, యూవీ క్రియేషన్స్ బ్యానర్స్‌పై కేఈ జ్ఞానవేల్ రాజా, వంశీ, ప్రమోద్ నిర్మిస్తున్నారు. అక్టోబర్ 10న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ చేస్తున్నారు. ఈ సినిమాను నైజాం ఏరియాలో ప్రముఖ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ మైత్రీ మూవీ డిస్ట్రిబ్యూటర్స్ రిలీజ్ చేయబోతున్నారు.

'కన్నప్ప' చండుడు



దాదాపు రూ.100 కోట్ల బడ్జెట్‌తో వస్తున్న 'కన్నప్ప' చిత్రం నుండి తాజాగా మరో పాత్ర లుక్‌ని విడుదల చేశారు. భిల్లు జాతి దొర చండుడు పాత్రలో తెలుగు నటుడు సంపత్ రామ్ నటిస్తున్నట్లు ప్రకటించారు. 'అడవినే భయభ్రాంతుల్ని చేసే భీకర జాతి. నల్ల కనుమ నేలలో పుట్టారు. మొసళ్ళ మడుగు నీరు తాగి పెరిగారు. భిల్ల జాతి అధినేత చండుడు. రాతి గొడ్డళ్లే వీరి ఆయుధం. శత్రువుల రక్తంతోనే అభిషేకం' అంటూ కొత్త పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సినిమాను మోహన్ బాబు నిర్మిస్తుండగా.. మంచు విష్ణు కథానాయకుడిగా నటిస్తున్నాడు. హిస్టారికల్ బ్యాక్‌డ్రాప్‌లో వస్తున్న ఈ చిత్రంలో ప్రభాస్‌తో పాటు బాలీవుడ్, కోలీవుడ్ అగ్ర తారలు నటిస్తున్న విషయం తెలిసిందే. ఈ చిత్రానికి మహాభారతం సీరియల్ ఫేమ్ ముఖేష్‌కుమార్ సింగ్ దర్శకత్వం వహిస్తున్నాడు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుపుకుంటోంది. ఈ మూవీని డిసెంబర్‌లో ప్రేక్షకుల ముందుకు తీసుకురావడానికి మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు.

నేడు వినేశ్‌పై 'కాస్' తీర్పు



పారిస్: భారత స్టార్ రెజ్లర్ వినేశ్ ఫొగాట్‌కు దక్కాల్సిన పతకంపై 'కోర్టు ఆఫ్ ఆర్బిట్రేషన్ ఫర్ స్పోర్ట్స్(కాస్) నేడు తీర్పును వెలువరించనుంది. ఇది ఆమెకు అనుకూలంగా వస్తుందా..? వ్యతిరేకంగా వస్తుందా..? ఎలా ఉంటుందనేది సర్వత్రా ఆసక్తికరంగా మారింది. మంగళవారం సాయంత్రం ఆరు గంటల్లోపు (కాస్)లో తుది తీర్పు వెలువరించనుంది. ఫ్రీస్టైల్ 50 కేజీల విభాగంలో ఫైనల్‌కు చేరిన తొలి మహిళా రెజ్లర్‌గా రికార్డు పుటల్లోకెక్కిన వినేశ్.. ఆ మరుసటి రోజుకు బరువు విషయంలో 100 గ్రాములు అధికంగా ఉన్నట్లు చూపించి అనర్హత వేటు వేశారు. ఈ విషయమై కాస్‌లో ఆమె మాట్లాడిన విషయాలను ఓ ఆంగ్ల పత్రిక కథనంలో ఇలా రాసుకొచ్చింది. రెజ్లింగ్ పోటీలు జరిగే వేదికకు, ఆమె ఉండే క్రీడా గ్రామానికి మధ్య చాలా దూరం ఉన్నట్లు, అదేవిధంగా పోటీల షెడ్యూల్ కూడా మరో ప్రధాన పాత్ర పోషించిందని, బౌట్స్ మధ్య తక్కువ వ్యవధి ఉండటంతో బరువును తగ్గించుకొనే అవకాశం లేకుండా పోయిందని ఆమె పేర్కొన్నట్లు రాసుకొచ్చింది. అలాగే వేసవికాలంలో ఉబ్బరం వల్ల అదనపు బరువు పెరిగేందుకు ఛాన్స్ ఉందని, దీంతో వేడిని తట్టుకోవడానికి శరీరాన్ని ఎక్కువగా నీటిని తడపాల్సి వచ్చిందని, అలాగే ఒకేరోజు అథ్లెట్ మూడుసార్లు పోటీపడాల్సి వచ్చిందని, పోటీల తర్వాత బరువు పెరిగినట్లు ఆమె పేర్కొన్నట్లు రాసింది. మరుసటి రోజు పోటీల దృష్ట్యా ఆహారాన్ని ఎక్కువగా తీసుకోవాల్సిన వచ్చింది, చివరి బౌట్ బరిలోకి దిగే కొద్ది సమయం ముందు మాత్రమే ఇది జరిగిందని ఆమె పేర్కొన్నట్లు, దీంతో బరువును తగ్గించుకోవడానికి చాలా శ్రమించినట్లు తెలిపింది. ఫైనల్‌కు ముందు గాయపడినట్లుగానీ, పోటీ నుంచి తప్పించుకోవాలనే ఉద్దేశం గానీ వినేశ్‌కు ఎక్కడా లేదని, రజతం వచ్చినా సరిపోతుందనే ఆశ అస్సలు లేనే లేదని పేర్కొంది. ఫైనల్ కోసం తీవ్రంగా కష్టపడినట్లు, ఎన్ని అవాంతరాలు ఎదురైనా తుది పోరుకు సిద్ధమైనట్లు ఆమె తెలిపినట్లు పేర్కొంది. ఇతర అంశాలతోపాటు అథ్లెట్ల ఆరోగ్యాన్ని దష్టిలో ఉంచుకోవాల్సిన అవసరం ఉంది" అని వినేశ్ కౌన్సిల్ వాదించినట్లు సమాచారం.

పారిస్‌లో క్యూబా అథ్లెట్ల బృందం

ఒలింపిక్స్‌లో క్యూబాకు 9 పతకాలు

2024 పారిస్ ఒలింపిక్స్‌లో కమ్యూనిస్టు దేశాల్లో ఒకటైన క్యూబా 9 పతకాలు సాధించింది. ఇందులో 2స్వర్ణ, ఒక రజతాలతో సహా ఆరు కాంస్య పతకాలున్నాయి. రెజ్లింగ్, బాక్సింగ్‌లో క్యూబాకు స్వర్ణ పతకాలు దక్కితే.. ఏకైక రజత పతకం మహిళల 50కిలోల రెజ్లింగ్‌లో గూజ్మన్ సాధించింది. ఈమె సెమీస్‌లో వినేశ్ ఫోగాట్(భారత్) చేతిలో ఓడినా.. అదృష్టం కలిసొచ్చి ఫైనల్‌కు చేరి పతకాన్ని కైవసం చేసుకుంది. ఇక పురుషుల బాక్సింగ్(80కిలోలు), రెజ్లింగ్(97కిలోలు), 67కిలోలు, మహిళల 76 కిలోల కేటగిరీలతోపాటు తైక్వాండో, కానోయింగ్‌లలో కాంస్య పతకాలు దక్కాయి. మొత్తం 61మంది అథ్లెట్లతో పారిస్ ఒలింపిక్స్‌లో అడుగిడిన క్యూబా తరఫున 34మంది పురుషులు, 27మంది మహిళా అథ్లెట్లు అర్హత సాధించారు. 2020 టోక్యో ఒలింపిక్స్‌లో క్యూబా.. 15పతకాలతో సత్తా చాటింది. ఇందులో రెజ్లింగ్(2), కనోయింగ్(1), బాక్సింగ్(4) స్వర్ణ పతకాలు దక్కితే.. జూడో, అథ్లెటిక్స్, షూటింగ్‌లలో ఒక్కో రజత పతకం దక్కింది. అలాగే తైక్వాండో, లాంగ్‌జంప్, డిస్కస్ త్రో, బాక్సింగ్, రెజ్లింగ్‌లో ఒక్కో కాంస్య పతకం దక్కాయి. 144కోట్ల జనాభా ఉన్న భారత్ కేవలం 6పతకాలకే పరిమితమైతే.. కేవలం 1.20 కోట్ల జనాభా ఉన్న క్యూబా 9 పతకాలు సాధించడం విశేషం.

2024 పారిస్ ఒలింపిక్స్‌లో ముసురుకున్న వివాదాలు

ఇమానే ఖెలిఫ్

లిన్-యు-టింగ్

2024 పారిస్ ఒలింపిక్స్‌లో వినేశ్ ఫోగాట్‌కు తృటిలో పతకం చేజారినా.. ఈ ఒలింపిక్స్‌లో వివాదాస్పద నిర్ణయాలు అథ్లెట్లకు తీవ్ర మానసిక క్షోభకు గురిచేశాయి. అద్భుత ఫలితాలను ఎలా ఆస్వాదిస్తామో... అదే మాదిరిగా వివాదాస్పద విషయాలను తీసుకోవాల్సి వుంది. కొందరు ఫలితం యొక్క మార్పును చూసినా మరింత క్షోభకు గురవుతారు. మరికొందరు పతకాలకు చేరువై వాటిని కోల్పోవాల్సి కూడా వస్తుంది. వీరిలో అందరికంటే ముందు భారత రెజ్లర్ వినేశ్ ఫోగాట్ ఉండగా.. అల్జీరియా మహిళా బాక్సర్ ఇమానే ఖెలిఫ్ చివర్లో ఉన్నారు. బాక్సింగ్ మహిళల విభాగంలో ఇమానే ఖెలిఫ్, తైవాన్ బాక్సర్ లిన్–యు–టింగ్ ఇద్దరికీ ఈ ఒలింపిక్స్‌లో స్వర్ణ పతకాలు దక్కాయి. లింగ వివక్షపై వీరిపై పత్రికల్లో సూటిపోటి రాతలతో వారిని తలదించుకొనేలా చేసినా.. నిర్వాహకులు అవేమీ పట్టించుకోకుండా తుదిపోరులో నెగ్గిన వీరిద్దరికీ స్వర్ణ పతకాలను అందజేశారు. 2023 ప్రపంచ బాక్సింగ్ ఛాంపియన్‌నుంచి వీరిని లింగ వివక్ష కారణంగా అనర్హత వేటు పడినా.. ఒలింపిక్స్‌లో వీరిద్దరూ ఆయా కేటగిరీల్లో స్వర్ణ పతకాలను సాధించారు. అయినా వీరు లింగ వివక్షపై తప్పుడు ఆరోపణలను ఎదుర్కోవాల్సి వచ్చింది.

వినేశ్ ఫోగాట్..

రెజ్లింగ్ 50కిలోల ఫ్రిస్టైల్ విభాగంలో ఫైనల్‌కు చేరిన వినేశ్ ఫోగాట్ ఒలింపిక్స్‌లో సరికొత్త చరిత్రను లిఖించింది. ఆ మరుసటిరోజు నాటికి 100 గ్రాముల అధిక బరువు కారణంగా పతకం కోల్పోవాల్సి వచ్చింది. అలాగే యునైటెడ్ రెజ్లింగ్ ఫెడరేషన్(యుడబ్ల్యుడబ్ల్యు) ఆమెపై అనర్హత వేటు వేసింది. దీంతో ఆమెకు దక్కాల్సిన పతకాన్ని సెమీస్‌లో ఓడిన క్యూబా బాక్సర్‌ను ఫైనల్ బౌట్‌కు పంపించి పోటీ నిర్వహించి పతకాలను అందజేయడం కూడా జరిగిపోయింది. ఈ సంఘటనతో ఆమెకు కోట్లాదిమంది అభిమానులు మద్దతు లభించినా.. రాజకీయ కుట్రతో ఇది జరిగిందని ప్రతిపక్ష పార్టీలు పార్లమెంట్‌లో ఆందోళన చేశాయి. 'కోర్టు ఆఫ్ ఆర్బిట్రేషన్ ఫర్ స్పోర్ట్స్(కాస్) మంగళవారం(13న) ఆమెను జరిగిన అన్యాయంపై తుది తీర్పు వెలువరించనుంది.

టామ్ క్రెయిగ్(ఆస్ట్రేలియా హాకీ ప్లేయర్)...

ఆస్ట్రేలియా పురుషుల హాకీజట్టు సభ్యుడు టామ్ క్రెయిగ్ ఒలింపిక్ క్రీడా గ్రామంలో కొకైన్‌తో పట్టుబడ్డాడు. అతడు 17ఏళ్ల యువకుని నుంచి కొకైన్ కొనుగోలు చేయడానికి ప్రయత్నించి పారిస్ పోలీసులకు దొరికాడు. దీంతో నిర్వాహకులు అతడికి హెచ్చరికలు జారీచేసి జట్టులో సభ్యునిగా కొనసాగేందుకు అనుమతిచ్చారు. కానీ ఆస్ట్రేలియన్ ఒలింపిక్ కమిటీ(ఏఓసి) అతడిని జట్టునుంచి తప్పించి ఒలింపిక్స్‌లో ప్రాతినిధ్యం వహించడానికి అంగీకరించలేదు.

జోర్డాన్ ఛిలేస్(అమెరికా)..

అమెరికా మహిళా జిమ్నాస్ట్ జోర్డాన్ ఛిలెస్ కోచ్ న్యాయ నిర్ణేతలను ప్రభావితం చేసేందుకు ప్రయత్నించాడు. ఛిలెస్ ప్రదర్శనకు, కాంస్య పతకం దక్కేందుకు 0.1పాయింట్ల వ్యత్యాసం ఉంది. దీంతో ఆమె కోచ్ సెసిలీ లాండి స్కోర్‌ను 0.1 పాయింట్లు జోడించమంటూ అంతర్జాతీయ జిమ్నాస్టిక్స్ ఫెడరేషన్(ఎఫ్ఐజి)కి సిఫార్సు చేశాడు. దీంతో ఆమె కాంస్య పతకానికి చేరువైంది. ఆ తర్వాత ఈ విషయం బయటకు రావడంతో 'కాస్' విచారణ చేపడుతున్నట్లు పేర్కొనడంతో ఆమె ఐదో స్థానానికి పరిమితమైంది.



లూనా అలోన్సే(పరాగ్వే)...

పరాగ్వేకు చెందిన సిమ్మర్ లూనా అలోన్సే అనుచిత వ్యాఖ్యల కారణంగా ఒలింపిక్స్ మధ్యలోనే బహిష్కరించబడింది. మహిళల 100మీ. బటర్‌ఫ్లై ఈవెంట్‌లో సెమీస్‌కు చేరడంలో విఫలమైన ఆమె.. బ్రెజిల్ ఫుట్‌బాల్ ఆటగాడు నెయ్‌మార్, తానకు దగ్గరగా సంబంధాలు ఉన్నట్లు పత్రికలకు వెల్లడించింది. ఇదికాస్త సోషల్ మీడియాలో పెను దుమారాన్ని రేపడం.. ఆమెను పోటీల మధ్యలోనే స్వదేశానికి తిరిగి పంపించి వేయడం చక చకా జరిగిపోయాయి.

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68